# మనం

/manamnews
www.manamnews.com

జనం కోసం అక్షర యజ్ఞం..

హైదరాబాద్ | ఆదివారం • 12-2-2022 • సంపుటి:7 • సంచిక:13 • పేజీలు:12 • వెల:రూ.5

HYDERABAD | KARIMNAGAR | NIZAMABAD | NALGONDA | MAHABUBNAGAR | WARANGAL | KHAMMAM | AMARAVATHI | TIRUPATI | KURNOOL | ELURU | VISHAKAPATNAM | ANANTHAPURAM | KADAPA


మాఘమాసం, ఆదివారం, తిథి: సప్తమి, ఉ.9.46 నుంచి రేపు ఉ.9.46 వరకు, నక్షత్రం: స్వాతి, ఉ.1.40 నుంచి రేపు ఉ.2.27 వరకు, వర్జ్యం: ఉ.8.05-9.42 వరకు, దుర్ముహూర్తం: మ.12.07-12.53 వరకు, రాహుకాలం: సా.4.47-6.12 వరకు



## భూకంప విధ్వంసం..

రెండు దేశాల్లో 25 వేలకు పైగా మృతి

ముమ్మరంగా కొనసాగుతున్న సహాయక చర్యలు

శిథిలాల్లో భారతీయుడి మృతదేహం లభ్యం

2

## అంగారకుడిపై నీటి ఆనవాళ్లు..

క్యూరియాసిటీ రోవర్ అద్భుత ఆవిష్కరణ..

2





### తుర్కియే లాంటి విపత్తుల వేళ.. ఫిజియో ఓ ఆశాకిరణం

ప్రధాని నరేంద్ర మోదీ

**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 11:** తుర్కియే, సిరియా భూప్రళయం వంటి విపత్తులు సంభవించిన వేళ.. బాధితులు కొత్త జీవితాన్ని తిరిగి ప్రారంభించడంలో ఫిజియోథెరపిస్టుల పాత్ర కీలకమని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అన్నారు. అలాంటి క్లిష్ట సమయాల్లో ఫిజియోలు ఆశాకిరణంగా మారుతారని తెలిపారు. ఇండియన్ అసోసియేషన్ ఆఫ్ ఫిజియోథెరపిస్ట్ జాతీయ సదస్సులో ప్రధాని ఈ వ్యాఖ్యలు చేశారు. అహ్మదాబాద్‌లో జరిగిన ఈ జాతీయ సదస్సులో ప్రధాని మోదీ వర్చువల్‌గా పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా ..మిగతా 2లో



# పెరిగిన విద్యుత్ డిమాండ్..

ఒక్కరోజే 14,649 మెగావాట్లు

తెలంగాణ చరిత్రలోనే అత్యధికమిదే

దక్షిణ భారతదేశంలో రెండో స్థానం

రానున్న రోజులోల 15వేలకు పెరిగే అవకాశం

**హైదరాబాద్, ఫిబ్రవరి 11 (మనం న్యూస్):** తెలంగాణ రాష్ట్ర చరిత్రలో విద్యుత్ డిమాండ్ అత్యధికంగా రికార్డు స్థాయిలో శనివారం నమోదైంది. ఇవాళ మధ్యాహ్నం 12 గంటలకు 14,649 మెగావాట్ల పీక్ డిమాండ్ నమోదైనట్టు విద్యుత్ శాఖ వెల్లడించింది. రాష్ట్రం ఏర్పడిన తర్వాత ఇంతగా విద్యుత్ వినియోగం నమోదు కావడం ఇదే మొదటిసారి అని అధికారులు తెలిపారు. నిన్న 14,169 మెగావాట్ల విద్యుత్ వినియోగం నమోదు కాగా, ఇవాళ అంతకు మించి 14,649 మెగావాట్ల అత్యధిక విద్యుత్ డిమాండ్ నమోదు అయినట్టు వెల్లడించారు. విద్యుత్ వినియోగంలో దక్షిణ భారత దేశంలోనే రెండో స్థానంలో తెలంగాణ రాష్ట్రం నిలిచిందని విద్యుత్ శాఖ అధికారులు పేర్కొంటున్నారు. వ్యవసాయ నాట్లు ముగింపు దశలో ఉండటం, మొదట్లో వేసిన పంటలు ఏపుగా పెరగడంతో నీటి వినియోగం భారీగా పెరిగింది. ఉద్యాన పంటలకు సైతం నీటి వినియోగం ఎక్కువగా పెరిగిపోయింది. రాష్ట్రంలో ఎక్కువ శాతం బోరుబావులపై ఆధారపడే వ్యవసాయం చేస్తున్నారు. దీంతో విద్యుత్ వినియోగం భారీగా పెరిగినట్టు అధికారులు భావిస్తున్నారు. ఇంతకుముందు వ్యవసాయానికి 35 శాతం మాత్రమే విద్యుత్ వినియోగించేవారు. ప్రస్తుతం ఆ వినియోగం 37 శాతానికి పెరిగిందని చెబుతున్నారు. ఇటీవలి కాలంలో ఉష్ణోగ్రతలు పెరిగిపోవడంతో ప్రజలు ఫ్యాన్లు, ఏసీలు ఎక్కువగా వినియోగిస్తున్నారు. ఉమ్మడి రాష్ట్రంలో అత్యధిక విద్యుత్ వినియోగం 6,666 మెగావాట్లు మాత్రమే ఉండేదన్నారు. రానున్న రోజుల్లో 15వేల మెగావాట్ల విద్యుత్ వినియోగం నమోదయ్యే అవకాశం ఉంటుందని అంచనా వేస్తున్నారు. ఎంత డిమాండ్ వచ్చినా నిరంతరం విద్యుత్ సరఫరా చేస్తామని విద్యుత్ శాఖ అధికారులు చెబుతున్నారు.




# జమ్మూలో భారీగా లిథియం నిల్వలు..

మన భవిష్యత్ మార్చేస్తుందా?

**శ్రీనగర్, ఫిబ్రవరి 11:** జమ్మూ కాశ్మీర్ రియాసి జిల్లాలో చాలా విలువైన లిథియం ఖనిజం భారీ నిల్వలు ఉన్నట్లు జియోలాజికల్ సర్వే ఆఫ్ ఇండియా గుర్తించింది. ఏకంగా 60 లక్షల టన్నుల ఖనిజం ఉన్నట్లు తెలిపింది. ప్రస్తుతం ఈ లిథియం భారతదేశ భవితను మార్చబోతుందా..? అంటే ఔననే సమాధానం వస్తుంది. కాస్మిక్ మెటల్‌గా పేరొందిన లిథియంకు ప్రస్తుతం మార్కెట్‌లో భారీగా డిమాండ్ ఉంది. రాబోయే కాలం ఎలక్ట్రానిక్స్, ఈవీ రంగంలో లిథియం బ్యాటరీల వినియోగం పెరగనుంది. ఈ నేపథ్యంలో భారత్‌లో భారీగా లిథియం నిల్వలు బయటపడటం శుభసూచకంగా కనిపిస్తోంది. కర్ణాటక మాండ్యా జిల్లాలో 1600 టన్నుల లిథియం నిల్వలు ఉన్నప్పటికీ.. ఇది వాణిజ్యపరంగా అంత లాభదాయకంగా లేదు. ప్రస్తుతం ప్రపంచంలో ఆస్ట్రేలియా, చిలీ, చైనా దేశాలు అతిపెద్ద లిథియం ఉత్పత్తి, ఎగుమతిదారులుగా ఉన్నాయి. ప్రపంచానికి కావాల్సిన మెజారిటీ లిథియాన్ని ఈ మూడు దేశాలు సప్లై చేస్తున్నాయి.

**అసలేంటీ లిథియం.. ఎలా ఏర్పడుతుంది..?**

ప్రపంచవ్యాప్తంగా డిమాండ్ ఉన్న ఖనిజాల్లో లిథియం ఒకటి. దీన్ని మొదటిసారిగా 1817లో జోహాన్ ఆగస్ట్ ఆర్ఫ్వెడ్సన్‌చే కనుకొనబడింది. లిథియం ..మిగతా 2లో



### దేశంలో వాక్ స్వాతంత్ర్యం లేదు..

బీజేపీపై ఖర్గే మండిపాటు

**రాంచీ, ఫిబ్రవరి 11:** కేంద్రంలోని బీజేపీ నేతృత్వంలోని ప్రభుత్వంపై కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే శనివారం మండిపడ్డారు. దేశంలో వాక్ స్వాతంత్ర్యం లేదని ఆరోపించారు. జార్ఖండ్‌లోని సాహెబ్ గంజ్ జిల్లాలో జరిగిన ర్యాలీలో ప్రసంగిస్తూ.. పార్లమెంటులో తన ప్రసంగంలోని కొన్ని భాగాలను తొలగించారని పేర్కొంటూ ఖర్గే ఆవేదన వ్యక్తం చేశారు. పార్లమెంటు లోపల కానీ, బయట కానీ వాక్ స్వాతంత్ర్యం లేదని.. మాట్లాడే ధైర్యం ఉన్న వారిని కటకటాల వెనక్కి నెట్టారని ఆయన ఆరోపించారు.. ..మిగతా 2లో

# పరుగులు తీసిన రేస్ కార్లు..

- అట్టహాసంగా ముగిసిన ఫార్ములా ఈ-కార్ రేస్..
- మొదటి స్థానంలో జా ఎరిక్ వా
- హైదరాబాద్ వేదికగా ఫార్ములా-ఈ రేసు జరగడం ఆనందకరం
- ఐటీ, మున్సిపల్ శాఖ మంత్రి కేటీఆర్
- రేస్‌ను వీక్షించిన సినీ, క్రికెట్, రాజకీయ ప్రముఖులు

**హైదరాబాద్, ఫిబ్రవరి 11 (మనం న్యూస్):** భాగ్యనగరంలో ఫార్ములా ఈ కార్ రేస్ అట్టహాసంగా ముగిింది. 25 పాయింట్లతో జా ఎరిక్ వా మొదటి స్థానంలో నిలిచాడు. నిక్ క్యాసిడి 18 పాయింట్లతో రెండో స్థానంలో, 15 పాయింట్లతో ఆంటోనియో ద కోస్తా మూడో స్థానంలో నిలిచారు. భారత మోటార్ స్పోర్ట్స్‌తో కొత్త అధ్యాయానికి హైదరాబాద్ ..మిగతా 2లో





### భారత్ ముస్లింలకు మొదటి మాతృభూమి..

మోదీ, మోహన్ భగవత్ లాగే మాకు హక్కుంది

జమాతే చీఫ్ మహమూద్ మదానీ

**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 11:** ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ, ఆర్ఎస్ఎస్ చీఫ్ మోహన్ భగవత్ లాగే భారతదేశం తమకు చెందినదని జమియత్-ఉలమా-ఇ-హింద్ అధ్యక్షుడు మహమూద్ మదానీ అన్నారు. ఢిల్లీలో ప్రారంభమైన జమియత్ ఉలామా-ఇ-హింద్ ప్రారంభోత్సవ ప్లీనరీ సమావేశంలో మౌలానా మదానీ ఈ వ్యాఖ్యలు చేశారు. మోదీ, భగవత్‌లకు ఈ దేశంపై ఎంత హక్కు ఉందో ..మిగతా 2లో

# మెట్రో టికెట్ ధరలు పెంచితే ఊరుకోం..



ఇప్పటికే హెచ్చరించాం

కేంద్రం తీరు దారుణం

మహా నగరానికి మాత్రం కేంద్రం మొండి చేయి

మున్సిపల్, ఐటీ శాఖ మంత్రి కేటీఆర్

**హైదరాబాద్, ఫిబ్రవరి 11 (మనం న్యూస్):** నగరంలో మెట్రో రైల్ కొత్త పనులకు కేంద్రం మోకాలడ్డుతోందని పురపాలకశాఖ మంత్రి కేటీఆర్ విమర్శించారు. దేశంలోని చిన్న చిన్న నగరాలకు కూడా మెట్రో రైళ్ల అభివృద్ధికి కోట్ల నిధులు మంజూరు చేస్తూ.. శరవేగంగా అభివృద్ధి చెందుతున్న హైదరాబాద్ మహా నగరానికి మాత్రం కేంద్రం మొండి చేయి చూపుతోందని ఆయన ధ్వజమెత్తారు. శాసనసభ ప్రశ్నోత్తరాల సమయంలో సభ్యులు అడిగిన ..మిగతా 2లో

# ప్రైవేటు ఆస్పత్రులపై నియంత్రణకు చట్టం తెస్తాం

ప్రభుత్వ ఆసుపత్రుల్లో కార్పొరేట్ స్థాయిలో సేవలు

రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యం అదే

హైదరాబాద్ నలువైపులా సూపర్‌స్పెషాలిటీ ఆసుపత్రుల నిర్మాణం

వైద్యారోగ్య శాఖ మంత్రి హరీశ్‌రావు




**హైదరాబాద్, ఫిబ్రవరి 11 (మనం న్యూస్):** ప్రైవేటు ఆస్పత్రులపై ఇప్పటివరకు ఎలాంటి నియంత్రణ లేదని రాష్ట్ర ఆర్థిక, ఆరోగ్య శాఖ మంత్రి హరీశ్ రావు అన్నారు. ప్రైవేటు ఆస్పత్రులపై నియంత్రణ తీసుకొచ్చేందుకు క్లినికల్ ఎస్టాబ్లిష్ యాక్ట్ తీసుకురావడానికి రాష్ట్ర ప్రభుత్వం ఆలోచిస్తుందని తెలిపారు. శాసనసభలో ప్రశ్నోత్తరాల సందర్భంగా మంత్రి హరీశ్‌రావు మాట్లాడారు. దుబ్బాకకు డయాలసిస్ సెంటర్ కేటాయించామని తొందరలోనే ..మిగతా 2లో



### వచ్చే ఎన్నికల్లో కేసీఆర్ మాటలు నమ్మి మోసపోవదు

కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి 2



### ప్రాజెక్టులు ఎప్పుడు పూర్తి చేస్తారు...?

ఏపీ ప్రాజెక్టుతో.. కృష్ణాపై తెలంగాణ ప్రాజెక్టులు ఎడారిగా మారే ప్రమాదం

సీఎల్పీ నేత భట్టి విక్రమార్క 2

# ఇల్లందు గడ్డ కాంగ్రెస్ అడ్డా

కేసీఆర్‌ను నమ్మితే మునిగినట్లే

అమ్ముడుపోయిన ఎమ్మెల్యేలు మళ్లీ ఓటుకు వస్తే బొగ్గు గనుల్లో బొంద పెట్టండి

టీపీసీసీ చీఫ్ రేవంత్ రెడ్డి



**ఇల్లందు, ఫిబ్రవరి 11 (మనం న్యూస్):** ఇల్లందు గడ్డ కాంగ్రెస్ అడ్డా అని టీపీసీసీ చీఫ్ రేవంత్ రెడ్డి అన్నారు. ఇల్లందు జేకే-5 ఓసీ ఫిట్ మీటింగ్‌లో రేవంత్ రెడ్డి ప్రత్యేక అతిధులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా కార్మికుల ఉద్దేశించి వారు మాట్లాడుతూ.. సింగరేణి కాలరీస్ కంపెనీ కార్మికులారా మీ సమస్యలకు ఏ విధమైన పరిష్కారం చూపించాలో కాంగ్రెస్ పార్టీ సముచితమైన నిర్ణయం తీసుకోవడానికి శనివారం జెకె 5 ఓసి ఫిట్ మీటింగ్ కు ఇక్కడికి రావడం జరిగింది. నాకున్న సమాచారం ఒకప్పుడు ఈ ప్రాంతంలో దాదాపుగా ఎనిమిది వేల మంది సింగరేణి కార్మికులు ఉండేవాళ్ళు ఈ ప్రాంతం కార్మికులతోని పూర్తిస్థాయిలో ఇక్కడ జరిగే ..మిగతా 2లో

# భట్టి X హరీష్




**హైదరాబాద్, ఫిబ్రవరి 11 (మనం న్యూస్):** శనివారం నాటి అసెంబ్లీ సమావేశాల్లో భట్టి విక్రమార్కకు మంత్రి హరీష్ రావుకు మధ్య మాటల యుద్ధం నడిచింది. అసెంబ్లీ సమావేశాల్లో భట్టి మాట్లాడుతూ.. మీరు అధికారంలోకి వచ్చాక.. పాలమూరులో పాలమూరు రంగారెడ్డి ఒక్కటే మొదలు పెట్టారు. మేము ..మిగతా 2లో



2

### ట్రాఫిక్ ఛలాన్లు మాఫీ చేయండి..

ఎంఐఎం ఎమ్మెల్యే అక్బరుద్దీన్ ఓవైసీ

### మంచిమాట

ప్రతి అనుభవం జీవితంలో ఎక్కడో ఒకచోట ఉపయోగ పడుతుంది. ఎందుకంటే, ఏ అనుభవం సులువుగా రాదు, అనుభవిస్తే తప్ప..

శుభోదయం

# భూకంప విధ్వంసం..

అంకారా, ఫిబ్రవరి 11: తుర్కియే, సిరియాల్లో భూకంపం మిగిల్చిన విధ్వంసం అంతాఇంతా కాదు! రెండు దేశాల్లో కలిపి ఇప్పటికే దాదాపు 25 వేలకుపైగా పౌరులు ప్రాణాలు కోల్పోయారు. మరోవైపు.. శిథిలాల కుప్పలనుంచి మృతదేహాలు బయటపడుతూనే ఉన్నాయి. తాజాగా తుర్కియేలోని మాలత్య నగరంలో భూకంప ప్రభావిత ప్రాంతంనుంచి ఓ భారతీయుడి మృతదేహాన్ని వెలికితీశారు. తుర్కియేలోని భారత రాయబార కార్యాలయం ఈ విషయాన్ని ధ్రువీకరించింది. మృతుడిని ఉత్తరాఖండ్‌కి చెందిన విజయ్ కుమార్‌గా గుర్తించింది. ఆయనో వ్యాపారవేత్త అని, బిజినెస్ ట్రిప్ మీద మాలత్యకు వచ్చినట్లు తెలిపింది. భూకంప ఘటన నాటి నుంచి ఆచూకీ లేకుండా పోయారని, తాజాగా ఇక్కడి ఓ హోటల్ శిథిలాల్లో ఆయన మృతదేహం బయటపడినట్లు వెల్లడించింది. మృతుడి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి ప్రకటిస్తూ.. భౌతికకాయాన్ని వీలైనంత త్వరగా భారత్‌కు తరలించేందుకు ఏర్పాట్లు చేస్తున్నట్లు ఓ ప్రకటనలో తెలిపింది. ఇదిలా ఉండగా. ఫిబ్రవరి 6న సంభవించిన భూకంపం తుర్కియే, సిరియాలను కుదిపేసిన విషయం తెలిసిందే. ఈ క్రమంలోనే సహాయక చర్యలు ముమ్మరంగా సాగుతున్నాయి. అయితే, ఇప్పటికే 5 రోజులు దాటడంతో శిథిలాల కింది చిక్కుకుపోయినవారిలో ఎంతమంది ప్రాణాలతో ఉన్నారో తెలియని పరిస్థితి. అతిశీతల వాతావరణ పరిస్థితులు ఉండటంతో ఆశలు సన్నగిల్లిపోతున్నాయి. మరోవైపు ఈ రెండు దేశాలకు భారత్ సహా ప్రపంచ దేశాలు తమ ఆపన్నహస్తం అందిస్తున్నాయి.

# అంగారకుడిపై నీటి ఆనవాళ్లు..

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 11: సౌరవ్యవస్థలో భూమి తరువాత మానవుడు నివసించే అవకాశాలున్న గ్రహంగా అంగారకుడిని భావిస్తున్నారు. ఇప్పటికే అక్కడ పరిశోధనలు చేయడానికి నాసాతో పాటు మరికొన్ని దేశాల స్పేస్ ఏజెన్సీలు అరుణగ్రహంపై రోవర్లను పంపించాయి. వీటిలో గ్రహ ఉపరితలం, నీటి ఆనవాళ్ల గురించి పరిశోధనలు జరుపుతున్నాయి. ఇప్పటికే పలు అధ్యయనాలు మార్స్‌పై ఒకప్పుడు విస్తారంగా నీరు ఉండేదని తేలింది. అయితే తాజాగా నాసాకు చెందిన క్యూరియాసిటీ రోవర్ మరో అద్భుత ఆవిష్కరణ చేసింది. ఒకప్పుడు అంగారకుడిపై సరస్సులు ఉండేవనే ఆధారాలను కనుగొంది. క్యూరియాసిటీ అలల వంటి రాతి నమూనాలను కనుగొంది. ప్రస్తుతం క్యూరియాసిటీ రోవర్ అంగారకుడిపై గేల్ బిలంలో ఉన్న మౌంట్ షార్ప్ ప్రాంతంలో ఉంది. ఇక్కడే మిలియన్ సంవత్సరాల క్రితం సరస్సు ఉండేదని అందుకు అధారంగా కాలక్రమేణా సరస్సు మిగిల్చిన గ్రానైట్ ఆలల అల్లికలను కనుగొంది. నాసా దాదాపుగా దశాబ్దం కింద క్యూరియాసిటీ రోవర్‌ను పంపింది. రెండేళ్ల క్రితం పర్సువరెన్స్ అనే మరో రోవర్‌ను విజయవంతంగా మార్స్ పైకి చేర్చింది నాసా. ఒకప్పుడు నదులు, సముద్రాలతో అంగారక గ్రహం, భూమిని పోలి ఉండేది. ఇప్పటికే అక్కడ ధృవాల వద్ద గడ్డకట్టిన స్థితిలో నీరు ఉందని శాస్త్రవేత్తలు భావిస్తున్నారు. అయితే భూమితో పోలిస్తే అంగారకుడి పరిమాణం చిన్నగా ఉండటంతో పాటు శక్తివంతమైన అయస్కాంత క్షేత్రం లేకపోవడం వల్ల సూర్యుడి నుంచి వచ్చే రేడియేషన్ కారణంగా నీరు అంతరించిపోయినట్లు శాస్త్రవేత్తలు భావిస్తున్నారు. అంగారకుడి అంతర్భాగంలో కోర్ కాలక్రమంలో మాగ్నెటిక్ ఫీల్డ్‌ను జనరేట్ చేయకపోవడం వల్లే ఇదంతా జరిగిందని సైంటిస్టులు భావిస్తున్నారు.

## తుర్కియే లాంటి విపత్తుల వేళ.. ఫిజియో ఓ ఆశాకిరణం

(మొదటిపేజీ తరువాయి)

తుర్కియే –సిరియా భూకంప విపత్తును ప్రస్తావించిన ప్రధాని.. 'విపత్కర పరిస్థితుల్లో ఫిజియోథెరపిస్టులు బాధితులకు ఆశాకిరణంగా నిలుస్తున్నారు. ప్రమాదాలు, విపత్తుల్లో గాయపడినప్పుడు.. వారికి కేవలం శారీరక బాధ మాత్రమే కాదు.. మానసికంగానూ సవాళ్లు ఎదురవుతాయి. అలాంటి సమయంలో బాధితులకు ఫిజియో వైద్యం అందించి శక్తినివ్వడమేగాక.. కొత్త జీవితంపై ఆశను చిగురింపజేయగలరు'' అని మోదీ తెలిపారు. ఇక, ఇలాంటి విపత్తుల తర్వాత అధిక సంఖ్యలో ఫిజియోథెరపిస్టుల అవసరం ఉంటుందని ప్రధాని అన్నారు. బాధితులకు మరింత విస్తృతంగా సేవలు అందించేందుకు వీలుగా ఫిజియోలు 'టెలీ–మెడిసిన్' సదుపాయాన్ని వినియోగించుకోవాలని మోదీ ఈ సందర్భంగా సూచించారు.

# భారత్ ముస్లింలకు మొదటి మాతృభూమి..

(మొదటిపేజీ తరువాయి)

మహమూద్ మదానీకి కూడా అంతే హక్కు ఉందని అన్నారు. వారి కన్నా తాను దేశం కోసం ఒక్క అంగుళం ముందే ఉంటానని వెల్లడించారు. ఈ దేశంలో ఇస్లాం మతం అతి ప్రాచీనమైనదని, భారత్ ముస్లింలకు మొదటి మాతృభూమి అని స్పష్టం చేశారు. ఇస్లాం బయట నుంచి వచ్చిందని చెప్పడం వాస్తవం కాదని.. ఇస్లాం అన్ని మతాలలో పురాతన మతమని, హిందీ ముస్లింలకు భారత్ ఉత్తమ దేశం అని ఆయన వెల్లడించారు. తాను బీజేపీ–ఆర్ఎస్ఎస్‌కు వ్యతిరేకం కాదని, కానీ హిందుత్వను తప్పుగా చూపిస్తున్నారని, ఇటీవల కాలంలో ఇది వ్యాప్తి చెందుతుందని అన్నారు. ఇది భారత స్ఫూర్తికి వ్యతిరేకం అని వెల్లడించారు. బలవంతపు మత మార్పిడులకు తాము వ్యతిరేకమని, నేడు స్వచ్ఛందంగా మతం మారుతున్న వారిని కూడా తప్పుడు కేసులు పెట్టి జైలుకు పంపిస్తున్నారని మదానీ చెప్పారు. మతస్వేచ్ఛ ప్రాథమిక హక్కు, బలవంతంగా, మోసం, దురాశతో మత మార్పిడికి కూడా మేము వ్యతిరేకమని స్పష్టం చేశారు. నమాజ్ పై నిషేధం అంటూ కొన్ని సంస్థలు ముస్లింలను టార్గెట్ చేశాయని అన్నారు. యూనిఫాం సివిల్ కోడ్, మత స్వేచ్ఛ, ముస్లిం వ్యక్తిగత చట్టాలు, మదర్సాల ప్రతిపత్తి వంటి అంశాలపై సమావేశంలో చర్చిస్తామని తెలిపారు. సామాజిక–ఆర్థికంగా వెనుకబడిన ముస్లింలకు రిజర్వేషన్లు కల్పించే ప్రతిపాదనను తీసుకురావచ్చని పేర్కొన్నారు. జమియత్ ఉలమా–ఇ–హింద్ దశాబ్దాల క్రితం ఏర్పడిన సంస్థ. ముస్లింల పౌర, మత, సాంస్కృతిక మరియు విద్యా హక్కుల పరిరక్షణ కోసం పనిచేస్తుంది. ఈ సంస్థ దేశంలోనే అతిపెద్ద ముస్లిం సంస్థగా ఉంది. జమియత్ ఇస్లాం యొక్క దేవబంది భావజాలాన్ని విశ్వసిస్తుంది. ముస్లింల సామాజిక–రాజకీయ మరియు మతపరమైన అంశాలను చర్చిస్తుంది.

## దేశంలో వాక్ స్వాతంత్ర్యం లేదు..

(మొదటిపేజీ తరువాయి)

2014లో ద్రవ్యోల్బణాన్ని నిలువరిస్తామనే హామీతో బీజేపీ అధికారంలోకి వచ్చిందని, అయితే అధికారంలోకి వచ్చినప్పటి నుంచి నిత్యావసర వస్తువుల ధరలు, పేదరికం పెరుగుతున్నాయన్నారు. దేశంలో మౌలిక సదుపాయాలను అభివృద్ధి చేసి భారతదేశ స్వాతంత్ర్యం కోసం పోరాడింది కాంగ్రెస్సేనని ఖర్గే అన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ 60 రోజుల 'హాత్ సే హాత్ జోడో' కార్యక్రమాన్ని ప్రారంభించిన తర్వాత కాంగ్రెస్ అధ్యక్షుడు పాకూర్‌లోని గుమాని గ్రౌండ్‌లో మాట్లాడారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ కార్యకర్తలు ఇంటింటికీ తిరుగుతూ కేంద్రం అనుసరిస్తున్న విధానాలపై ప్రజలకు అవగాహన కల్పిస్తారు. ఈ ర్యాలీలో కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి అవినాష్ పాండే, రాష్ట్ర కాంగ్రెస్ అధ్యక్షుడు రాజేష్ ఠాకూర్, రాష్ట్ర మంత్రి అలంగీర్ ఆలం తదితరులు పాల్గొన్నారు.

# పరుగులు తీసిన రేస్ కార్లు..



వేదికైంది. ఫార్ములా వన్ తర్వాత ఎక్కువ ఆదరణ దక్కించుకుంటున్న ఫార్ములా–ఈ ప్రపంచ ఛాంపియన్‌షిప్ నగరంలో మొదలైంది. నెక్లెస్ రోడ్డులో ఏర్పాటు చేసిన రేసింగ్ సర్క్యూట్‌లో ఫార్ములా–ఈ రేసు కార్లు రయ్ మంటూ దూసుకెళ్లాయి. వివిధ దేశాల నుంచి వచ్చిన రేసర్లు వాయు వేగంతో కార్లలో దూసుకొచ్చారు. జాగ్వార్, నిస్సాన్, కప్రా, అవలాంచ్, మహీంద్రా కార్లు ట్రాక్‌పై దుమ్ము రేపాయి. మొత్తం 2.8 కిలోమీటర్ల స్ట్రీట్ సర్క్యూట్‌లో 11 ప్రముఖ ఆటోమొబైల్ కంపెనీలకు చెందిన 22 మంది రేసర్లు రేస్‌లో పాన్నారు. ప్రధాన రేస్‌లో జా ఎరిక్ వా మొదటి స్థానంలో నిలిచాడు. విజేతకు కేంద్ర మంత్రి అనురాగ్ ఠాకూర్ ట్రోఫీ అందించారు.

### రేస్‌ను వీక్షించిన ప్రముఖులు..

ఫార్ములా ఈ కార్ రేస్‌ను వీక్షించేందుకు నగరవాసులు భారీగా తరలివచ్చారు. పలువురు సినీ, రాజకీయ ప్రముఖులు, క్రికెటర్లు సైతం రేస్‌ను తిలకించారు. క్రికెటర్లు సచిన్ టెండూల్కర్, శిఖర్ ధావన్, దీపక్ హుడా, యజువేంద్ర చాహల్, బ్యాడ్మింటన్ కోచ్ పుల్లెల గోపీచంద్, రాజకీయ ప్రముఖులు మంత్రి కేటీఆర్, ఎంపీ సంతోష్, ఎంపీ రామ్మోహన్ నాయుడు, గల్లా జయదేవ్, నటుడు రాంచరణ్ హాజరయ్యారు. వేగంగా దూసుకెళ్తోన్న కార్లను చూసి ప్రేక్షకులు కేరింతలు కొట్టారు.

### హైదరాబాద్ వేదికగా జరగడం ఆనందకరం: కేటీఆర్

ప్రపంచంలోనే ప్రతిష్ఠాత్మకమైన ఫార్ములా–ఈ రేసు హైదరాబాద్ వేదికగా జరగడం ఆనందకరమని తెలంగాణ ఐటీ, పురపాలక శాఖ మంత్రి కేటీఆర్ అన్నారు. నెక్లెస్ రోడ్డులో ఫార్ములా ఈ కార్లు వేగంగా దూసుకుపోతుంటే చూడటానికి ఎంతో బాగుందన్నారు. ఫార్ములా ఈ రేసుకు రెండో రోజు హాజరైన కేటీఆర్.. అసెంబ్లీ సమావేశాల కారణంగా తొలి రోజు రాలేకపోయానన్నారు. హైదరాబాద్‌లోని యువత, మోటార్ స్పోర్ట్స్ ఔత్సాహికులు రేసును వీక్షించేందుకు తరలివచ్చారని కేటీఆర్ చెప్పారు. ఈ కార్యక్రమంతో హైదరాబాద్‌కు అంతర్జాతీయ గుర్తింపు లభిస్తుందని అకాంక్షించారు. రేస్ కారణంగా నగరవాసులకు కొంత అసౌకర్యం కలుగుతున్న విషయం వాస్తవమే.. కానీ, ఓపికతో మన్నించి సహకరిస్తున్నందుకు కేటీఆర్ ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమం తర్వాత ఈ–వెహికల్ అమ్మకాలు పెరుగుతాయని ఆశిస్తున్నామన్నారు.




ఇటీవల ప్రవేశపెట్టిన మూడు డబుల్ డెక్కర్ బస్సుల సంఖ్యను రానున్న రోజుల్లో 30కి తీసుకెళ్లేలా చూస్తున్నామని కేటీఆర్ తెలిపారు.

### మరిన్ని రేస్‌లు జరిగేలా చూస్తాం: జయేశ్ రంజన్

హైదరాబాద్‌లోలో ఈ రేస్ జరగడం చాలా గర్వంగా ఉందని ఐటీ శాఖ ముఖ్య కార్యదర్శి జయేశ్ రంజన్ తెలిపారు. రాబోయే నాలుగైదు ఏళ్లలో కూడా ఇక్కడ రేస్ జరిగేలా చూస్తామన్నారు. తెలంగాణ ప్రభుత్వం ఈ రేస్ నిర్వహించేందుకు అన్ని విధాలుగా ఫెడరేషన్‌తో కలిసి పని చేసిందని చెప్పారు. ఫార్ములా–ఈ భారతదేశంలో నిర్వహించేందుకు ఆలోచించినప్పుడు ఆరు ప్రాంతాలను గుర్తించిందని తెలిపారు. మౌలిక వసతులు, సదుపాయాలు, ప్రభుత్వం నుంచి సహకారం, వాతావరణం, స్పాన్సర్లు ఇలా అన్ని విధాలుగా అనుక

# ఇల్లందు గడ్డ కాంగ్రెస్ అడ్డా

(మొదటిపేజీ తరువాయి)

కానీ ఒకటి తర్వాత ఒకటి ఒకటి తర్వాత ఒకటి గనులను మోయడం వల్ల చివరికి రెండే సింగరేణి గనులు ఇక్కడ మిగిలినట్టున్నాయి. గతంలో వందల మంది కార్మికులు ఉన్నట్టున్నారు. ఇప్పుడే ఇక్కడుండే రెగ్యులర్ కార్మికులను తీసేసి ఔట్సోర్సింగ్ కాంట్రాక్టు కార్మికులను నియమించడం ద్వారా సింగరేణి యాజమాన్యం శ్రమదోపిడికి పాల్పడుతుందని ఆడపడుచులు స్వీపర్లు వాళ్ళ నా దృష్టికి తీసుకురావడం జరిగింది. మీకు అందరికీ తెలుసు నేను కొత్తగా చెప్పేదేమీ లేదు తెలంగాణ రాష్ట్రం వచ్చిన తర్వాత సింగరేణి ఓపెన్ కాస్ట్ మైన్‌లను అన్నిటిని కూడా మూపిస్తా అని చెప్పిన ప్రస్తుత సీఎం. ఎన్నో ఉద్యమాలు చెప్పండి ఆనాడు సింగరేణి బొగ్గు గని కార్మికులు సకలజనుల సమ్మెలో పాల్గొని ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని స్తంభింపజేసి ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు అన్ని సమస్యలకు పరిష్కారం అని చెప్పి మీరు నడుం బెగించిన తర్వాతనే తెలంగాణ రాష్ట్ర సాధన సాధ్యమైంది. అందులో సింగరేణి గని కార్మికుల పాత్రను ఎవరు కాదనలేరు. ఒకప్పుడు 70.000 మంది కార్మికులతో మొదలైన మీ ప్రస్థానం ఇయాల 40 వేల మంది కార్మికులకు తగ్గిపోయింది. దీనికి కారణం బొగ్గు తవ్వకాలు తగ్గినయని కాదు బొగ్గు తవ్వకాలు అండర్ గ్రౌండ్ మైనింగ్ పనిచేస్తూ ఓపెన్ కాస్టు మైన్‌లను ప్రైవేట్ వాళ్ళ కట్టబెడుతూ అందులో నుంచి వేలకోట్ల రూపాయలు ఈ రాష్ట్ర ప్రభుత్వం కొల్లగొడుతూ ఈ కనీజ సంపదను కొద్దిమంది పెట్టుబడిదారులు అధికారంలో ఉన్న పెద్దలు వాళ్ల కుటుంబ సభ్యులు ఈ సంఘాలకు గౌరవ అధ్యక్షులుగా ఉండుకుంటూ దోపిడీకి పాల్పడుతున్నారు. ఈ ప్రాంతంలో ఈ మధ్యన కార్మికులు సమాచారం ఇచ్చారు. ఇంకా కొన్ని గనులను అరబిందో ఫార్మా లాంటి కంపెనీలకు కట్టబెట్టడానికి పూర్తిస్థాయిలో ప్రయత్నం చేస్తున్నారు. నేను అడుగుతున్నది రాష్ట్ర ముఖ్యమంత్రిని ఈ బొగ్గు బావల గురించి కేంద్ర ప్రభుత్వ మాకు ఇవ్వకుండా ప్రైవేటు వ్యక్తులకు ఇస్తుండ్రు సింగరేణి ప్రైవేట్ పరం చేయడానికి ప్రయత్నం చేస్తున్నారు. కేంద్ర ప్రభుత్వం మీద పార్లమెంట్లో మేము మా నాయకుడు ఉత్తంకుమార్ రెడ్డి సంబంధిత శాఖ మంత్రి ప్రహ్లాద జోషిని నిలదీసి ఈ ప్రాంతంలో ఉన్న బొగ్గు గనులను సింగరేణికే కేటాయించండి మీరు ప్రైవేట్ వ్యక్తులకు ఇవ్వడం కానీ ప్రైవేటు పరం చేయడంగాని ఒప్పుకోమని ప్రస్తావించడం జరిగింది. అని చెప్పి పార్లమెంట్ సాక్షిగా సమాధానం చెప్పింది. ఒక పక్కన కేంద్ర ప్రభుత్వ ఆధీనంలో ఉన్న బొగ్గు గనులను సింగరేణికీ ఇవ్వాలని మేము కొట్లాడుతుంటే సింగరేణి ఆధీనంలో ఉన్న బొగ్గు గనులను చంద్రశేఖర రావు చాప కింద నీరుల సప్పుడు కాకుండా ప్రైవేట్ కంపెనీల కట్టబెట్టి ఈ ప్రాంతాన్ని బొందల గడ్డల తయారు చేసే ప్రయత్నం చేస్తుండు. సింగరేణి మైన్ ను సింగరేణి స్వయంగా తవ్వకుండా ప్రైవేటు వ్యక్తుల కట్టబెట్టడం ద్వారా 25 30 వేల కోట్ల రూపాయల దోపిడీకి పాల్పడ్డ చంద్రశేఖర రావు. ఈ ప్రాంతంలో కూడా ప్రైవేట్ వ్యక్తుల కట్టబెడుతున్న ఓపెన్ కాస్ట్ మైన్ లేవు ఉన్నట్లయితే మన జీవితాల మీద మరణ శాసనం రాసే అవకాశం ఉంది. కార్మికులు ఉద్యోగ ఉపాధి అవకాశాలు కోల్పోయి మొత్తం నిర్మానుష్యంగా ఉన్న పరిస్థితి ఉన్నది ఎందుకయితుంది అంటే సింగరేణి బొగ్గు కొనుగోలు చేసిన జెన్కో సింగరేణి 12 వేల కోట్ల రూపాయల బకాయి పడ్డది. రాష్ట్ర ప్రభుత్వం మొండి బకాయితారుగా మారింది రాష్ట్ర ప్రభుత్వం మీ శ్రమను దోపిడీ చేస్తుంది సింగరేణి సర్వ స్వతంత్ర సమస్త ఈ సంస్థలో తీసే ప్రతి బొగ్గు ప్రతి కిలో దానికి గిట్టుబాటు ధర రావాలి. దానికి చెల్లించాలి కానీ విద్యుత్ శాఖ కొనుగోలు చేసిన 12 వేల కోట్ల రూపాయల బొగ్గుకు ఇప్పటివరకు చెల్లించడం లేదు. వీటి అన్నిటికీ కారణం ఒకే ఒక్కడు చిత్రగుప్తుడు శ్రీధర్ మీ సీఎండిగా ఐఏఎస్ అధికారి ఈ రాష్ట్రంలో డిప్యూటేషన్ మీద సింగరేణి సిఎండి కొచ్చిన రెండేళ్లో మూడేళ్లు నాలుగేళ్ల పని చేసిండ్రు ఇప్పుడు 8వ సంవత్సరం కేంద్ర ప్రభుత్వ నిబంధనలకు వ్యతిరేకంగా చంద్రశేఖర రావు చెప్పినట్టుగా సంతకాలు పెడుతుండని చెప్పి సీఎండీ శ్రీధర్ కొనసాగిస్తుండ్రు. సింగరేణి సిఎండి క్రిమినల్ కేసులను ఎదుర్కొంటుండు క్రిమినల్ కేసుల లో ఉన్న అధికారులు ఎవరు కూడా సీఎం డిగా కొనసాగడానికి వీల్లేదు. క్రిమినల్ కేసులు ఎదుర్కొంటున్న శ్రీధర్ను ఇయ్యాల మీ సింగరేణి ఎందుకంటే ఏ ఆదేశం ఇస్తే పెట్టుబడిదారులను చూస్తే ఆదేశానికి కళ్ళు మూసుకొని సంతకాలు పెడుతున్నాడు. అందుకే నేను కోమటిరెడ్డి. వెంకటరెడ్డి. సుప్రీంకోర్టు చీఫ్ జస్టిస్ కి ఏదైతే మైనింగ్ మినిస్టర్ కి ఫిర్యాదు చేసి దోపిడీకి పాల్పడిన దానికి కట్టబెట్టడానికి పోతే అడ్డుకోవడం ద్వారా ఆ టెండర్ను రద్దు చేయించి దాదాపుగా 30.000 కోట్ల రూపాయలు సింగరేణికి సంబంధించిన ఆస్తులను కాపాడడం జరిగింది. అయినా ప్రయత్నం మారలే ఇంకొక పేరు మీద ఆయన బంధువైన ప్రతిమ శ్రీనివాస్ కు కట్టబెట్టడానికి ఒడిస్సా లో అమ్మడానికి చంద్రశేఖర రావు పూర్తిస్థాయిలో ప్రయత్నం చేస్తుండు. గనులు ఇవన్నీ కూడా ఓపెన్ కాస్ట్ మైన్ చేసిందంటే కార్మికులు ఉద్యోగాలు కోల్పోయినట్టే పర్యావరణం పూర్తిగా దెబ్బతిన్నట్టే ఈ ప్రాంతంలో ఎంతోమంది కిడ్నీల బాధతోనే పొల్యూషన్ బాధితులు చనిపోతున్నారు. సింగరేణి మైండ్ లో నిధులు నిర్వహిస్తున్న మహిళా మణులు తెలిపిన వివరాలు మాకు కనీసం 26 రోజులు మాస్టర్ వస్తే పదివేలు వస్తే మా కుటుంబం బతుకుతుంది మాకట్ల రావడం లేదు ఒక్కరోజు తగ్గిన 470 రూపాయలు తగ్గుతుంది. మేము బ్రతకడం కష్టం ప్రభుత్వం చేసిన చట్టాలు కార్మిక చట్టాలను ఉల్లంఘించి ఇచ్చిన జీవోలను కూడా సింగరేణి సంస్థ యాజమాన్యం అమలు చేయడం లేదని కార్మికులు చెప్పడం జరిగింది. అని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఐఎన్టీయూసీ సెక్రెటరీ ఇల్లందు ఐఎన్‌టిసి ఉపాధ్యక్షులు లింగాల జగన్నాథం కాంగ్రెస్ పార్టీ ఇల్లందు పట్టణ అధ్యక్షులు దొడ్డ డేనియల్ ఇల్లందు మండల అధ్యక్షులు పులి సైదులు ఇల్లందు ఏ బ్లాక్ అద్యక్షులు ఎంఏ జలీల్ బి బ్లాక్ అధ్యక్షులు సామ్రాట్ ట్ పట్టణ వర్కింగ్ ప్రెసిడెంట్ సుదర్శన్ కోరి ఇల్లందు పట్టణ ప్రధాన కార్యదర్శి ఎండి జాఫర్ కాంగ్రెస్ పార్టీ పట్టణ ఉపాధ్యక్షులు సైదయ్య బీసీ నాయకులు అవుదుర్తి శంకర్ ఎస్సీ సెల్ నాయకులు లింగంపల్లి శ్రీనివాస్ పట్టణ కార్యదర్శి వాసుదేవ్ కాంగ్రెస్ పార్టీ జిల్లా మహిళా కార్యదర్శి కమలాబాద్ గాలిపల్లి స్వరూప వీరితో పాటు కాంగ్రెస్ పార్టీ వివిధ స్థాయిలలోని పార్టీ శ్రేణులు కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

# భట్టి X హరీష్

(మొదటిపేజీ తరువాయి)

కట్టిన ప్రాజెక్టుల వల్ల నీళ్లు వచ్చాయి.. పారుతున్నవి అవే అని వ్యాఖ్యానించడంతో.. హరీష్ రావు మాట్లాడుతూ.. మా ఘనతే అంటున్నారు, పాలమూరు కూలీలు వలస ఎందుకు పోయారు, ప్రాజెక్టులు కడితే.. పారింది 27 వేల ఎకరాలు. మేము వచ్చాక 3600 కోట్లు ఖర్చు పెట్టి 5 లక్షల ఎకరాలకు నీళ్లు ఇచ్చాం. చంద్రబాబు ప్రారంభించాడు వైఎస్ మొక్కలు నాటుడే కదా ఉమ్మడి రాష్ట్రంలో.. మేమే చేశాం అని చెప్పుకున్నా.. జనం నమ్మరు.. పాలమూరు రంగారెడ్డి డీపీఆర్ 13.2.2022లో ఇచ్చాం. తప్పుడు ప్రచారం చేస్తున్నారు. నదీ జలాల వివాదంలో రాష్ట్రం తరపున గట్టిగా కొట్లాడాం. రాయలసీమ ఎత్తిపోతల ఆపించింది మేమే అని హరీష్ రావు సమాధానం ఇచ్చారు.

వెంటనే భట్టి మాట్లాడుతూ.. డీపీఆర్ ఇస్తే.. ఎందుకు త్వరగా పనులు జరగడం లేదని, త్వరగా చేయండి.. కేంద్రం నిధులు తెప్పించే దానిపై దృష్టి పెట్టండని వ్యాఖ్యానించడంతో.. స్పీకర్ పోచారం మాట్లాడుతూ.. ఇరిగేషన్ మీదనే మాట్లాడితే ఎలా.. మిగిలినవి వాటి గురించి ఇచ్చిన సమయంలోనే పూర్తిచేయండని అన్నారు. భట్టి మాట్లాడుతూ.. అన్నీ మీరే అంటే ఎట్లా.. బడ్జెట్ అంతా.. ఇరిగేషన్ మీదనే కదా.. మాట్లాడొద్దు అంటే ఎలా.. అందరికి టైం ఇవ్వండి.. ఎస్ఎల్‌బీసీ ఏమైంది. శివన్న గూడెం రిజర్వాయర్.. ఎప్పుడు పూర్తి చేస్తారు.. మునుగోడు ఎన్నికల్లో శివన్న గూడెం నీళ్లు వచ్చేస్తున్నాయి అన్నారు.. కడెం.. మూసీల గేట్ల సంగతి ఏంటి..? రోడ్డు మీదనే హత్యలు.. 1996 బ్యాచ్‌లో కొందరికి ప్రమోషన్‌లు వచ్చి.. ఇంకొందరికి రాలేదు. ఎన్ఎస్‌యూఐ వెంకట్ నిరసన తెలిపితే నక్సలైట్ లెక్క పోలీస్ విచారణ చేశారు. నిరసన తెలిపితే గౌరవించాలి. సంఘవిద్రోహ శక్తుల లెక్క చూడకండి. హోంగార్డులను రెగ్యులర్ చేయండి. గాంధీలో గడువు ముగిసిన మెడిసిన్ ఇస్తున్నారు. వైద్యారోగ్య శాఖ మంత్రి ఆసుపత్రులు తిరగాలి' అని అన్నారు. ఇలా కొంత సేపు భట్టి వర్సెస్ హరీష్‌రావు మాటల యుద్ధం నడిచింది.

## ప్రాజెక్టులు ఎప్పుడు పూర్తి చేస్తారు..?

హైదరాబాద్, ఫిబ్రవరి 11 (మనం న్యూస్): తెలంగాణలో సాగునీటి ప్రాజెక్టులతో పాటు పలు అంశాలపై సీఎల్పీ నేత భట్టి విక్రమార్క రాష్ట్ర ప్రభుత్వాన్ని నిలదీశారు. అసెంబ్లీలో మూడో రోజు పద్దులపై చర్చ సందర్భంగా రాష్ట్రంలో జరుగుతున్న నీటి ప్రాజెక్టుల నిర్మాణాలు, సాగవుతున్న ఆయకట్టు, సాగునీటి కాలువల స్థితిగతులు తదితర అంశాలను సభ దృష్టికి తెచ్చారు. మాట మాటకీ మంత్రి హరీశ్ రావు అడ్డు తగులుతుండడంపై తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేసిన భట్టి.. ప్రతిపక్షాల గొంతు నొక్కేందుకు యత్నించడం సరికాదన్నారు. వరదల సమయంలో కాళేశ్వరం ప్రాజెక్టును సందర్శించేందుకు తమను ఎందుకు అనుమతించలేదని భట్టి ప్రశ్నించారు. ప్రాజెక్టు నిర్మాణంలో లోపాలు బయటపడతాయనే తమను అనుమతించలేదన్నారు. విదేశీయులు, డిస్కవరీ ఛానల్ వాళ్లతోపాటు బయటి వ్యక్తులు ప్రాజెక్టు చూసేందుకు అనుమతిస్తున్నారని ఇదెక్కడ న్యాయమని నిలదీశారు. దీనిపై స్పందించిన మంత్రి హరీశ్ రావు... ఎప్పుడు వెళ్తారో చెబితే తమ అధికారులు దగ్గరుండి తీసుకెళ్లి అన్నీ చూపెడతారని వివరించారు. కాళేశ్వరం ప్రాజెక్టులో భాగంగా నిర్మించిన అన్నారం, సుందిళ్ల, మేడిగడ్డ ప్రాజెక్టుల వెనుక ఉన్న భూములు ముంపునకు గురై రైతులు నష్టపోతున్నారని ఇందుకు శాశ్వత పరిష్కారం చూపాలని భట్టి కోరారు. కాళేశ్వరం ప్రాజెక్టు చేపట్టక ముందు కాంగ్రెస్ హయాంలో జలయజ్ఞంలో భాగంగా చేపట్టిన చిన్న కాళేశ్వరం ప్రాజెక్టును తెలంగాణ వచ్చిన తర్వాత దాన్ని పూర్తి చేయకుండా గాలికొదిలేశారని ఆరోపించారు. ఈ ప్రాజెక్టును ఎప్పుడు పూర్తి చేసి రైతులకు నీరిస్తారో చెప్పాలని డిమాండ్ చేశారు. అదే విధంగా పాలమూరు–రంగారెడ్డి ప్రాజెక్టు నిర్మాణాన్ని ఎప్పటిలోగా పూర్తి చేస్తారని ప్రశ్నించారు. దీనిని జాతీయ ప్రాజెక్టుగా గుర్తించేందుకు కేంద్రంపై ఎందుకు పోరాటం చేయడం లేదని నిలదీశారు. ఏపీ ప్రభుత్వం సంఘమేశ్వర వద్ద రాయలసీమ ఎత్తిపోతల ప్రాజెక్టు నిర్మాణం చేస్తే.. తెలంగాణలోని కృష్ణా నది ప్రాజెక్టులు ఎడారిగా మారే ప్రమాదం ఉందని దీనిపై దృష్టి సారించాలని భట్టి సూచించారు.

# జమ్మూలో భారీగా లిథియం నిల్వలు..

(మొదటిపేజీ తరువాయి)

అనేది లిథోస్ అనే గ్రీక్ పదం నుంచి వచ్చింది. దీని అర్థం 'రాయి' అని. అత్యల్ప సాంద్రత ఉన్న లిథియం నీటితో తీవ్రంగా ప్రతిస్పందిస్తుంది. విషపూరితం. అయితే లిథియం అనేది భూమిపై సహజంగా ఏర్పడలేదు. సూపర్ నోవా అనే నక్షత్ర విస్ఫోటనం సమయంలో ఈ మూలకం ఏర్పడుతుందని శాస్త్రవేత్తలు తెలిపారు. నక్షత్ర పేలుళ్ల సమయంలో అణు ప్రతిచర్యలలో ఎక్కువ భాగం లిథియం ఉత్పత్తి అవుతుందని.. ఇది విశ్వం అంతటికి ప్రసరిస్తుందని శాస్త్రవేత్తలు చెబుతున్నారు.

### లిథియం అయాన్ బ్యాటరీల వినియోగంలో..

ప్రస్తుతం ఎలక్ట్రానిక్, కంప్యూటింగ్, డిజిటలైజేషన్‌లో విప్లవాత్మక మార్పులు వచ్చాయి. చాలా ఎలక్ట్రానిక్ వస్తువుల్లో లిథియం అయాన్ బ్యాటరీలను వాడుతున్నారు. ఇది ప్రపంచాన్ని క్లీన్ ఎనర్జీ వైపు నడిపిస్తోంది. ప్రస్తుతం ఉన్న అన్ని బ్యాటరీల్లో లిథియం బ్యాటరీలు శక్తివంతమైనవి. ప్రస్తుతం మొబైళ్లలో, ఎలక్ట్రిక్ వాహనాల్లో లిథియం అయాన్ బ్యాటరీని విరివిగా వాడుతున్నాం. లిథియం–అయాన్ బ్యాటరీపై చేసిన కృషికి స్టాన్లీ విట్టింగ్‌హామ్, జాన్ గూడెనఫ్ మరియు అకిరా యోషినోలకు 2019 సంవత్సరపు రసాయన శాస్త్రంలో నోబెల్ బహుమతి లభించింది.

### ప్రపంచానికి చాలా అవసరం..

ప్రపంచానికి ప్రస్తుతం లిథియం చాలా అవసరం. ప్రస్తుతం 200 కోట్ల ఈవీలు అవసరం అవుతాయని అంచనా వేసింది వరల్డ్ ఎకనామిక్ ఫోరం. దీని ప్రకారం 2025 నాటికి లిథియం కొరత ఏర్పడవచ్చని తెలిపింది. ఈ నేపథ్యంలో ఇండియాలో వెలుగులోకి వచ్చిన లిథియం నిల్వలు దేశానికి కొత్త ఆశల్ని రేకెత్తిస్తోంది. ప్రస్తుతం దొరికిన నిల్వల్లో లిథియం ప్యూర్ ఫాంలో ఉంది. అత్యంత నాణ్యమైనదిగా ఉంది. ఈ ఖనిజం కోసం ఇతర దేశాలపై ఇండియా ఆధారపడటాన్ని తగ్గిస్తుంది.

# మెట్రో టికెట్ ధరలు పెంచితే ఊరుకోం..

(మొదటిపేజీ తరువాయి)

ప్రశ్నలకు కేటీఆర్ సమాధానమిచ్చారు. హైదరాబాద్ మెట్రో టికెట్ ధరలు ఇష్టం వచ్చినట్లు పెంచితే ఊరుకోమని.. ఇప్పటికే వారిని హెచ్చరించినట్లు తెలిపారు. ఆర్టీసీతో సమానంగా ధరలు ఉండాలని మెట్రో అధికారులకు సూచించామన్నారు. మెట్రోలో ఏడీఎస్ ఉండాలన్న నిర్ణయం కాంగ్రెస్ హయాంలోనిదని కేటీఆర్ చెప్పారు. శంషాబాద్ విమానాశ్రయం వరకు ఎక్స్‌ప్రెస్ మెట్రోను మూడేళ్లలో పూర్తి చేసేలా కార్యాచరణ రూపొందించినట్లు చెప్పారు. ''హైదరాబాద్ అంటే చార్మినార్ అని అందరికీ తెలుసు. పాతబస్తీకి మెట్రో పనులపై ప్రభుత్వం చిత్తశుద్ధితో ఉంది. హైదరాబాద్‌లో రూ.985 కోట్లతో నాలాల అభివృద్ధి చేపడుతున్నాం. వ్యూహాత్మక నాలాల అభివృద్ధి కార్యక్రమం–ఎస్ఎన్‌డీపీలో భాగంగా నగరం నలుమూలల మురుగునీటి వ్యవస్థను పటిష్ఠం చేస్తున్నాం. తొలిదశలో అన్ని ప్రాంతాలకు సమ ప్రాధాన్యం ఇచ్చాం. కొన్ని పనులు పూర్తి కావడంతో.. ఎల్బీనగర్‌లోని కొన్ని కాలనీల్లో గత వర్షకాలంలో ముంపు సమస్య కొంత మేర తగ్గింది'' అని కేటీఆర్ వివరించారు.

# ప్రైవేటు ఆస్పత్రులపై నియంత్రణకు చట్టం తెస్తాం

(మొదటిపేజీ తరువాయి)

ప్రారంభిస్తామని పేర్కొన్నారు. దుబ్బాక ప్రభుత్వ ఆస్పత్రిని అన్నిరకాలుగా అభివృద్ధి చేస్తామని బీజేపీ ఎమ్మెల్యే రఘునందన్ రావు అడిగిన ప్రశ్నకు సమాధానంగా చెప్పారు. ప్రైవేటు ఆస్పత్రులపై నియంత్రణ తీసుకొస్తామని మంత్రి హరీశ్ రావు వెల్లడించారు. అసలు పేద ప్రజలు ప్రైవేటు ఆస్పత్రులకు వెళ్లకుండా ప్రభుత్వ దవాఖానల్లోనే కార్పొరేట్ సేవలు అందించడమే రాష్ట్ర ప్రభుత్వ ధ్యేయమని స్పష్టం చేశారు. ఆ ఉద్దేశంతోనే జిల్లాకో మెడికల్ కాలేజీలను తీసుకొస్తున్నామని తెలిపారు. మెడికల్ కాలేజీ వస్తే ప్రొఫెసర్లు వస్తారని.. 650 పడకల ఆస్పత్రి వస్తుందని.. ఆపరేషన్ థియేటర్లు వస్తాయని అన్నారు. దీనిద్వారా పేద ప్రజలకు వాళ్ల జిల్లాలోనే కార్పొరేట్ వైద్యం అందుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. హైదరాబాద్ నలువైపులా నాలుగు సూపర్ స్పెషాలిటీ ఆస్పత్రులు నిర్మిస్తున్నట్లు పేర్కొన్నారు. ఎల్బీనగర్, ఎర్రగడ్డ, ఆల్వాల్, గచ్చిబౌలిలో 4200 పడకలతో నాలుగు సూపర్స్పెషాలిటీ ఆస్పత్రులను.. నిమ్స్లో 2వేల పడకలతో సూపర్ స్పెషాలిటీ ఆస్పత్రులను.. వరంగల్లో 1100 కోట్లతో 2వేల పడకలతో సూపర్ స్పెషాలిటీ ఆస్పత్రులను నిర్మిస్తున్నామని తెలిపారు. అంటే దాదాపు 10 వేల సూపర్ స్పెషాలిటీ పడకలను పేద ప్రజలకు అందుబాటులోకి తీసుకున్నామని వివరించారు. ఈ 10 వేల పడకలు అందుబాటులోకి వచ్చిన తర్వాత ప్రైవేటు ఆస్పత్రులకు వెళ్లాల్సిన అవసరం ఉండదని స్పష్టం చేశారు. ప్రభుత్వ ఆస్పత్రుల్లో ఆరోగ్యశ్రీ కింద ఉచితంగా కార్పొరేట్ సేవలు అందించే దిశగా ప్రభుత్వం వెళ్తోందని తెలిపారు. పేదలు ప్రైవేటు ఆస్పత్రులు వెళ్లి అప్పుల బారిన పడకూడదనే ఈ మెడికల్ కాలేజీలను తీసుకొస్తున్నామని స్పష్టం చేశారు. ఉచితంగా వైద్యసేవలు అందాలనే హైదరాబాద్ నలుదిక్కులా సూపర్ స్పెషాలిటీ ఆస్పత్రులు.. ఉచితంగా వైద్య సేవలు అందాలనే వరంగల్లో హెల్త్ సిటీలు తీసుకొస్తున్నామని చెప్పారు.

# వచ్చే ఎన్నికల్లో కేసీఆర్ మాటలు నమ్మి మోసపోవద్దు

హైదరాబాద్, ఫిబ్రవరి 11 (మనం న్యూస్): త్వరలో ఎన్నికలు రానున్న నేపథ్యంలో ప్రజలు కేసీఆర్ మాటలు నమ్మి మోసపోవద్దని కేంద్రమంత్రి కిషన్ రెడ్డి అన్నారు. సికింద్రాబాద్‌లోని వారసిగూడ కూడలి వద్ద స్ట్రీట్ కార్నర్ మీటింగ్ నిర్వహించారు. స్థానిక ప్రజలను సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కిషన్ రెడ్డి మీడియాతో మాట్లాడుతూ.. రాష్ట్రాన్ని బంగారు తెలంగాణగా మారుస్తానని తన కుటుంబాన్ని బంగారంగా మార్చుకున్నాడని ఆగ్రహం వ్యక్తం చేశారు. కేసీఆర్ అధికారంలో ఉన్నన్ని రోజులు పేదలకు డబుల్ బెడ్రూమ్ ఇళ్లు వచ్చే అవకాశమే లేదన్నారు. డబ్బుతో రాజకీయం చేయడం కేసీఆర్‌కు అలవాటుగా మారిందని విమర్శించారు. సికింద్రాబాద్‌లో సరైన రహదారులు, నీళ్లు, నియామకాలు, డబుల్ బెడ్ రూమ్ ఇళ్లు, పింఛన్లు రాక ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. తెలంగాణలో ప్రజాస్వామ్య ప్రభుత్వం లేదని, కల్వకుంట్ల అవినీతి పాలన యథేచ్చగా సాగుతుందన్నారు. స్థానిక ప్రజల సమస్యలు టోల్‌ఫ్రీ నెంబరు ద్వారా తెలుసుకొని వారి ఇబ్బందులను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పోరాటాలు చేసేందుకు ఈ కార్యక్రమాన్ని తీసుకున్నట్టు వెల్లడించారు. కేంద్ర ప్రభుత్వం అనేక అభివృద్ధి సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి పేద ప్రజలకు వెన్నదన్నుగా నిలుస్తుందని కిషన్ రెడ్డి అన్నారు.

## ట్రాఫిక్ ఛలాన్లు మాఫీ చేయండి..

హైదరాబాద్, ఫిబ్రవరి 11 (మనం న్యూస్): హైదరాబాద్‌లో ట్రాఫిక్ పోలీసులు ట్రాఫిక్‌ను నియంత్రించడం లేదని ఎంఐఎం ఎమ్మెల్యే అక్బరుద్దీన్ ఓవైసీ అన్నారు. శనివారం ఆయన అసెంబ్లీలో మాట్లాడుతూ.. ఏదో ఒక మూలన కూర్చుని వెహికల్స్‌కు ఛలాన్లు వేసే పనిలో ఉంటున్నారని ఆయన విమర్శించారు. అయితే.. జనం ఇప్పటికే పెరిగిన ధరలతో ఇబ్బంది పడుతున్నారన్న అక్బరుద్దీన్.. వాళ్ల పైన కొద్దీగా దయ చూపండని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఇప్పటికే గ్యాస్, పెట్రోలు, డీజిల్ ధరలతో జనం పరేషాన్ అవుతున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఇంట్లో నుంచి బయటకు వస్తే ట్రాఫిక్ పోలీసులను చూసి పరేషాన్ అవుతున్నారని ఆయన అన్నారు. ఈ ట్రాఫిక్ ఛలాన్లతో ఇబ్బంది పడుతుంది పేదవాళ్లేనని, చిన్న చిన్న ఛలాన్లు ఉంటే మాఫీ చేసే ఆలోచన చేయండని ఆయన కోరారు. అయితే.. శాసనసభలో బడ్జెట్ పద్దులపై చర్చ నేటితో ముగిసింది.

## కేసుల రాజీ వల్ల స్నేహపూర్వక వాతావరణం

**- సీనియర్ సివిల్ జడ్జి శ్యాంకుమార్**



హుజూర్‌నగర్, ఫిబ్రవరి 11, మనం న్యూస్: కక్షిదారులు తమ కేసులను లోక్ ఆదాలత్‌లో రాజీ చేసుకోవడం ద్వారా వారి మధ్య ఉన్న శతృత్వ భావం తొలగిపోయి స్నేహపూర్వక సంబంధాలు ఏర్పడతాయని సీనియర్ సివిల్ జడ్జి జిట్టా శ్యాంకుమార్, జూనియర్ సివిల్ జడ్జి సాకేత్ మిత్ర అన్నారు. స్థానిక కోర్టులో శనివారం జరిగిన జాతీయ మెగా లోక్ ఆదాలత్‌లో కక్షిదారులను ఉద్దేశించి వారు మాట్లాడుతూ .... సివిల్ వివాదాలు, కుటుంబ వివాదాలు మూలంగా క్షణికావేశంలో చట్టాన్ని తమ చేతుల్లోకి తీసుకొని చట్టవ్యతిరేఖ కార్యక్రమాలకు పాల్పడడం ద్వారా చాలా మంది కేసుల్లో ఇరుకుంటున్నారన్నారు. లోక్ ఆదాలత్‌లో రాజీ చేసుకున్న కేసుల్లో కోర్టుకు చెల్లించిన ఫీజును తిరిగి కక్షిదారులకు అందజేస్తామన్నారు. రాజీ మార్గం ద్వారా సమయము, డబ్బు ఆదా అవుతుందని లోక్ ఆదాలత్‌లో జారీ కాబడిన అవార్డుపై అప్పీల్ చేసుకునే అవకాశం లేదన్నారు. ఈ లోక్ ఆదాలత్‌లో 39క్రిమినల్ కేసులు, 17సివిల్ కేసులు, 1298 డ్రంక్ అండ్ డ్రైవింగ్ కేసులు రాజీ అయినాయి. జరిమానాల ద్వారా రూ. 10 లక్షల 50వేల రూపాయలు బ్యాంక్‌లకు చెల్లించగా, కక్షిదారుల ద్వారా రూ. 4లక్షల 47వేల రూపాయలు రాగా వాటిని ప్రభుత్వ ఖజానాకు పంపనైనది. ఈ కార్యక్రమంలో లోక్ ఆదాలత్ సభ్యులు నాగార్జున,సురేష్,నారా యణ రెడ్డి,మహేష్,న్యాయవాదులు శ్రీనివాస్‌రావు,రవికుమార్,కృష్ణయ్య, అంజయ్య,వెంకటేశ్వర్లు,రాఘవరావు,యాదగిరి,వెంకటేష్, సిబ్బంది పాల్గొన్నారు.

## తీర్థాల జాతరకు పటిష్టమైన పోలీసు బందోబస్తు ఏర్పాటు

**- పోలీస్ కమిషనర్ విష్ణు యస్. వారియర్**



ఖమ్మం రూరల్, ఫిబ్రవరి 11 (మనం న్యూస్) : మహాశివరాత్రి సందర్భంగా జిల్లాలో పటిష్టమైన పోలీసు బందోబస్తు ఏర్పాటు చేసిన్నట్లు పోలీస్ కమిషనర్ విష్ణు యస్. వారియర్ తెలిపారు. శనివారం ఖమ్మం రూరల్ మండలంలోని తీర్థాల సంగమేశ్వర స్వామి ఆలయాన్ని పోలీస్ కమిషనర్ సందర్శించారు. జాతరకు భక్తులు అధిక సంఖ్యలో వచ్చే అవకాశం ఉన్న నేపథ్యంల ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుడా చర్యలు చేపట్టాలని పోలీసు అధికారులకు సూచించారు.నిర్వహకులు ఆలయ స్వాగత ద్వారం మొదలుకొని గర్భాలయం వరకు క్యూలైన్లు, చలువ



పందిళ్లు, పరిసరాలు తిరిగి పరిశీలించారు. సీసీ కెమెరాలు ఏర్పాటు, పార్కింగ్, ఆర్టీసీ బస్ స్టాప్, తదితర ప్రాంతాల దగ్గర బారికేట్ల ఏర్పాటు పరిశీలించి తగిన సూచనలు చేశారు. వాహనదారులకు ఇబ్బందులు తలెత్తకుండా పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేయాలన్నారు. స్నానపు ఘాట్ , ఇతర ప్రాంతాలలో నిరంతర విద్యుత్ కోసం ట్రాన్స్ఫార్మర్లు, జనరేటర్లు, అగ్నిమాపక సిబ్బంది అందుబాటులో ఉండేవిధంగా అధికారులతో సమన్వయం చేసుకొవాలని సూచించారు. భక్తుల వాహనాల పార్కింగ్ కోసం కేటాయించిన స్థలంలో వాహనాలు నిలిపే విధంగా చర్యలు తీసుకొవాలన్నారు.ఈ కార్యక్రమంలో అడిషనల్ డిసిపి (ఎల్అండ్ఓ) సుభాష్ చంద్రబోస్, రూరల్ ఏసీపీ భస్వారెడ్డి, ట్రాఫిక్ ఏసిపి రామోజీ రమేష్, ఎస్బి ఎసిపి ప్రసన్నకుమార్ రూరల్ ఎమ్మార్వో సుమ, తీర్థాల సర్పంచ్ బాలు, రూరల్ సిఐ శ్రీనివాస్, ఎస్సై రవి పాల్గొన్నారు.

## పోడు భూములకు పట్టాలు ఇవ్వాలి

**వైఎస్ఆర్‌టీపీ అధ్యక్షురాలు షర్మిల**



నర్మెట, ఫిబ్రవరి 11, మనం న్యూస్ : అసెంబ్లీ సాక్షిగా ముఖ్యమంత్రి కేసీఆర్ ఇచ్చిన మాటలను నిలబెట్టుకోవాలని పోడు భూములు సాగు చేస్తున్న ఎస్టీ లకు వెంటనే పట్టాలు చేయాలని వైఎస్ఆర్ టిపి అధ్యక్షురాలు షర్మిల డిమాండ్ చేశారు మండలంలోని ఆగపేటలో శనివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడారు దళితున్ని ముఖ్యమంత్రి చేస్తాను, మూడెకరాల భూమిని ఇస్తాను పోడు భూములను సాగు చేసుకుంటున్న ఎస్టీలకు పట్టాలి ఇప్పిస్తానంటూ అసెంబ్లీలో మాట్లాడిన కేసీఆర్ మాట తప్పారని ఎమ్మెల్యేలు మంత్రులు తన కుటుంబ సభ్యులకు అక్రమాలకుపాల్పడుతుంటే నోరు మెదపడం లేదని ఇదేనా బంగారు తెలంగాణ అంటూ దుయ్యబట్టారు 8 ఏళ్ల కాలంలో కేసీఆర్ చేసిన అభివద్ధి ఏమిటో తెలపాలని ధరణితో పేద ప్రజలకు రైతులకు ఒరిగింది ఏమీ లేదని టిఆర్ఎస్ నేతలకు కబ్జాలకు ఉపయోగపడిందని మండిపడ్డారు వైఎస్ఆర్ పాలనలో పేదలకు 9 రకాల నిత్యావసర సరుకులను రేషన్ షాప్ ద్వారా అందిస్తే కేసీఆర్ ఇంటికో బెల్టు షాపును ఏర్పాటు చేసిన ఘనత దక్కించుకున్నాడని ఆమె ఎద్దేవా చేశారు అణగారిన వర్గాల అభివద్ధిని తుంగలో తొక్కిన కేసీఆర్ తన కుటుంబ సభ్యులకు లక్షల కోట్లు కట్టబెట్టారని చిత్తశుద్ధి లేని పాలనతో తెలంగాణ ప్రజలను వెన్నుపోటు పొడిచారని ఇదేనా మీ దిక్కుమాలిన పాలన అంటూ ఆమె తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు

# ఎంపీ నామ చొరవతో

# ఎస్టీ పంచాయతీ భవనాల నిర్మాణానికి నిధులు మంజూరు

- 199 ఎస్టీ పంచాయతీలకు సొంత భవనాలు
- ఒక్కో భవనానికి రూ.20 లక్షలు ఖర్చు
- కేసీఆర్‌కు, మంత్రులు సత్యవతి రాథోడ్, ఎర్రబెల్లికి నామ కృతజ్ఞతలు



ఖమ్మం, ఫిబ్రవరి 11 (మనం బ్యూరో) : బీఆర్ఎస్ పార్టీ లోక్ సభ నాయకులు , ఖమ్మం ఎంపీ నామ నాగేశ్వరరావు అవిరళ కృషి, చొరవ ఫలితంగా ఉమ్మడి ఖమ్మం జిల్లాలోని గిరిజన గ్రామ పంచాయతీలకు సొంత భవనాలు నిర్మించేందుకు రాష్ట్ర ప్రభుత్వం పెద్ద ఎత్తున నిధులు మంజూరు చేసింది. రాష్ట్ర వ్యాప్తంగా 1216 గిరిజన గ్రామ పంచాయతీల భవనాల నిర్మాణానికి ఎస్టీ.ఎస్.డి.ఎఫ్ (పంచాయతీరాజ్ శాఖ ) పథకం కింద రూ.243.20 కోట్లను మంజూరు చేస్తూ రాష్ట్ర ప్రభుత్వం తాజాగా ఆదేశాలు జారీ చేసిందని ఎంపీ నామ శనివారం ఇక్కడ విడుదల చేసిన ప్రకటనలో తెలిపారు. ఈ మేరకు పరిపాలన పరమైన అనుమతిని కూడా మంజూరు చేస్తూ ప్రభుత్వం ఆదేశాలు వెలువరించిందని చెప్పారు. రాష్ట్ర గిరిజన సంక్షేమ శాఖా మంత్రి సత్యవతి రాథోడ్, పంచాయతీరాజ్ శాఖా మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు గతంలో ఉమ్మడి ఖమ్మం జిల్లా పర్యటనకు వచ్చిన సందర్భంలో తాను చేసిన ప్రతిపాదనలకు ఈ నిధులు మంజూరైనట్లు నామ తెలిపారు.ఈ సందర్భంగా నామ రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ కు, రాష్ట్ర మంత్రి సత్యవతి రాథోడ్ కు , రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖా మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు కు కృతజ్ఞతలు, ధన్యవాదాలు తెలిపారు. ఒక్కో భవనానికి రూ.20 లక్షలు మంజూరైనట్లు చెప్పారు. ఖమ్మం, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలకు సంబంధించి మొత్తం 199 ఎస్టీ గ్రామ పంచాతీయలకు నూతన భవనాల నిర్మానానికి నిధులు మంజూరైనట్లు నామ చెప్పారు. ఖమ్మం జిల్లాకు సంబంధించి ఏన్కూరు మండలంలో హిమాంనగర్,మేడపల్లి, మూలపోచారం తదితర 5 ఎస్టీ గ్రామ పంచాతీయలకు ఒక్కోదానికి రూ. 20లక్షల చొప్పున మంజూరైనట్లు తెలిపారు. అదే విధంగా కామేపల్లి మండలంలో జగన్నాధతండా, లాలాయత్ తండా,తదితర నాలుగు పంచాయతీలకు నిధులు మంజూరు కాగా ఖమ్మం రూరల్ లో ఆరెకోడుతండా, కొణిజర్ల మండలంలో నాలుగు, కూసుమంచి ఆరు, నేలకొండపల్లి మండలం తిరుమలాపురం, పెనుబల్లి మండలం సూరయ్య బంజర తండ, రఘునాదపాలెం మండలం బదాయత్ తండ, బావోజీతండ తదితర 16 గ్రామ పంచాతీయలకు నిధులు మంజూరైనట్లు పేర్కొన్నారు.. సింగరేణి మండలంలో 16 గ్రామ పంచాయతీలు, తిరుమలాయపాలెం మండలం ఏడు, ఎర్రుపాలెం మండలం ఖంద్రిక గ్రామానికి నిధులు వచ్చాయన్నారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లాకు సంబంధించి ఆళ్లపల్లి మండలంలో నాలుగు పంచాయతీలకు, అన్నపురెడ్డిపల్లి లో ఒక పంచాయతీ, అశ్వాపురం మండలంలో 5, అశ్వారావుపేట 8, బూర్గంపాడు 3, చంద్రుగొండ రెండు, చుంచుపల్లి 8, దమ్ముపేట 6. దుమ్ముగూడెం 3, గుండాల 2, జూలూరుపాడు 5, కరకగూడెం 7, లక్ష్మీదేవిపల్లి 10, మణుగూరు 6, ములకలపల్లి 7, పాల్వంచ 13, పినపాక 10, సుజాతనగర్ 5, టేకులపల్లి 22, ఇల్లెందు మండలంలో ఆరు ఎస్టీ గ్రామ పంచాయతీ భవనాల నిర్మాణానికి నిధులు మంజూరైనట్లు ఎంపీ నామ వెల్లడించారు.

## ఇల్లందు సింగరేణి ఆధ్వర్యంలో ఏరియా 39 మెగా వాట్

**సింగరేణి సోలార్ ప్లాంట్ వార్షిక తనిఖీ నిర్వహణ**





ఇల్లందు, ఫిబ్రవరి 11 (మనం న్యూస్): ఇల్లందు సింగరేణి ఏరియాలోని సింగరేణి సంస్థ నిర్మించినటువంటి 39 మెగావాట్ సోలార్ పవర్ ప్లాంట్ వార్షిక తనిఖీల్లో భాగంగా శనివారం చీఫ్ ఎలక్ట్రికల్ ఇన్స్పెక్టర్ జనరల్ ఆఫ్ తెలంగాణ శ్రీనివాస్ వారి బృందం తనిఖీ చేశారు. ఈ తనిఖీల్లో భాగంగా వారు ఇన్వర్టర్స్, మెయిన్ కంట్రోల్ రూమ్, బ్యాటరీ బ్యాంక్, గ్రిడ్ కనెక్షన్స్ సోలార్ ప్యానల్స్ ను తనిఖీ చేసి సంబంధిత అధికారులకు తగు సలహాలు సూచనలు చేశారు.ఈ కార్యక్రమంలో ఏరియా జనరల్ మేనేజర్ ఎం.షాలెంరాజు,ఏరియా ఇంజనీర్ జి.ప్రభాకర్రావు, ఎజియం(బి.హేచ్.ఇ.ఎల్)రాంచందర్, డిజీఎం వర్క్ షాప్ శేఖర్ బాబు,డివై.యస్ఇ వీరానాయక్ తదితరులు పాల్గొన్నారు.ప్లాస్టిక్ వ్యర్థాల నిర్వహణ పై అవగాహన కార్యక్రమం. సింగరేణి కాలరీస్ ఇల్లందు ఏరియా ఆజాధీ కా అమృత్ మహోత్సవ్ కార్యక్రమాలలో భాగంగా ప్లాస్టిక్ వ్యర్థాల నిర్వహణ పై అవగాహన అనే అంశంపై 101వ వారం కార్యక్రమా0 ఇల్లందు జి.యం.కార్యాలయంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅ తిథిగా ఇల్లందు ఏరియా జనరల్ మేనేజర్ ఎం.షాలెంరాజు పాల్గొన్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సింగిల్ యూస్ ప్లాస్టిక్ వాడడంవల్ల కలిగే అనర్థాల గురించి వివరించారు. కాలనీల్లో ప్లాస్టిక్ వాడకుండా చర్యలు తీసుకోవాలని, ప్లాస్టిక్ వ్యర్థాలను రీసైక్లింగ్ చేయడం ద్వారా అనర్థాలను తొలగించ వచ్చాని, అందరు వీలైనంత వరకు ప్లాస్టిక్ వాడకాన్ని తగ్గించి నార సంచులు వాడాలని అన్నారు.కార్యక్రమంలో యస్ఓటు జి ఎం మల్లారపు మల్లయ్య, అధికారుల సంఘంఅధ్యక్షులు శ్రీనివాసు,ఎజియం (ఇఎం)జి. ప్రభాకర్ రావు,ఎజియం(ఐఇ)గిరిధరరావు, డి.జి.యం (పర్సనల్) జి.వి మోహన్ రావు, డిజీఎం (వర్క్ షాప్) శేఖర్ బాబు, ఇతర అధికారులు ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.

## వృధాగా పోతున్న మిషన్ భగీరథ నీరు

**- పట్టించుకోని అధికారులు**



గంభీరావుపేట, ఫిబ్రవరి 11 (మనం న్యూస్): గ్రామ పంచాయతీ పాలకవర్గం నిర్లక్ష్యం కారణంగా గంభీరావుపేట మండలం మల్లుపల్లి గ్రామంలో గత వారం రోజులుగా మిషన్ భగీరథ నీరు వృధాగా రోడ్డు వెంట ఏరులై పారుతోంది. గ్రామంలోని నీటి ట్యాంకులోకి సరఫరా చేసేందుకు ఏర్పాటు చేసిన భగీరథ పైప్‌లైన్ లీకేజీకి గురై వారం రోజులుగా నీరు రోడ్డుపై ప్రవహిస్తున్నప్పటికీ పట్టించుకున్న నాథుడే కరవయ్యాడు. పైప్‌లైన్ లీకేజీ కారణంగా తాగునీరు వృధాగా పోతోన్న, వాటిని మరమ్మతులు చేయించాల్సిన స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు పట్టనట్లు వ్యవహరిస్తుండడంపై స్థానికుల్లో తీవ్ర ఆగ్రహం వ్యక్తమవుతోంది. ఇప్పటికైనా స్పందించి తక్షణమే పైపులైన్లకు మరమ్మతులు చేపట్టి, తాగునీటి సరఫరాలో ఇబ్బందులు ఏర్పడకుండా చర్యలు చేపట్టాలని ప్రజలు కోరుతున్నారు.

## ఘనంగా అల్ఫోర్స్ స్వేమ్-2023



కరీంనగర్, ఫిబ్రవరి 11 (మనం న్యూస్): కరీంనగర్‌లోని అల్ఫోర్స్ విద్యా సంస్థల ఆధ్వర్యంలో సిబిఎస్ఈ పదవతరగతి విద్యార్థుల వీడ్కోలు పలికేందుకు నిర్వహించిన అల్ఫోర్స్ స్వేమ్-2023 కార్యక్రమం శనివారం ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా విద్యాసంస్థల అధినేత డాక్టర్ వి.నరేందర్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. వేడుకల్లో భాగంగా విద్యార్థులు చేసిన స్నేహితుడా ఓ స్నేహితుడా, స్నేహమేరా జీవితం, స్నేహమేరా లోకం, మనమందరం ఉంటాం- సంతోషంగా ఉల్లాసంగా' నత్యాలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. ఈ సందర్భంగా సహృదయ భావంతో అత్యుత్తమ భోదన, వనరులను కల్పించి అన్ని రకాలుగా విద్యార్థుల శ్రేయస్సు కోసం కృషి చేస్తోన్న అల్ఫోర్స్ విద్యాసంస్థల అధితనే నరేందర్ రెడ్డితో పాటు ఉపాధ్యాయులను విద్యార్థులు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్, ఉపాధ్యాయ బందం, విద్యార్థులు పాల్గొన్నారు.

## రాజవరం మేజర్ బ్రిడ్జి వెడల్పు పనుల్లో

# నిర్లక్ష్యానికి చిన్నారి బలి....

హాలియా, ఫిబ్రవరి 11 (మనం న్యూస్) : నల్గొండ జిల్లా.. నాగార్జునసాగర్ నియోజకవర్గంలో

హాలియా టు సాగర్ రోడ్డు పంగవానికుంట గ్రామపంచాయతీ నందు రాజవరం మేజర్ బ్రిడ్జి వెడల్పు చేయటం జరిగింది గతంలో ఉన్న బ్రిడ్జికి కుడి ఎడమవైపులా దిగడానికి ఎక్కడానికి మెట్లుండేవి తర్వాత రోడ్డు హెల్పుపనుల భాగంగా నిర్లక్ష్యంగా వ్యవహరించి ఇప్పుడు కట్టిన బ్రిడ్జికి కుడి ఎడమవైపు ఎటువంటి మెట్లు పోయకపోగా సైడ్ డ్రైను కాలువ దారి కాడ నిర్లక్ష్యం వహించినందుకు ఒక పసిపాప కీర్తన (9) చనిపోయింది పాప వివరాలు పగవానికుంట గ్రామానికి సంబంధించిన ఇరిగి దిండ్ల కీర్తన 9 సంవత్సరాలు పగవానుకుంట ప్రాథమిక పాఠశాలలో మూడవ తరగతి చదువుతుంది తండ్రి ఇరగదినుల సైదులు తల్లి రేణుక కూతురు కీర్తన 9 సంవత్సరాలు నరేష్ ఆరు సంవత్సరాలు రెండవ తరగతి చదువుతున్నారు.











## లోక్ అదాలత్‌లను సద్వినియోగం చేసుకోవాలి

**అదనపు జిల్లా జడ్జి లక్ష్మీకుమారి**



కరీంనగర్ లీగల్, ఫిబ్రవరి 11 (మనం న్యూస్): కక్షిదారులు లోక్ అదాలత్‌లను సద్వినియోగం చేసుకుని, శాంతియుతంగా కేసులను పరిష్కరించుకోవాలని జిల్లా అదనపు జడ్జి లక్ష్మీకుమారి తెలిపారు. శనివారం కరీంనగర్ కోర్టు ఆవరణలో డిస్ట్రిక్ట్ లీగల్ సర్వీసెస్ అథారిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన జాతీయ లోక్ అదాలత్‌కు ముఖ్యఅతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రాజీ మార్గమే రాజ మార్గమని, కక్షిదారులు లోక్ అదాలత్ లను సద్వినియం చేసుకొని కేసులను పరిష్కరించుకోవాలన్నారు. ఈ మేరకు పలువురు కక్షిదారులు హాజరై తమ కేసులను పరిష్కరించుకున్నారు. కేసులను రాజీతో ముగించేందుకు ఇలాంటి లోక్ అదాలత్‌లు ఉపయోగపడతాయని చెప్పారు. ఎలాంటి ఫీజు లేకుండా న్యాయ సేవా సంస్థ సహకారంతో కేసులను పూర్తి చేసుకోవచ్చని తెలిపారు. జిల్లా న్యాయ సేవా సంస్థ సెక్రటరీ సుజయ్ మాట్లాడుతూ సంవత్సరానికి నాలుగు సార్లు లోక్ అదాలత్ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. కేసులు రాజీపడడం ద్వారా అనేక లాభాలున్నాయని చెప్పారు. కేసు రాజీ చేసుకోవడం ద్వారా అప్పీలు చేసుకోవడం ఉండదని చెప్పారు. కోర్టు చుట్టూ తిరిగితే సమయం, డబ్బు వృధా అవుతుందని, లోక్ అదాలత్ ద్వారా కేసులను పరిష్కరించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా బార్ అసోసియేషన్ అధ్యక్షులు రాజిరెడ్డి, న్యాయవాదులు, పోలీసు అధికారులు, కక్షిదారులు, కోర్టు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఆర్ఎంపీ, పీఎంపీలకు సహకరించాలి

- ఆపరేషన్లు కాకుండా మందులు ఇచ్చే వరకే పరిమితం
- వీఓలకు పెంచినట్లుగానే ఆర్పీలకు గౌరవ వేతనం పెరగాలి
- అసెంబ్లీలో తూర్పు ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్



వరంగల్, ఫిబ్రవరి 11, మనం ప్రతినిధి: తెలంగాణ ఉద్యమంలో పాల్గొన్న ఆర్ఎంపి, పిఎంపి లకు తగు సహకారం అందించాలని వరంగల్ తూర్పు ఎమ్మెల్యే నన్నపు నేని నరేందర్ కోరారు. శనివారం అసెంబ్లీ సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ ఇప్పుడున్నంత ఆరోగ్య వ్యవస్థ లేని సమయంలో ఆర్ఎంపి, పిఎంపి లు ప్రజలకు వైద్య సేవలందించారని, దీనిని దష్టిలో పెట్టుకొని ప్రారంభించిన ఫార్మా శిక్షణను కొద్దిమంది విని యోగించుకున్నారని, వారికి సర్టిఫికెట్లు కూడా ఇవ్వడం జరిగింద న్నారు ఇంకా కొంతమంది మిగిలి ఉన్నారని, వారికి కూడా శిక్షణ ఇవ్వాల్సిన అవసరం ఉందన్నారు. అయితే ఈ ఆర్ఎంపి, పిఎంపి లను కేవలం మందులు ఇచ్చే వరకే పరిమితమవుతారని, వారు ఎలాంటి ఆపరేషన్లు చేయరని పేర్కొన్నారు. ఇందుకు సంబంధించి తగు చర్యలు తీసుకోవాలని స్పీకర్ ద్వారా ఆరోగ్య శాఖ మంత్రి టి హరీశ్ రావును కోరుతున్నట్లు ఎమ్మెల్యే నరేందర్ కోరారు.

**వీఓ ల మాదిరిగానే ఆర్పీలకు గౌరవ వేతనం పెంచాలి**

పంచాయతీరాజ్ శాఖలోని వీఓ లకు గౌరవ వేతనం పెరిగిందని, అలాగే మున్సిపల్ శాఖ పరిధిలో ఉన్న రిసోర్స్ పర్సన్స్ (ఆర్పీ)లకు గౌరవ వేతనం పెరిగేలా చూడాలని స్పీకర్ ద్వారా ఆ శాఖ మంత్రి కేటీఆర్ ను కోరారు.

# గ్రామాలలో ఎన్నడూ లేని విధంగా అభివృద్ధి

**అసెంబ్లీలో పలు అంశాలపై ప్రసంగించిన ఎమ్మెల్యే చల్లా**

**తెలంగాణలో మహిళలు ఆర్థికంగా రాణించారు**

వరంగల్, ఫిబ్రవరి 11, మనం ప్రతినిధి : సీఎం కేసీఆర్ సాహసోపేతమైన నిర్ణయాలు తీసుకొని భారతదేశంలోనే ఎక్కడ లేని విధంగా ఎవరు ఊహించని విధంగా పల్లెలను అభివద్ధి చేయడమే కాకుండా ఒకవైపు సంక్షేమం ఒకవైపు అభివద్ధి కార్యక్రమాలు చేపడుతూ తెలంగాణ రాష్ట్రాన్ని అగ్రభాగాన నిలిపిన ఘనత సిఎం కేసీఆర్ దని పరకాల శాసన సభ్యులు చల్లా ధర్మారెడ్డి శనివారం అసెంబ్లీలో పలు అంశాలపై ప్రస్తావించారు. గ్రామాలు అభివద్ధి చెందాలంటే గ్రామ వ్యవస్థను బాగుపడాలనే ఉద్దేశంతో గ్రామ జ్యోతి కార్యక్రమాన్ని ముఖ్యమంత్రి ముందుగా పరకాల నియోజకవర్గంలోని గంగదేవిపల్లి గ్రామాన్ని ఎంచుకున్నందుకు సిఎం కేసీఆర్ కు ధన్యవాదాలు తెలిపారు. తెలంగాణలో పల్లెప్రగతి కార్యక్రమంలో చేపట్టినపనులతో అభివద్ధితో గ్రామాల స్వరూపమే మారిపోయిందన్నారు. ఉమ్మడి రాష్ట్రంలో పంచాయతీల్లో పారిశుద్ధ్య కార్మికులంటే(సఫాయి కర్మచారుల) చులకన భావన ఉండేది. ఇప్పుడు స్వరాష్ట్రంలో గ్రామపంచాయతీ కార్మికుల కుటుంబాల్లో వెలుగులు నింపేందుకు ముఖ్యమంత్రి కెసిఆర్ వారి వేతనాలను పెంచారన్నారు. గ్రామాలల్లో కుల సంఘాల భవనాలను మంజూరు చేయాలని, ఆర్థికంగా ఎదుగుతున్న మహిళలకు వెంటనే వారు సమావేశాలు నిర్వహించుకొడానికి మహిళా భవనాలను మంజూరు చేయాలని కోరారు. సంగెం మండల కేంద్రంలో ఉన్న రెండు మూడు ఆమ్లెట్ విలేజ్ లను కూడా గ్రామా పంచాయతీలుగా ఏర్పాటు చేయాలన్నారు. తెలంగాణ రాష్ట్రంలో కుల సంఘాలకు పలు జీవనోపాధి కల్పిస్తున్న సీఎం కేసీఆర్ కు అన్ని వర్గాల ప్రజల తరుపున ధన్యవాదాలు తెలిపారు. గ్రామాల్లో ప్రభుత్వం కోసం



పనిచేస్తున్న ఐకెపి, విఓఏ లు, ఆశాలు, ఆయాలు లకు ఉద్యోగ భద్రతా, ఆరోగ్య భద్రతా, సరైన వేతనాలు, ఇతర సమస్యలు పరిష్కరించాలన్నారు. తెలంగాణలో జరుగుతున్న అభివద్ధిని చూసి ఓర్వలేక తప్పుడు ప్రచారం చేస్తున్న ప్రతిపక్ష నాయకులను ప్రజలు సరైన రీతిలో బుద్ధి చెప్తారన్నారు. కాళేశ్వరం జలాలతో ప్రతి గ్రామాల్లో మూడు పంటలు పడటంతో రైతులు సంతోషంగా ఉన్నారన్నారు.

## ఉమ్మడి వరంగల్ జిల్లా

## టిప్పర్ ఢీకొని వ్యక్తి మృతి

### తాడిచర్ల గ్రామంలో విషాద ఛాయలు

మల్హార్, ఫిబ్రవరి 11, మనం న్యూస్: జయశంకర్ భూపాలపల్లి జిల్లా మల్హార్ మండల కేంద్రం తాడిచెర్ల గ్రామానికి చెందిన బానాల రమేష్(50) అనే వ్యక్తిని టిప్పర్ ఢీ కొట్టడంతో అక్కడికక్కడే మృతి చెందిన విషాదకర సంఘటన శనివారం తెల్లవారుజామున చోటుచేసుకుంది. కొయ్యూరు ఎస్ఐ నరేష్ తెలిపిన వివరాల ప్రకారం బానాల రమేష్ కూలి పని ముగించుకొని అర్ధరాత్రి ఇంటికి వస్తున్న క్రమంలో హనుమాన్ చౌరస్తా రోడ్డు వద్ద తాడిచెర్ల గ్రామం నుండి ఆర్అండ్ఆర్ సైట్లో నూతన రోడ్డు నిర్మాణానికి గాను మట్టిని తరలిస్తున్న టిప్పర్ (టీఎస్ 02 యుబి 4778) బానాల రమేష్ ను ఢీకొట్టడంతో రెండు కాళ్లు నుజ్జునుజ్జయి తీవ్ర రక్తస్రావం జరిగి అక్కడికక్కడే మృతి చెందాడు. విషయం తెలుసుకున్న కుటుంబ సభ్యులు, గ్రామస్తులు మృతదేహంతో ధర్నా నిర్వహించారు. మృతుడి కుటుంబానికి న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. బానాల రమేష్ ఆకస్మిక మరణంతో తాడిచర్ల గ్రామంలో విషాద ఛాయలు నెలకొన్నాయి. మృతుడికి భార్య దేవక్క, ఇద్దరు పిల్లలు ఉన్నారు. దేవక్క ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ నరేష్ తెలిపారు.

## ఘనంగా ముత్తిరెడ్డి జన్మదిన వేడుకలు



బచ్చన్నపేట, ఫిబ్రవరి 11, మనం న్యూస్ : జనగామ ఎమ్మెల్యే ముత్తిరెడ్డి యాదిరెడ్డి జన్మదిన వేడుకలు బచ్చన్నపేట బిఆర్ఎస్ నాయకులు ఘనంగా నిర్వహించారు. శనివారం ఎమ్మెల్యే ముత్తిరెడ్డి పుట్టిన రోజు వేడుకలు మండలంలోని కొడవటూరు స్వయంభు సిద్దేశ్వర స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు జనగామ జిల్లా రైతుబంధు సమితి అధ్యక్షులు ఇర్రి రమణారెడ్డి మండల బిఆర్ఎస్ నాయకులు. అనంతరం కేక్ కట్ చేసి స్వీట్ లు పంచుకున్నారు. ఈ కార్యక్రమం లో వైస్ ఎంపిపి అనిల్ రెడ్డి, బచ్చన్నపేట ఎంపిటిసిల ఫోరం అధ్యక్షులు దూడల కనకయ్య, సర్పంచుల ఫోరం అధ్యక్షులు గంగం సతీష్ రెడ్డి, సర్పంచ్ లు కోనేటి స్వామి, నూకల నర్సిరెడ్డి, నాయకులు చెంద్రారెడ్డి, గిరబోయిన అంజయ్య, మేకల రాజు తదితరులు పాల్గొన్నారు.

## కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం చేసిన భవన నిర్మాణ కార్మికులు



కాజీపేట, ఫిబ్రవరి 11, మనం న్యూస్ : తెలంగాణ భవన నిర్మాణ రంగాల కార్మికుల సంఘం హన్మకోండ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో హనుమకొండ వడ్డెపల్లి చర్చి అడ్డా దగ్గర పెద్ద సంఖ్యలో కార్మిక నాయకులు కార్మికులు పాల్గొని ఉద్యమ నేత, ముఖ్యమంత్రి కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం శనివారం చేశారు. కార్మిక పక్షపాతి కార్మిక ఉద్యమనేత కెసిఆర్ కు కతజ్ఞతలు తెలుపుతూ స్వీట్లు పంపిణీ చేసుకోన్నారు. కేసీఆర్ తెలంగాణ రాష్ట్రంలోని ప్రతి జిల్లాకి అసెంబ్లీ సాక్షిగా కార్మిక భవనాలు మంజూరు చేసినందుకు గాను కార్మికులందరూ ఆనందంతో కేసీఆర్ కు కతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న తెలంగాణ భవన నిర్మాణ రంగాల కార్మిక సంఘం రాష్ట్ర గౌరవ అధ్యక్షులు ఎంజాల మల్లేశం మాట్లాడుతూ కార్మిక బాంధవుడు, కార్మిక పక్షపాతి, ఉద్యమ నేత కల్వకుంట్ల చంద్రశేఖర రావుకి కతజ్ఞతాభివందనాలు తెలిపారు. భవన నిర్మాణ రంగంలో పనిచేస్తున్న వివిధ రంగాల కార్మికులు కోరుకుంటున్న అటువంటి కార్మిక భవనాన్ని నిర్మించడానికి ఆమోదం తెలిపినటువంటి కేసీఆర్ కు ధన్యవాదాలు తెలుపారు. ప్రభుత్వ చీఫ్ విప్ దాస్యం వినయ్ బాస్కర్ సారథ్యంలో కార్మికులందరూ ఏకతాటిపై ఉండి ప్రభుత్వం ద్వారా కావలసిన హక్కులను సౌకర్యాలను సాధించుకొనుటకు కలిసికట్టుగా ముందుకు సాగుతామని తెలిపారు.

## మహాశివరాత్రి ఉత్సవాలను విజయవంతం చేయాలి



నెక్కొండ, ఫిబ్రవరి 11, మనం న్యూస్ : మండలంలోని పెద్దకొర్పోల్ గ్రామ శివాలయంలో ఈనెల 18 వ తేదీన జరగనున్న మహాశివరాత్రి పండుగను విజయవంతం చేయాలని గ్రామ సర్పంచ్ మహబూబ్ పాషా అన్నారు. శనివారం శివాలయ ఆలయం ధర్మకర్త రామానుజన్ జగదీశ్వర్ తో కలిసి ఆయన మహాశివరాత్రి ఉత్సవాలకు సంబంధించిన గోడపత్రికలను ఆవిష్కరించారు. గ్రామంలో ఎంతో ప్రసిద్ధిగాంచిన శివాలయంలో మహాశివరాత్రి పండుగను అంగరంగ వైభవంగా నిర్వహిస్తున్నామని ఇట్టి కార్యక్రమంలో గ్రామస్తులు, భక్తులు అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు బిక్షమాచార్యులు, వెంకటేశ్వర స్వామి, అంబాల రామ్ గోపాల్, బాదావత్ శోభన్, మెండే వెంకన్న, నర్సింగోజ్ వెంకటేశ్వర్లు, మల్లయ్య తదితరులు ఉన్నారు.

## ఘనంగా ముత్తిరెడ్డి జన్మదిన వేడుకలు




నర్మెట్ట, ఫిబ్రవరి 11, మనం న్యూస్ : జనగామ ఎమ్మెల్యే ముత్తిరెడ్డి యాదగిరిరెడ్డి జన్మదిన వేడుకలను టిఆర్ఎస్ శ్రేణులు శనివారం ఘనంగా నిర్వహించారు మండల కేంద్రంలోని చౌరస్తాలో కేక్ కట్ చేసి పండ్లు మిఠాయిలు పంపిణీ చేశారు కార్యక్రమంలో పార్టీ మండల శాఖ అధ్యక్షుడు చింతకింది సురేష్ ఎంపిపి తేజావత్ గోవర్ధన్, జడ్పిటిసి మాలో శ్రీనివాస్ జెడ్పీ కో ఆప్షన్ ఎండి గౌస్, వైస్ ఎంపిపి బంకన నాగిరెడ్డి, సర్పంచ్ ఆమెడపు కమలాకర్ రెడ్డి, పార్టీ ఉపాధ్యక్షుడు పిట్టల రాజు, గుడికందుల నరహరి, టిఆర్ఎస్వి జిల్లా కన్వీనర్ వంగా ప్రణీత్ రెడ్డి, ఎబోయిన నరేష్, నీరటి సుధాకర్, నక్కల రవి, ఇట్టబోయిన రమేష్, గొడుగు రవి, బోయిని లింగం తదితరులు పాల్గొన్నారు

## నూతన వధూవరులను ఆశీర్వదించిన దొంతి



నెక్కొండ, ఫిబ్రవరి 11, మనం న్యూస్ : మండలంలోని సాయిరెడ్డిపల్లి గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బిచ్చ వసంత దంపతుల కుమారుడు శశికుమార్ అనూష ల వివాహానికి నర్సంపేట మాజీ ఎమ్మెల్యే ఏఐసిసి సభ్యులు దొంతి మాధవరెడ్డి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఆయన వెంట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బక్కీ అశోక్, నర్సంపేట మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ పాల్వాయి శ్రీనివాస్, జిల్లా ప్రధాన కార్యదర్శి రావుల హరీష్ రెడ్డి, నెక్కొండ పట్టణ అధ్యక్షులు పెండ్యాల హరిప్రసాద్, ఓబిసి జిల్లా ప్రధాన కార్యదర్శి రాచకొండ రఘు, కిసాన్ సెల్ మండల అధ్యక్షులు గై లక్ష్మణ్, ప్రధాన కార్యదర్శి దూదిమెట్ల మల్లిక యాదవ్, నాయకులు సుబ్బారెడ్డి, సాయికష్ణ, శ్రీనివాస్, లావుడ్యా తిరుమల్, సింగం ప్రశాంత్, రాములు, రవి, సంజీవరెడ్డి, సురేష్, కట్టయ్య, సుమన్ తదితరులు ఉన్నారు.

## ఆదివాసీల అటవీ భూములకు షరతులు లేకుండా హక్కు పత్రాలు ఇవ్వాలి

**చట్టబద్ధతలేని లంబాడీలను ఎస్టీ జాబితా నుండి తొలగించాలి**

**నాయకపోడు సేవా సంఘం జిల్లా అధ్యక్షులు గొట్టం భూమయ్య**

మల్హార్, ఫిబ్రవరి 11, మనం న్యూస్: రాష్ట్రంలో ఆదివాసి కుటుంబాలు సాగు చేస్తున్న అటవీ భూములకు ఎలాంటి షరతులు తీర్మానాలు లేకుండా ప్రతి ఒక్కరికి హక్కు పత్రాలు ఇవ్వాలని నాయకపోడు సేవా సంఘం జిల్లా అధ్యక్షులు గొట్టం భూమయ్య డిమాండ్ చేశారు. శనివారం కొయ్యూరు గ్రామంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో గొట్టం భూమయ్య మాట్లాడుతూ... ఆదివాసి నాయకపోడు సేవా సంఘం రాష్ట్ర నాయకుల సూచన మేరకు ఈనెల 14వ తేదీ బుధవారం మహదేవ్ పూర్ కేంద్రంలోని ఐటీడీఏ కార్యాలయంలో 9 తెగల అత్యవసర సమావేశం నిర్వహిస్తున్నామని, జిల్లాలోని నాయకపోడు సేవా సంఘం అన్ని విభాగాల కార్యకర్తలు, జిల్లా, మండల నాయకులు సమావేశాన్ని విజయవంతం చేయాలని కోరారు.

చట్టబద్ధత లేని లంబాడాలను ఎస్టీ జాబిత నుండి తొలగించాలని, ఇతర కులాలను ఎస్టీ జాబితాలో కలపవద్దని కోరారు. గిరివికాసం పథకం కింద ఆదివాసీలకు బోర్లు వెంటనే మంజూరు చేయాలని కోరారు. జిల్లా, మండల కేంద్రాలలో ఆదివాసీలకు కమ్యూనిటీ స్థలాలు వెంటనే మంజూరు చేయాలని, స్పెషల్ డిఎస్సి వేసి ఆదివాసీ యువతి



యువకుల చేతనే ఉద్యోగ నియామకాలను చేపట్టాలని కోరారు. నాన్ ఏజెన్సీ ఆదివాసీ గ్రామాలను ఏజెన్సీ గ్రామలుగా గుర్తించి, దళిత బంధు మాదిరిగానే ఆదివాసీలకు ఆదివాసీ బంధు ఇవ్వాలని గొట్టం భూమయ్య డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పలువురు ఆదివాసి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబాన్ని పరామర్శించిన బీఆర్ఎస్ నాయకులు



రాయపర్తి, ఫిబ్రవరి 11, మనం న్యూస్ : తెలంగాణ రాష్ట్ర పంచాయతీరాజ్ గ్రామీణాభివద్ధి, ఆర్ డబ్ల్యూ ఎస్ శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు అదేశాలు మేరకు రాయపర్తి మండలం పెరికేడు గ్రామంలో ఎంపీటీసి బండి రాజబాబు నానమ్మ బండి యాకమ్మ శనివారం అనారోగ్యంతో మరణించగా బిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు బిల్లా సుధీర్ రెడ్డి ఆమె పార్థివా దేహానికి నివాళ్లు అర్పించి, కుటుంబ సభ్యులను పరామర్శించారు. పరామర్శించిన వారిలో వీరితోపాటు మండల రైతు బందు అధ్యక్షుడు ఆకుల సురేందర్ రావు, సర్పంచ్ ల ఫోరమ్ మండల అధ్యక్షుడు రెంటల గోవర్ధన్ రెడ్డి, స్థానిక సర్పంచ్ చిన్నల తారశ్రీ రాజబాబు, గ్రామ పార్టీ అధ్యక్షుడు బొమ్మెర వీరస్వామి, పార్టీ ముఖ్య నాయకులు కష్ణ రెడ్డి, బండి కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## ఫ్రీజర్ బహుకరించిన కార్పొరేటర్ జక్కుల రజితవేంకటేశ్వర్లు




భీమారం, ఫిబ్రవరి 11, మనం న్యూస్ : గ్రేటర్ పరిధిలోని 55 వ డివిజన్ కార్పొరేటర్ జక్కుల రజిత వెంకటేశ్వర్లు భీమారం, కోమటిపల్లి ప్రజల కు ఉపయోగపడే విధంగా జక్కుల వేంకటేశ్వర్ ల తల్లి- తండ్రులు జక్కుల పోచమ్మ,మొండేయ్య జ్ఞాపకార్థం రెండు ఫ్రిజర్ ల ను శనివారం బహుకరించారు.ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ ప్రజల అవసరాల నిమ్మితం ఎవరైనా మధ్య తరుగతి ప్రజలు మరణిస్తే వారికి సుమారు 5 నుండి 6వేల రూపాయలు ఖర్చు అవుతున్న వారి దష్టలో పెట్టుకొని వారి ఖర్చు తగిచ్చడానికి కార్యక్రమంన్ని చేపట్టినట్లు తెలిపారు. రైతు బంధు సమితి జిల్లా సభ్యులు సంగాల విక్టరీబాబు,బిఆర్ఎస్ 55వ డివిజన్ ఎస్ సీ సెల్ అధ్యక్షులు నమ్మిండ్ల రవీందర్, బిఆర్ఎస్ నాయకులు నమ్మిండ్ల అరుణ్,గౌడ సంఘము మాజీ అధ్యక్షులు బూర వేంకటస్వామి, పంతులు చిలుక సుదీర్, తాబేటీ శ్రీధర్ సోషల్ మీడియా అధ్యక్షులు జక్కుల రాహుల్ యాదవ తదితరులు పాల్గొన్నారు.

## బీజేపీ, కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షులు నోరు అదుపులోకి పెట్టుకోని మాట్లాడాలి

**వర్కింగ్ కమిటీ అధ్యక్షులు నాగేందర్**

లింగాల ఘనపురం, ఫిబ్రవరి 11, మనం న్యూస్ : సచివాలయం, ప్రగతి భవన్ భవనాలను కూల్చివేస్తామని జాతీయ పార్టీలకు చెందిన ఇద్దరు రాష్ట్ర అధ్యక్షులు రాజ్యాంగంపై గౌరవం లేకుండా మాట్లాడుతున్నారని వారు నోరు అదుపులోకి పెట్టుకోవాలని లింగాల ఘనపూర్ మండల వర్క్స్ కమిటీ చైర్మన్ బొల్లంపల్లి నాగేందర్ మండిపడ్డారు. శనివారం విలేకరులతో మాట్లాడుతూ దేశంలో ఎక్కడా లేని విధంగా తెలంగాణ సచివాలయాన్ని నిర్మించి దానికి బీఆర్ అంబేద్కర్ పేరు పెట్టుకుంటే కూల్చివేస్తామని బండి సంజయ్ పేర్కొనడం సిగ్గుచేటని అన్నారు. అంబేద్కర్ అంటే గౌరవం లేకుండా మాట్లాడుతున్నారని ఆరోపించారు. మరో నేత రేవంత్ రెడ్డి ప్రగతి భవన్‌ను పేల్చివేస్తామని సైకో మాదిరిగా మాట్లాడుతున్నాడని పేర్కొన్నారు. ఇప్పటికైనా ఇద్దరు నోరు అదుపులో పెట్టుకోవాలని హెచ్చరించారు. రాజకీయ లబ్ధి కోసం ఇష్టమొచ్చినట్లు మాట్లాడుతున్నారని ఆరోపించారు నూతన సచివాలయానికి కి అంబేద్కర్ పేరు పెట్టుకుంటే బండి సంజయ్ ఓర్వలేక పోతున్నారని విమర్శించారు అంబేద్కర్‌ను అవమానపరుస్తున్న బండి సంజయ్ దళిత సమాజానికి క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. బండి సంజయ్, రేవంత్‌రెడ్డి కి మతి భ్రమించిందని, ఇద్దరినీ ఎర్రగడ్డ పిచ్చాసుపత్రిలో జాయిన్ చేయాలని అన్నారు. తెలంగాణలో ఒక్క సీటు కూడా గెలవలేని వైఎస్ఆర్ టిపి అధ్యక్షురాలు షర్మిల వాడే భాష మార్చుకోవాలని స్టేషన్ ఘన్పూర్ నియోజకవర్గ ఎమ్మెల్యే తాటికొండ రాజయ్యను విమర్శించడం సరికాదని దళిత నాయకుడు అని చూడకుండా



ఇష్టం వచ్చినట్లు విమర్శించడం ఆమె విజ్ఞతకే వదిలేస్తున్నామని ఈ సందర్భంగా వారు అన్నారు. ఈ కార్యక్రమంలో జనగామ జిల్లా దిశ కమిటీ సభ్యురాలు ఉడుగుల భాగ్యలక్ష్మి, నవాబుపేట కోదండ రామస్వామి దేవస్థానం చైర్మన్ తీగల శ్రీనివాస్, మండల ఉపాధ్యక్షుడు ఉప్పల మధు, మండల యూత్ అధ్యక్షులు గట్టగళ్ల శ్రీహరి, సోషల్ మీడియా కన్వీనర్ గాదెపాక విష్ణు, సీనియర్ నాయకులు బొల్లంపల్లి మహేందర్ పాల్గొన్నారు.

# ప్రతి ఒక్కరూ సామాజిక బాధ్యతతో మెలిగితే నేరాలు తగ్గుతాయి

● జాతీయ లోక్ అదాలత్‌లో 1297 కేసులు పరిష్కారం

● వికారాబాద్ జిల్లా ప్రధాన న్యాయమూర్తి కె సుదర్శన్

వికారాబాద్, ఫిబ్రవరి 11, మనం ప్రతినిధి: ప్రతి ఒక్కరు సామాజిక బాధ్యతతో మెలిగితే నేరాలు తగ్గుతాయని వికారాబాద్ జిల్లా ప్రధాన న్యాయమూర్తి కె సుదర్శన్ అన్నారు.జిల్లా న్యాయసేవ సంస్థ ఆధ్వర్యంలో వికారాబాద్ జిల్లా కోర్ట్ ఆవరణలో జాతీయ లోకదాలత్ నిర్వహించడం జరిగినది. ఈ కార్యక్రమంలో జిల్లా న్యాయసేవ అధికార సంస్థ చేర్మెన్ మరియు ప్రధాన న్యాయమూర్తి కె సుదర్శన్ మాట్లాడుతూ సామాజిక బాధ్యత ప్రతిఒక్కరు నిర్వర్తించినట్లు అయితే చాలా వరకు నెరాలు తగ్గుతాయి. ఎందుకంటే ఎవరికి వారే బాధ్యతగా క్రమశిక్షణతో మెలగి ఇతరులకు ఎలాంటి ఇబ్బందులకు గురిచెయ్యకుండా, ఎదుటివారికి చిన్నచిన్న సమస్యలలో నెట్టకుండా సాహాయము చేస్తూ మెలిగితే చాలు అని అన్నారు. ఉదాహరణకు అన్నదమ్ముల భూమి సమశ్య ఉన్నప్పుడు సమరాశ్యంగా మెలిగి పరిష్కరించుకోవాలి. కానీ దాన్ని సాగదీసి పంథా లకి పోయి సమష్యాలు తెచ్చుకొని కోర్టుల చుట్టూ తిరిగి బంధాలను దూరము చేసుకుని సమయము వృధా చేసుకోవద్దు. అదేవిదంగా మనిషికి స్వార్థం ఎక్కువ అయ్యిన కొద్దీ ఆశాలుకుడా ఎక్కువ అవుతాయి. ఎందుకంటే మార్కెట్లో భూములకు రేట్లు పెరగడమే ఇందుకు కారణము. అప్పట్లో వాళ్ళ అసరముకు భూమి అమ్మినప్పుడు తక్కువ రేటు ఉండడము ఇప్పుడు ఎక్కువ రేటు పెరగడము వివాదాలకు ఒక కారణము అదేవిదంగా బ్యాంకులో అప్పు తీసుకొని కట్టకుండా వడ్డీ పెరుకపోయినట్లు అయితే అలాటివి కూడా బ్యాంకు వాళ్ళు విల్లా మీద కేసులు వెయ్యకుండా నే ఈ ప్రిలిటిగెంషన్ ద్వారా కేసులు రాజికావచ్చుని అన్నారు. ఈ జాతీయ లోకదాలత్ ద్వార రాజీ పడినట్లు అయితే ఒకరు ఓడి ఒకరు గెలిసినట్లు కాదు దీనివల్ల ఇరు పక్షాలు గెలిసినట్లే అందుకే ఈ లోకదాలత్ నిర్వహించడం జరుగుతున్నదని తెలిపారు. వికారాబాద్ కోర్ట్ లో 215 కేసులు రాజీపడ్డరని, వికారాబాద్ జిల్లాలోని వికారాబాద్ పరిగి తాండూరు కొడంగల్ నాలుగు కోర్టులలో మొత్తం 1297 కేసులు రాజీపడ్డాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా న్యాయసేవ అధికార సంస్థ సెక్రటరీ మరియు సీనియర్ సివిల్ జడ్జ్ న్యాయమూర్తి డి బి . శీతల్ ప్రిన్సిపాల్ జూనియర్ సివిల్ న్యాయమూర్తి శ్రీకాంత్ మరియు జిల్లా బార్ ప్రేసిడెంట్



కొకట్ మాధవ్ రెడ్డి, చీఫ్ డిపెన్స్ లెగలెడ్ కౌన్సెల్ టి వెంకటేష్, డెప్యూటీ లీగల్ఎడ్ కౌన్సెల్ పి రాము, పి పి లు నారాయణ గౌడ్ అశోక్ కుమార్, అన్వేష్ సింగ్, సమీనా బేగం, వికారాబాద్ బార్ న్యాయవాదులు మరియు వికారాబాద్ జిల్లా పోలీసులు పాల్గొన్నారు.

## వారసత్వ పట్టాలు పొందేందుకు కుటుంబ సభ్యుల వివరాలు జతపరచాలి

● జిల్లా కలెక్టర్ నారాయణ రెడ్డి



వికారాబాద్, ఫిబ్రవరి 11, మనం ప్రతినిధి: వారసత్వం పట్టాల కోసం దరఖాస్తు చేసుకునేవారు సక్సేషన్ మాడ్యూల్లో దరఖాస్తు చేసుకునే రైతులు తప్పనిసరిగా పట్టేదారు చనిపోయిన తేదీతో పాటు కుటుంబ సభ్యుల సమాచారాన్ని, అఫిడేవిట్లను జతపరిచి సంబంధిత తహసీల్దార్ కు ధరణిలో నమోదు చేసుకున్న రసీదుతో సహా అందజేసినచో త్వరగా సమస్యను పరిష్కరించేందుకు అవకాశం ఉంటుందని జిల్లా కలెక్టర్ సి. నారాయణ రెడ్డి ఒక ప్రకటనలో తెలియజేశారు. శనివారం విడుదల చేసిన ప్రకటనలో జిల్లా కలెక్టర్ ధరణికి సంబంధించిన ముఖ్యమైన విషయాలను తెలియజేస్తూ, పాత పహానీల యందు పట్టాగా నమోదైన ఇనాం భూమిలో మళ్లీ ఓఆర్సి అడగాల్సిన అవసరం లేదని తెలిపారు. సాదా బైనామాలో గతంలో ఉన్న తాసిల్దార్ ఆర్డర్ (13బీ) క్రింద ఆర్డర్ పాస్ చేసి ఉండి పట్టాదార్ పాస్ బుక్ జారీ చేయబడి, అలాగే పట్టేదారుడు కబ్జాలో ఉండి రెవెన్యూ రికార్డులలో లేదా ధరణి పోర్టల్ లో నమోదు కాకుంటే పి పి బి కోర్టు ఆర్డర్ ను మాడ్యూల్ నందు రైతులు దరఖాస్తు చేసుకోవాలని కలెక్టర్ ప్రకటనలో తెలియజేశారు.

## బొల్లి కొండ భిక్షం పార్థివ దేహానికి నివాళులు

● వైఎస్ఆర్‌టీపీ మండల ప్రధాన కార్యదర్శి శివ



తిరుమలాయపాలెం, ఫిబ్రవరి 11 (మనం న్యూస్): తిరుమళాయ పాలెం మండల పరిధిలోని జూపెడ గ్రామంలో వైస్సార్ వీరాభిమాని బొల్లికొండ బిక్షం. అనారోగ్యంతో శనివారం తన స్వగ్రామంలో మృతి చెందారు మృతి వార్త తెలిసిన వెంటనే వైస్సార్ తెలంగాణ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి. అన్న బత్తుల కృష్ణ బోల్లి కొండ బిక్షం పార్థివ దేహానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. బొల్లికొండ బిక్షం కుటుంబానికి వైస్సార్ తెలంగాణ పార్టీ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని షర్మిలమ్మ వ్యక్తి గత సహాయకులు నంద్యాల రవీందర్ రెడ్డి అన్నబత్తుల కృష్ణ ఫోన్‌తో మాట్లాడి భరోసా కల్పించారు. ఈ కార్యక్రమంలో ఖమ్మం జిల్లా సోషల్ మీడియా బాధ్యులు నాగరాజురెడ్డి, జేసీ గోపి, శివ, బొల్లికొండ మధు, వైఎస్ఆర్ తెలంగాణ పార్టీ గ్రామ శాఖ, కార్యకర్తలు నాయకులు. పాల్గొన్నారు

## టియుడబ్ల్యూజే సత్తుపల్లి డివిజన్ మహాసభ వాల్‌పోస్టర్ ఆవిష్కరణ



సత్తుపల్లి టౌన్, ఫిబ్రవరి 11 (మనం న్యూస్): ఈనెల 20వ తేది(సోమవారం) జరుగనున్న టి యు డబ్ల్యూ జే (టీజెఫ్ ) సత్తుపల్లి డివిజన్ మహాసభ ప్రచార వాల్ పోస్టర్‌ను శనివారం ప్రెస్ అకాడమీ చైర్మన్ అల్లం నారాయణ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో టీయూడబ్ల్యూజే రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మారుతి సాగర్, రాష్ట్ర కార్యదర్శి విష్ణు, ఖమ్మం జిల్లా అధ్యక్షుడు ఆకుతోట ఆదినారాయణ, ప్రధాన కార్యదర్శి చిర్రా రవి, జాతీయ కౌన్సిల్ సభ్యులు వెన్నబోయిన సాంబశివరావు, దుగ్గిదేవర అజయ్ కుమార్, జిల్లా నాయకులు జమ్ముల రాజేష్ రెడ్డి, బొల్లిపోగు సురేష్, గుడిపల్లి నారాయణ, వలిశెట్టి రామారావు, నూనె శ్రీనివాసరావు, జె.వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యేకు ధన్యవాదాలు తెలిపిన జైపాల్ రెడ్డి

వికారాబాద్, ఫిబ్రవరి 11, మనం న్యూస్: అసెంబ్లీలో వికారాబాద్ నియోజకవర్గంలో ఉన్న సమస్యలపై గలమెత్తి ధారూర్ లో సెంటర్ లైటింగ్ మరియు కేరెల్లి లో బస్తీ దవాఖాన కోసం మాట్లాడిన వికారాబాద్ జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు వికారాబాద్ ఎమ్మెల్యే డాక్టర్ మెతుకు ఆనంద్ గారిని శనివారం నాడు ఎమ్మెల్యే నివాసంలో కలిసి ఎమ్మెల్యే గారికి అభినందనలు తెలిపిన ధారూర్ మండల యువజన విభాగం అధ్యక్షులు జైపాల్ రెడ్డి.

# డీపీఓ కార్యాలయం ముట్టడిస్తాం

● గ్రామ పంచాయతీ ఉద్యోగ కార్మికులకు పెండింగ్ వేతనాలు ఇవ్వాలి

● నెలకు 26వేలుజీతాలు చెల్లించాలి

● మల్టిపర్పస్ విధానం రద్దు చేయాలి

● ఉదోగ భద్రత కల్పించాలి

● ప్రభుత్వనికి గ్రామ ఎంప్లాయిస్ వర్కర్స్ యూనియన్ సీఐటీయూ

● జిల్లా కమిటి డిమాండ్



వికారాబాద్, ఫిబ్రవరి 11, మనం న్యూస్: మొమిన్ పేట్ మండల కేంద్రంలో గ్రామ పంచాయతీ కార్మికుల పోస్టర్ కరపత్రం విడుదల చేశారు. ఈసందర్భంగా సీఐటీయూ జిల్లా అధ్యక్షులు ఆర్ మహిపాల్ మాట్లాడుతూ..... తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం వెంటనే గ్రామ పంచాయతీ ఉద్యోగ కార్మికులకు పెండింగ్ జీతాలు వెంటనే చెల్లించాలని పెరుగుతున్న ధరలకు అనుగుణంగా నెలకు వేతనాలు 26వేలు పెంచాలని సమాన పనికి సమాన వేతనాలు ఇవ్వాలని ఉద్యోగ భద్రత కల్పించాలని గ్రామ పంచాయతీ లో పని చేస్తున్న కార్మికులను బిల్ కలెక్టర్స్ కారాబర్స్ కంప్యూటర్ ఒప్పరెట్రస్ ను పర్మినెంట్ చేయాలని డిమాండ్ చేశారు.అందరికీ ఐడి కారడ్స్ ఈఎస్ఐ, పిఎఫ్, అమలు చేయాలని ప్రమాద భీమా ఇన్సూరెన్స్ 20లక్షలు ఇవ్వాలని, యూనిఫామ్ సబ్బులు నూనెలు బ్లు ఇవ్వాలి ఇండ్లు లేని కార్మికులకు ఇండ్లు ఇండ్ల స్థలాలు,డబుల్ బెడ్రూం లు ఇవ్వాలని ప్రభుత్వానికి డిమాండ్ చేస్తున్నాం లేనిచో ఈనెల 20 న చలో జిల్లా పంచాయతీ అధికారి కార్యాలయం ముట్టడిస్తామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ కార్మికులు రచయ్య, మల్లయ్య, కురాత్ లక్ష్మణ్, మోతూ నాయక్, లక్ష్మణ నాయక్ ,తుకా రం రవికుమార్, ఆనందం, రాజు, రాములు, తదితరులు పాల్గొన్నారు.

## పవిత్రంగా భావించే సచివాలయంపై అనిచిత వ్యాఖ్యలు చేయడం విడ్డూరం

● టీఆర్ఎస్వీ... నాయకుడు దీపక్ రెడ్డి

● టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మ దహనం



తాండూర్, ఫిబ్రవరి 11, మనం న్యూస్: ఎంతో పవిత్రంగా భావించే సచివాలయాన్ని కించపరుస్తూ అనుచిత వ్యాఖ్యలు చేయడం విటిరంగా ఉందని తాండూర్ నియోజకవర్గ బిఆర్ఎస్వి స్టూడెంట్ వింగ్ నాయకులు దీపక్ రెడ్డి విమర్శించారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎంతో పవిత్రంగా భావించే నూతన సచివాలయాన్ని నిర్మిస్తే కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర (టి పిసిసి)అధ్యక్షుడు రేవంత్ రెడ్డి మాత్రం బాంబులతో దాడి చేసి కూల్చి వేయాలని చేసిన అనుచిత వ్యాఖ్యలకు నిరసనగా శనివారం రోజు తాండూర్ పట్టణం అంబేద్కర్ కూడలిలో టిపిసిసి అధ్యక్షుడు రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మను బిఆర్ఎస్వి నాయకులు దహనం చేశారు. ఈ సందర్భంగా బిఆర్ఎస్ పార్టీ స్టూడెంట్ వింగ్ నాయకులు దీపక్ రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో అత్యంత పవిత్రమైన సచివాలయం పైన అనుచిత వ్యాఖ్యలు చేయడం బాధాకరమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పరమేష్, సోహెబ్, శ్రీనివాస్, ఆసిఫ్, తదితరులు పాల్గొన్నారు.

## పట్టణ వాసుల నీటి దాహం తీర్చడంపై ప్రత్యేక దృష్టి

● మున్సిపల్ వైస్ చైర్పర్సన్ పట్లోళ్ల దీప నర్సింహులు



తాండూర్ టౌన్, ఫిబ్రవరి 11, (మనం న్యూస్): తాండూర్ పట్టణ పరిధిలో వచ్చే వేసవిలో ఏ ఒక్క వార్డులో కూడా పట్టణవాసులు నీటి ఇబ్బందులు ఎదుర్కోవద్దని ఉద్దేశంతో తాండూర్ శాసనసభ్యులు పైలట్ రోహిత్ రెడ్డి ముందస్తు ప్రణాళికతో ప్రతి వార్డులో కూడా త్రాగునీటి బోర్లు వేయించేందుకు ప్రణాళిక రూపొందించారని తాండూర్ మున్సిపల్ వైస్ చైర్ పర్సన్ పట్లోళ్ల దీప నర్సింలు పేర్కొన్నారు. ఇందులో భాగంగా శనివారం పట్టణంలోని6,24,32,33 వ వార్డుల్లో బోరు మోటార్ల పనులు ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి మున్సిపల్ వైస్ చైర్ పర్సన్ పట్లోళ్ల దీప నర్సింలు హాజరై వార్డ్ కౌన్సిలర్లు మరియు పెద్దలతో కలిసి పనులు ప్రారంభించారు. ఈ సందర్భంగా వైస్ చైర్ పర్సన్ మాట్లాడుతూ ఎమ్మెల్యే రోహిత్ రెడ్డి సహకారంతో పట్టణంలోని ప్రతి వార్డులో కూడా బోరు మోటర్లు వేయించడం జరుగుతుందన్నారు. వచ్చే వేసవిలో ప్రజలకు నీటి తిప్పలు తలెత్తకుండా ఉండేందుకు దృష్టి సారించడం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో నాయకులు శ్రీనివాస్ చారి 24వ వార్డ్ కౌన్సిలర్ సాహు శ్రీలత, స్టేషన్ హనుమాన్ దేవాలయ చైర్మన్ సంజీవరావు, పోట్లీ మహారాజ్ దేవాలయ చైర్మన్ రాజన్ గౌడ్, బి ఆర్ ఎస్ పట్టణ ప్రధాన కార్యదర్శి సంతోష్ గౌడ్, టైలర్ రమేష్ కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

## కేంద్రానిది దేశ దశ దిశ మార్చే ప్రగతి బడ్జెట్

● బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధి పోరెడ్డి కిషోర్ రెడ్డి

కరీంనగర్, ఫిబ్రవరి 11, (మనం న్యూస్): సామాన్య, మధ్యతరగతి ప్రజలను దృష్టిలో ఉంచుకొని, రాబోయే 25 ఏళ్ల దేశ భవిష్యత్తు కోసం ముందుచూపుతో దేశ దిశ దశా మార్చే ప్రగతి బడ్జెటును కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిందని బిజెపి రాష్ట్ర అధికార ప్రతినిధి పోరెడ్డి కిషోర్ రెడ్డి అన్నారు. బిజెపి జిల్లా అధ్యక్షులు గంగాడి కృష్ణారెడ్డి అధ్యక్షతన శనివారం కరీంనగర్‌లో కేంద్ర ప్రభుత్వ యూనియన్ బడ్జెట్ పై చర్చ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఆయన మాట్లాడుతూ ఇటీవల కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మల సీతారామన్ ప్రవేశపెట్టిన బడ్జెట్ సామాన్యుల ఆకాంక్షలను , అన్ని వర్గాల కలలను సాకారం చేసే సంక్షేమ బడ్జెట్ అన్నారు. అమృత్ కాల్ లో ప్రవేశ పెట్టిన బడ్జెట్ పూర్తిగా చారిత్రకమైందన్నారు. అత్మనిర్బర్ భారత్‌కు బడ్జెట్ మరింత దోహదపడుతుందని తెలిపారు. దేశంలోని అన్ని రంగాలను బలోపేతం దిశ గా బడ్జెట్‌లో కేటాయింపులు ఉన్నాయన్నారు. ప్రజా సంక్షేమం, అభివృద్ధి, దేశ రక్షణ, ఇతర మౌళిక సదుపాయాల కల్పన కోసం ఈ బడ్జెట్‌తో పటిష్ట పునాదులు పడ్డాయన్నారు. యూపీఐ సేవలతో విస్తృతమైన ఆన్‌లైన్ చెల్లింపు సేవలను దృష్టిలో ఉంచుకొని ఆధార్ పన్ను పరిమితి ఏడు లక్షలకు పెంచడంతో సామాన్యులు సైతం టాక్స్ రిటర్న్స్ దాఖలు చేసుకోవచ్చన్నారు. దీంతో రాబోయే రోజుల్లో పన్ను చెల్లింపుదారుల సంఖ్య పది రెట్లు ఎక్కువ అవుతుందన్నారు .దీనికోసమే అన్ని రాష్ట్రాల్లో కేంద్ర ప్రభుత్వ రాష్ట్ర ప్రభుత్వ సంక్షేమ పథకాల లబ్ధిదారులకు పాన్ కార్డులు అందజేయాలన్న నిర్ణయం అభినందనీయం అన్నారు .అంతే కాకుండా కరోనా విపత్కర పరిస్థితుల అనంతరం ఉపాధి మార్గాలను పెంచేందుకు విస్తృత అవకాశాలను కల్పించిందని, అందుకు పీఎం విశ్వకర్మ పథకం తీసుకు రావడం గొప్ప విషయమని కిషోర్ రెడ్డి తెలిపారు. మహిళా సాధికారత కోసం, కర్షకుల కోసం ప్రత్యేక పథకాలు, మధ్యతరగతి ప్రజానీకం కోసం బడ్జెట్లో తీసుకున్న నిర్ణయాలు వారి ఆకాంక్షలు నెరవేర్చేలా ఉన్నాయన్నారు. అంతర్జాతీయంగా ప్రతికూల ఆర్థిక పరిస్థితులు ఉన్న భారతదేశ బడ్జెట్ మాత్రం సామాన్య జీవుల ఆశలు చిగురించేలా రూపొందించడం చారిత్రకమైందన్నారు. అవినీతికి తావులేని స్వాభిమాన భారతాన్ని నిర్మించేందుకు అహర్నిశలు శ్రమిస్తున్న నరేంద్ర మోడీ నాయకత్వంలో దేశ పటిష్ఠ పునాదుల కోసం ప్రవేశపెట్టినబడ్జెట్ తో అన్ని వర్గాల ప్రజలు, వివిధ రంగాలు ఖచ్చితంగా ప్రగతి పథంలో దూసుకెళ్తాయని అభిప్రాయం వ్యక్తం చేశారు. 60 సంవత్సరాల పాటు దేశాన్ని పాలించిన కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వాలు ప్రవేశ పెట్టిన బడ్జెట్, వాజ్‌పేయి, మోడీ నాయకత్వంలో బిజెపి ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ మధ్య తేడా స్పష్టంగా కనిపిస్తుందని, దీని గురించి ప్రజలు బహిరంగంగా చర్చించుకునే రోజులు ఆసన్నమయ్యాయన్నారు. ప్రపంచ దేశాలు కూడా భారత దేశ బడ్జెట్ గురించి ఆసక్తి కనబరిచాయని, దీంతో దేశం ఏ దిశలో ప్రయాణిస్తున్నదో అర్థం చేసుకోవచ్చన్నారు. ఈ సమావేశంలో ప్రముఖ చార్టెడ్ అకౌంటెంట్ చారి, ప్రోగ్రాం కో-ఆర్డినేటర్లు కన్న కృష్ణ, జడల శ్రీనివాస్, ప్రముఖ వాణిజ్య వ్యాపారవేత్తలు, ఆర్థికవేత్తలు, పుర ప్రముఖులు, మేధావులు పాల్గొన్నారు.



## మేడ్చల్ | రంగారెడ్డి వికారాబాద్

## బషీరాబాద్ అయ్యప్ప టెంపుల్ నిర్మాణానికి 21,000 రూపాయల విరాళం

● తాండూర్ ప్రముఖ స్టీల్ వ్యాపారి ప్రభాత్ స్టీల్ అధినేత ప్రభురాం చౌదరి



బషీరాబాద్, ఫిబ్రవరి 11, మనం న్యూస్: బషీరాబాద్ మండల కేంద్రంలో శ్రీ ధర్మశాస్త్ర అయ్యప్ప స్వామి దేవాలయం నిర్మాణం కొరకు తనవంతుగా 21000, రూపాయలు విరాళము శనివారం రోజు తాండూర్ లో వారి దుకాణం యందు సాయిలు గౌడ్ గురు స్వామి కి విరాళం అందించడం జరిగింది ఈ కార్యక్రమంలో కరణ్ కోట్ జగ్గు గౌడ్ గురు స్వామి, తాండూర్ సంగమేశ్వర స్వామి తదితరులు పాల్గొన్నారు.

## తహసీల్దార్ కార్యాలయంలో ప్రతి సోమవారం ప్రజావాణి

● తహసీల్దార్ షర్మిల



కోడంగల్, ఫిబ్రవరి 11, మనం న్యూస్: ధరణి సమస్యలపై ప్రతి సోమవారం బొంరాస్ పేట్ మండల కేంద్రం లోని తహసీల్దార్ కార్యాలయంలో ప్రజావాణి కార్యక్రమం ఏర్పాటు చేసినట్లు రెవెన్యూ తహసీల్దార్ షర్మిల ఒక ప్రకటనలో తెలిపారు. ప్రతి సోమవారం ఉదయం గం'10.30ని'ల నుండి మధ్యాహ్నం గం.2.00ని'ల వరకు ఈకార్యక్రమం ఉంటుందని, భూసమస్యలు ఉన్న రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. భూసమస్యలకు సంబంధించిన తమ దగ్గర ఉన్న పత్రాలను చూపించి, తమ సమస్యలను పరిష్కరించుకోవాలని ఆమె తెలిపారు.

## అదృశ్యం.... ఆచూకీ లభ్యం

● గంటల వ్యవధిలోనే కేసును చేదించిన పోలీసులు



కల్లూరు, ఫిబ్రవరి 11, (మనం న్యూస్): మండలంలో సాంఘిక సంక్షేమ గురుకుల కళాశాలలో ఇద్దరు విద్యార్థినీలు అదృశ్యమయ్యారనే సమాచారాన్ని తెలుసుకున్న పోలీస్ యంత్రాంగం అప్రమత్తమై గంటల వ్యవధిలోనే విద్యార్థినిల ఆచూకీ కనుగొన్నారు. పెనుబల్లి సిఐ హనోక్ ఆధ్వర్యంలో విశ్వాసనీయమైన సమాచారం మేరకు విద్యార్థులు ఆచూకీ కనుగొనడంతో పోలీసుల పనితీరుని మండల ప్రజలు అభినందించారు. వివరాల్లోకెళితే మండల కేంద్రంలో ఉన్న సాంఘిక సంక్షేమ గురుకుల కళాశాలలో ఇంటర్మీడియట్ ద్వితీయ సంవత్సరం చదువుతున్న ఇద్దరు విద్యార్థినిలు శనివారం ఉదయం సుమారు 8 గంటల సమయం నుండి హాస్టల్ ప్రాంగణంలో కనిపించకపోవడంతో కళాశాల ప్రిన్సిపాల్ , సిబ్బంది సహకారంతో పోలీసులకు సమాచారం అందించడం జరిగింది. వెంటనే స్పందించిన స్థానిక ఎస్సై రఘు కళాశాలలో ప్రాథమిక పరిశీలన చేసి, అనంతరం కేసు నమోదు చేయడం జరిగింది. సీఐ హనోక్ ఆదేశాల మేరకు దర్యాప్తు ప్రారంభించారు. దర్యాప్తు ప్రారంభించిన గంటల వ్యవధిలోనే విద్యార్థులు ఆచూకీ కనిపెట్టడం జరిగింది. విద్యార్థుల ఆచూకీ కనిపెట్టడంతో విద్యార్థుల తల్లిదండ్రులు, కళాశాల సిబ్బంది, తోటి విద్యార్థినిలు ఆనందం వ్యక్తం చేశారు. హాస్టల్ ప్రాంగణం నుంచి విద్యార్థులు ఎందుకు వెళ్లారనే సమాచారం తెలియాల్సి ఉంది. ప్రస్తుతం విద్యార్థినిలు హైదరాబాద్ సరూర్ నగర్ పోలీస్ స్టేషన్లో సురక్షితంగా ఉన్నట్లు సీఐ హనోక్ తెలియజేశారు.

## హుజూరాబాద్ కోర్టులో లోక్ అదాలత్



హుజూరాబాద్ రూరల్‌టౌన్, ఫిబ్రవరి 11, (మనం న్యూస్): పట్టణంలోని కోర్టు ఆవరణలో శనివారం జాతీయ లోక్ అదాలత్ శనివారం జరిగింది. ఈ సందర్భంగా సీనియర్ సివిల్ జడ్జీ నాగేశ్వర్‌రావు మాట్లాడుతూ రాజీమార్గంలో సమస్యలను పరిష్కరించుకోవాలన్నారు. క్షణికావేశానికి లోనై నేరాలకు పాల్పడి జీవితాలను నాశనం చేసుకోవద్దన్నారు. అనంతరం 477 క్రిమినల్, 4 సివిల్, 17 బ్యాంకు కేసులను రాజీ మార్గం ద్వారా పరిష్కరించినట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో మొదటి అదనపు జూనియర్ సివిల్ జడ్జీ అలేఖ్య, అదాలత్ సభ్యులు యత్పతి అరుణ్ కుమార్, అడిషనల్ పీపీ గాయత్రి, బ్యాంకు, బీఎస్ఎన్ఎల్ సిబ్బంది, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## ఛత్తీస్‌గడ్ సీఎం, కేరళ గవర్నర్‌లను సన్మానించిన తెలంగాణ వర్కింగ్ జర్నలిస్టుల ఫెడరేషన్ నాయకులు

కరీంనగర్ బ్యూరో, ఫిబ్రవరి 11 (మనం న్యూస్): ఛత్తీస్ఘడ్ రాష్ట్రం రాయపూర్‌లో ఫెడరేషన్ ఆఫ్ పిటిఐ ఎంప్లాయిస్ యూనియన్, ఐఎఫ్‌డబ్ల్యూజె ఆధ్వర్యంలో జరుగుతున్న జాతీయస్థాయి ఫెడరేషన్ సమావేశం సందర్భంగా ఐఎఫ్‌డబ్ల్యుజె జాతీయ సభ్యులు కుడుతాడి బాపురావు ఆధ్వర్యంలో కరీంనగర్ ఉమ్మడి జిల్లాకు చెందిన టిడబ్ల్యుజెఎఫ్ నాయకులు హాజరయ్యారు. ఈ సందర్భంగా సమావేశాలకు ముఖ్య అతిథులుగా హాజరైన ఛత్తీస్ఘడ్ ముఖ్యమంత్రి భూపేష్‌భగేల్ తో పాటు, కేరళ గవర్నర్ ఆరిఫ్ మహ్మద్‌ఖాన్‌ను జిల్లా జర్నలిస్టు ఫెడరేషన్ నాయకులు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఐఎఫ్‌డబ్యుజె జాతీయ కార్యదర్శి పి.ఆనందం, టిడబ్ల్యుజెఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు బండి విజయ్‌కుమార్, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు ఎండి.యూసబ్, రమాకాంత్ తదితరులు పాల్గొన్నారు.

## నల్గొండ
### సూర్యాపేట-యాదాద్రి

## పట్టణంలోని బస్టాండ్‌ను
# యథావిధిగా కొనసాగించుటకై ఉద్యమిద్దాం

● అఖిలపక్ష నాయకులు

యాదగిరిగుట్ట, ఫిబ్రవరి 11, (మనం న్యూస్): యాదగిరిగుట్టలో శనివారం సిపిఐ కార్యాలయం వద్ద పట్టణంలోని బస్టాండ్ యథావిధిగా కొనసాగించాలని, పాత హైస్కూలు స్థలంలో భక్తుల వసతి గదులు వెయ్యి నిర్మాణం చేయాలనే అంశాలపై అన్ని రాజకీయ పార్టీల, ప్రజా సంఘాల రౌండ్ టేబుల్ సమావేశంలో మున్సిపల్ కోఆప్షన్ సభ్యులు పేరబోయిన పెంటయ్య అధ్యక్షతన నిర్వహించడం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్యఅతిథులుగా సిపిఐ జిల్లా కార్యదర్శి గోద శ్రీరాములు, కాంగ్రెస్ పార్టీ ఆలేరు నియోజకవర్గ ఇంచార్జీ బీర్ల ఐలయ్య పాల్గొని మాట్లాడుతూ పట్టణంలోని బస్టాండ్ ఆధారంగా వందలాది కుటుంబాలు ఉపాధి పొందుతున్నారని అన్నారు. ఈ సమావేశంలో దేవాలయ మాజీ ధర్మకర్త గౌలికార్ అశోక్, సిపిఐ జిల్లా కార్యవర్గసభ్యులు కల్లెం కృష్ణ, సింగిల్‌విండో వైస్‌చైర్మన్ కాటాబత్తిని ఆంజనేయులు, ఎమ్మార్పీస్ జాతీయ ఉపాధ్యక్షులు మంద శంకర్, సిపిఐ జిల్లా కౌన్సిల్ సభ్యులు బబ్బూరి శ్రీధర్, కౌన్సిలర్‌లు ముక్కెర్ల మల్లేశం, దండబోయిన అనీల్, టిఆర్ఎస్ నాయకులు గడ్డం చంద్రం, గుండ్లపల్లి శ్రీరాం, హమ్ ఆద్మీ పార్టీ నియోజకవర్గ నాయకులు మిరియాల కృష్ణ, జేఏసీ నాయకులు బండి అనీల్, ఏఐవైఎఫ్ జిల్లా కార్యదర్శి పేరబోయిన మహేందర్, కాంగ్రెస్ పార్టీ నాయకులు బందారపు బిక్షపతి, బట్టు సతీష్‌రాజ్, గుండ్ల నరేష్, సిపిఐ నాయకులు పేరబోయిన బంగారి, మాటూరు మల్లయ్య, బీసి సంఘం నాయకులు బొజ్జ సాంబేష్, ఆటో యూనియన్ నాయకులు మొగులయ్య, దేవేందర్, మన్సూర్‌పాషా, ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు అభిలాష్, కంబాల వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.



## మేళ్ళచెర్వు శివరాత్రి జాతరకు మంత్రి కేటీఆర్‌కు ఆహ్వానం

హుజూర్‌నగర్, ఫిబ్రవరి 11, మనం న్యూస్: హుజూర్‌నగర్ నియోజకవర్గ పరిధిలోని మేళ్ళచెర్వు మండల కేంద్రంలో ఉన్న శ్రీ స్వయంబు శంభులింగేశ్వరస్వామి దేవాలయంలో ఈనెల 18నుండి 23వరకు నిర్వహించనున్న శివరాత్రి జాతర ఉత్సవాలకు హజర్ కావాలని ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి ఆధ్వర్యంలో శనివారం హైదరాబాద్‌లో మంత్రి కేటీఆర్, జగదీశ్వర్‌రెడ్డిలకు ఉత్సవ నిర్వహణ కమిటీ సభ్యులు ఆహ్వానపత్రికను అందజేశారు.



దక్షిణకాశీగా పేరుపొందిన మేళ్ళచెర్వు స్వయంభు శంభులింగేశ్వరస్వామి దేవాలయం వద్ద ప్రతిసంవత్సరం శివరాత్రి పండుగ సందర్భంగా ఉత్సవ మూర్తుల కల్యాణం రాష్ట్ర స్థాయి ఎద్దులపందాలు, సాంస్కృతిక నృత్యాలు నిర్వహిస్తున్నందున తప్పక హజర్‌కావాలని కోరారు. మేళ్ళచెర్వు శివాలయం ఉత్సవాల నిర్వహణకు రూ. 50లక్షలు మంజూరు చేయించిన మంత్రి కేటీఆర్‌కు ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి, ఉత్సవకమిటీ నిర్వహకులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ శంకర్‌రెడ్డి, ఆలయ కమిటీ చైర్మన్ వెంకట్‌రెడ్డి, బసవయ్య, ఇమ్రాన్ తదితరులు పాల్గొన్నారు.

## మృతుడి కుటుంబానికి బీర్ల ఆర్థిక సాయం



ఆత్మకూర్(ఎం), ఫిబ్రవరి 11, (మనం న్యూస్): ఆత్మకూర్(ఎం) పట్టణ కేంద్రానికి చెందిన నిరుపేద హమాలీ కూలీ కసరబోయిన శివ మల్లేష్ అనారోగ్యంతో బాధపడుతూ ఇటీవల మృతి చెందడం జరిగింది. గ్రామ సర్పంచ్ జన్నాయికోడె నగేష్ మరియు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు యాస లక్ష్మారెడ్డి, టిపిసిసి ప్రధానకార్యదర్శి, ఆలేరు నియోజకవర్గ ఇంచార్జీ బీర్ల ఐలయ్య సహకారంతో మృతుని కుటుంబానికి ఆర్థిక సహకారం అందించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు పోతగాని మల్లేశం, పాశం వినోద వెంకట్‌రెడ్డి, నోముల వెంకట్‌రెడ్డి, లోడి నాగమణి, కోరె మల్లేశం, ఎద్దు వెంకటేశ్వర్లు, ఎలగందుల శ్రీను, లోడి పెంటయ్య, సత్తయ్య, ప్రభాకర్, కిరణ్, మల్లేశం, కుమార్, అజ్జు తదితరులు పాల్గొన్నారు.

## వలిగొండ నుండి సుంకిశాల వెళ్లే బీటీ రోడ్డుకు నిధులు మంజూరు

వలిగొండ, ఫిబ్రవరి 11, (మనం న్యూస్): వలిగొండ నుండి సుంకిశాల వెళ్లె బీటి రోడ్డు రహదారికి భువనగిరి ఎమ్మెల్యే పైళ్ల శేఖర్‌రెడ్డి ఒక కోటి 23లక్షల రూపాయలు ప్రభుత్వం ద్వారా మంజూరు చేయించడం జరిగిందని త్వరలోనే టెండర్ ప్రక్రియ పూర్తి చేసి పనులు ప్రారంభించడం జరుగుతుందని వలిగొండ బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు తుమ్మల వెంకట్‌రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు.

## మహాశివరాత్రి ఉత్సవాలకు విరాళం అందజేసిన లక్ష్మారెడ్డి



వలిగొండ, ఫిబ్రవరి 11, (మనం న్యూస్): మండల పరిధిలోని రెడ్లరేపాక గ్రామంలో మహాశివరాత్రి సందర్భంగా ప్రతి సంవత్సరం శివాలయంలో ఉత్సవాలు నిర్వహిస్తారు. ఈ ఉత్సవాలకు బీఆర్ఎస్ జిల్లా నాయకులు గుర్రం లక్ష్మారెడ్డి రూ.1,00,116 విరాళంగా కమిటీ సభ్యులకు శనివారం అందజేశారు. అదేవిధంగా ఉత్సవాల వాల్ పోస్టర్‌లు ఆవిష్కరించారు. అనంతరం కమిటీ చైర్మన్ జంగం శంకరయ్య, వైస్‌చైర్మన్ కొండం అశ్విన్‌గౌడ్, ఉత్సవ ఆహ్వాన ప్రతికను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ నోముల మల్లేష్‌యాదవ్, ఉపసర్పంచ్ సురేష్, సిరికొండ జహంగీర్, ఎండీ హైమద్, కందుల శ్రీను, డి మల్లయ్య, డి రవిశంకర్‌గౌడ్, నవీన్, పోషయ్య, ఉప్పలయ్య, బాలరాజు తదితరులు పాల్గొన్నారు.

## పైళ్ల ఫౌండేషన్ ద్వారా వాటర్ ఫిల్టర్ మెమొరీ పంపిణీ



వలిగొండ, ఫిబ్రవరి 11, (మనం న్యూస్): మండల పరిధిలోని మల్లెపల్లి గ్రామంలో సుజలదాత భువనగిరి నియోజకవర్గ ఎమ్మెల్యే పైళ్ల శేఖర్‌రెడ్డి సహకారంతో 40వేల రూపాయల వాటర్ ఫిల్టర్ మెమొరీ శనివారం అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో వలిగొండ బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షులు ఎమ్మె లింగస్వామి, సింగిల్‌విండో డైరెక్టర్ రేగు కొమురయ్య, మత్స్యగిరి గుట్ట డైరెక్టర్ యార శ్రీశైలం, మండల ఉపాధ్యక్షులు ఈతాప నరసింహ, బుంగమట్ల సుధాకర్, గ్రంథాలయ వైస్‌చైర్మన్ పల్లెర్ల రామచంద్రం, కొక్కుల బీరప్ప, భరణి, నరసింహ తదితరులు పాల్గొన్నారు.

## నూతన నియామకం



హుజూరాబాద్‌రూరల్,టౌన్, ఫిబ్రవరి 11, (మనం న్యూస్): జాతీయ చేనేత ఐక్య వేదిక రాష్ట్ర కమిటీ సభ్యులుగా మండలంలోని శాలపల్లి గ్రామానికి చెందిన పద్మశాలి సంఘం అధ్యక్షుడు జడల చిరంజీవి తండ్రి భద్రయ్యను నియమిస్తూ జాతీయ చేనేత ఐక్య వేదిక రాష్ట్ర కమిటీ అధ్యక్షులు రాపోలు వీరమోహన్ శనివారం నియామక ఉత్తర్వులు జారీ చేశారు. జాతీయ చేనేత ఐక్య వేదిక ద్వారా చేనేత కార్మికుల సంక్షేమం కోసం, పరిరక్షణ కోసం నిరంతరం కృషి చేయాలని కోరారు.

## శ్రీ వేణుగోపాల స్వామి బ్రహ్మోత్సవాల గోడ పత్రికలను ఆవిష్కరించిన ఎమ్మెల్యే



బీబీనగర్, ఫిబ్రవరి 11, (మనం న్యూస్): మహదేవపూర్ గ్రామంలోని శ్రీ వేణుగోపాల స్వామి ఆలయంలో శివరాత్రి పర్వదిన సందర్భంగా నిర్వహించే బ్రహ్మోత్సవాల ప్రచార గోడ పత్రికలను శనివారం ఎమ్మెల్యే పైళ్ల శేఖర్ రెడ్డి చేతుల మీదుగా ఆవిష్కరించారు. అనంతరం ఎమ్మెల్యేకు ఆలయ కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో ప్రత్యేక ఆహ్వాన పత్రికను అందజేశారు. ఈ కార్యక్రమంలో రైతు బంధు సమితి మండల కోఆర్డినేటర్ బొక్క జైపాల్, వైస్ ఎంపీపీ వాకిటి గణేష్ రెడ్డి, బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు ఆకుల ప్రభాకర్, సర్పంచ్ దేవరకొండ వేణుగోపాల్, ఆలయ చైర్మన్ ఆకుల శ్రీనివాస్, ధర్మకర్తలు ఆకుల ప్రభాకర్, చెవుల సత్తిరెడ్డి, కందాడి వెంకట్రామిరెడ్డి, జస్వంత్ సింగ్, దండెం వెంకటేష్, మునిగల్ల బాలపుష్పకృష్ణ, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు రాచమల్ల శ్రీనివాసులు, ప్రధానకార్యదర్శి చింతల సుదర్శన్ రెడ్డి, ఉప సర్పంచ్ అనిత, వార్డు సభ్యులు మునిగల్ల మధు, వెంగల భాస్కర్ రెడ్డి, గాండ్ల అశోక్, నాయకులు వాకిటి చంద్రశేఖర్ రెడ్డి, స్వామిరెడ్డి, పంజాల రమేష్ గౌడ్, ఆకుల సాయి, పచ్చిమట్ల వంశీగౌడ్, మునిగల్ల మధుసూదన్, ఆలయ అర్చకుడు శ్రీమన్నారాయణ తదితరులు పాల్గొన్నారు.

## ఎలిజాల బాలరాజ్ గౌడ్ శైలజ దంపతుల ఆధ్వర్యంలో అన్నదాన వితరణ



బీబీనగర్, ఫిబ్రవరి 11, (మనం న్యూస్) : మండలంలోని వెంకిర్యాల గ్రామంలో గల శ్రీ మూలవిరాట్ లక్ష్మీ నారాయణ స్వామి ఆలయంలో శనివారం గ్రామానికి చెందిన ఎలిజాల బాలరాజ్ గౌడ్ శైలజ దంపతుల ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. అదే విధంగా ఆలయంలో నూతనంగా నిర్మిస్తున్న రాజవిమాన గోపురానికి తమ వంతు సహాయంగా లక్ష రూపాయలను అందజేస్తామని తెలిపారు. ఈ సందర్భంగా ఆలయ చైర్మన్ రాచమల్ల శ్రీనివాసులు ఆధ్వర్యంలో బాలరాజ్ గౌడ్ శైలజ దంపతులను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ధర్మకర్తలు, గ్రామ పెద్దలు వెల్లంకి హర్షవర్ధన్ రెడ్డి, చెరుకు అచ్చయ్య గౌడ్, గౌటి అందాలు, జిట్ట సుధాకర్, టంగుటూరి నాగరాజు, సోము రమేష్ కుర్మ, చెరుకు కుమార్, తమ్మలి ఇస్తారు, మెరుగు లక్ష్మీనారాయణ, బూర్గుపల్లి రాజు, సాగర్ తదితరులు పాల్గొన్నారు.

## కంచర్ల రామకృష్ణారెడ్డి ఆధ్వర్యంలో బీఆర్ఎస్‌లో చేరిన కాంగ్రెస్ కార్యకర్తలు



మోత్కూరు, ఫిబ్రవరి 11, (మనం న్యూస్): మోత్కూరు మండలం దత్తప్పగూడెం గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీకి చెందిన ముక్కెర్ల మల్లేష్ కొంపెల్లి నరసింహ కొంపెల్లి వినోద కొంపెల్లి సాయి తొంట పూలమ్మ వారితో పాటు మరో 10 మంది కార్యకర్తలు బిఆర్ఎస్ పార్టీ చేస్తున్న అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలకు ఆకర్షితులై శనివారం,రాష్ట్ర ఆయిల్ ఫెడ్ చైర్మన్, టిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు కంచర్ల రామకృష్ణా రెడ్డి, నివాసంలో బిఆర్ఎస్ పార్టీలో చేరారుఈ సందర్భంగా.నూతనంగా బిఆర్ఎస్ పార్టీలోకి చేరిన వారిని గులాబీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షుడు బండి వెంకటేష్,ప్రధాన కార్యదర్శి ఎలుగు యాదయ్య, వార్డు మెంబర్ గనగాని యాదగిరి, టిఆర్ఎస్ నాయకులు ఎలుగు సోమయ్య, గుండు యాదయ్య, మాజీ గ్రామ శాఖ అధ్యక్షుడు కన్నెబోయిన సత్తయ్య, మామిడి వెంకటేష్, ముక్కెర్ల ప్రవీణ్, ముక్కెర్లస్వామి, ముక్కెర్ల మచ్చగిరి, కొంపెల్లి రవి, గనగాని రమేష్, నాయన ఉపేందర్ తదితరులున్నారు.

## మిత్రుడి కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేత



మోత్కూరు, ఫిబ్రవరి 11, (మనం న్యూస్): జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మోత్కూర్ 1988-89 పూర్వ విద్యార్థుల ఎస్ఎస్‌సీ బ్యాచ్ చెందిన, తమ తోటి స్నేహితుడు మోత్కూర్ మున్సిపాలిటీ కి చెందిన ఎం.డి జహంగీర్ ఇటీవల రోడ్డుప్రమాదంలో మరణించడంతో శనివారం పూర్వ విద్యార్థులు మిత్రులు. మిత్రుని, కుటుంబానికి, రూ. 33330 అందజేసి చేయూత అందచేశారు.ఈ కార్యక్రమంలో బండ నర్సిరెడ్డి, పులిపాటి రమేష్ , ఎడ్ల శ్రీను, బయ్యని రాజు, మహమ్మద్ అలీ, అవు శెట్టి సుధాకర, అక్కెనపల్లి రాంబాబు, ముత్తినేని రాజేష్, బిరుదు శ్రీనివాస్, సోమ నరేందర్, బిల్ కిస్ బేగం, ఉమా కుమారి, జయశ్రీ, సుమలత, గీతా రాణి, శ్రీదేవి తదితరులు పాల్గొన్నారు.

## వైఎస్ఆర్‌టీపీ జిల్లా మహిళా అధ్యక్షురాలిగా మర్రి యశోద



హుజూర్‌నగర్, ఫిబ్రవరి 11, మనం న్యూస్: వైఎస్ఆర్ తెలంగాణ పార్టీ జిల్లా మహిళ అధ్యక్షురాలిగా హుజూర్‌నగర్ పట్టణానికి చెందిన మర్రి యశోధరెడ్డిని నియమిస్తూ ఆ పార్టీ జిల్లా అధ్యక్షులు జిల్లేపల్లి వెంకటేశ్వర్లు శనివారం ఉత్తర్వులు జారీ చేసి నియామక పత్రం అందజేశారు. ఈ సందర్భంగా మర్రి యశోధ మాట్లాడుతూ హుజూర్‌నగర్ నియోజక వర్గంలో వైఎస్ఆర్‌టీపీ బలోపేతం చేస్తానని వచ్చే ఎన్నికల్లో వైఎస్ఆర్ తెలంగాణ విజయమే లక్ష్యంగా పనిచేయాలన్నారు. తన నియామకానికి సహకరించిన వైఎస్ఆర్‌టీపీ రాష్ట్ర జిల్లా ముఖ్యనాయకులకు నియోజకవర్గ నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు.

## ఘనంగా ప్రారంభమైన కంచల మైసమ్మ వార్షిక బ్రహ్మోత్సవాలు



బీబీనగర్, ఫిబ్రవరి 11, (మనం న్యూస్): మండలంలోని నెమురగొముల గ్రామ పరిధిలోని మీదితండాలో గల శ్రీ కంచల మైసమ్మ దేవి వార్షిక బ్రహ్మోత్సవాలు శనివారం ఘనంగా ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా ఆలయ పురోహితుడు గౌరిబట్ల విజయ్ కుమార్ శర్మ ఆధ్వర్యంలో గణపతి పూజ, మండపారాధన, దేవీ హోమం తదితర కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం అమ్మవారికి అభిషేకం చేసి, భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ నిర్వాహకులు పీఏసీఎస్ చైర్మన్ మెట్టు శ్రీనివాస్ రెడ్డి, మెట్టు మోహన్ రెడ్డి, కమిటీ సభ్యులు ధీరావత్ హరిచందర్, సర్పంచ్ జయమ్మ వెంకటేష్, ఎంపీటీసీ బీమ్లానాయక్, నాయకులు కురిమిండ్ల కృష్ణారెడ్డి, ఆముదాల పాండు తదితరులు పాల్గొన్నారు.

## రూ.2,50,000 విలువగల (ఎల్‌ఓసీ) అందజేసిన నాయకులు సాదం సంపత్ కుమార్



హాలియా, ఫిబ్రవరి 11, (మనం న్యూస్): మాడుగులపల్లి మండలం, అవంగాపురం గ్రామానికి చెందిన రాయించు శోభ అనారోగ్య కారణంగా ఇబ్బంది పడుతుండడంతో సమస్యను ఎమ్మెల్యే నోముల భగత్ గారి దృష్టికి తీసుకోని రాగా తక్షణమే మెరుగైన వైద్యం మేరకు రూ.2,50,000 (ఎల్‌ఓసీ) ఇప్పించడం జరిగింది. ఈరోజు హాలియా ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో రాష్ట్ర నాయకులు సాదం సంపత్ కుమార్ చేతుల మీదుగా బాధిత కుటుంబానికి అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మార్కెట్ చైర్మన్ జవాజి వెంకటేశ్వర్లు, కౌన్సిలర్ నల్లబోతు వెంకటయ్య,కో ఆప్షన్ నెంబర్ చాపల సైదులు, సర్పంచులు శ్రావణ్, రాము, సర్పంచ్ శ్రీకాంత్ పాల్గొన్నారు.

## మద్యం సేవించి వాహనం నడిపితే జరిమానా



యాదగిరిగుట్ట, ఫిబ్రవరి 11,(మనం న్యూస్): మద్యం సేవించి వాహనం నడుపుతూ గత కొంతకాలంగా యాదాద్రి ట్రాఫిక్ పోలీసులకు పట్టుబడిన వ్యక్తులకు లోక్ అదాలత్‌లో భాగంగా వారం రోజుల్లో 262మందికి ఆలేరు జుఎఫ్‌సిఎం కోర్టు జరిమానాలు విధించడం జరిగింది. 262మందికి 2వేల రూపాయల చొప్పున జరిమానా విధించారు. జరిమానా మొత్తం రూ.5,24,000వచ్చినట్లు తెలిపారు. టూవీలర్ వాహనాలు 122, త్రీవీలర్ వాహనాలు 7, ఫోర్‌వీలర్ వాహనాలు 133ఉన్నాయని తెలిపారు. అలాగే ట్రాఫిక్ పోలీసులు డ్రంక్ అండ్ డ్రైవ్ నిర్వహించినపుడు మద్యం సేవించి వాహనం నడిపిన వారిని, వారి అనుచరులను ఉద్దేశించి డ్రంక అండ్ డ్రైవ్ వలన కలిగే అనర్థాలపై అవగాహన కలిగించడం జరిగిందని తెలిపారు.

## డీఎస్ఆర్ ట్రస్ట్ ఆధ్వర్యంలో రక్తదానం



హుజూర్‌నగర్, ఫిబ్రవరి 11, మనం న్యూస్: ఖమ్మంలోని ఓ ప్రైవేట్ ఆసుపత్రిలో బాధిత మహిళకు ఓ నెగిటివ్ రక్తం అత్యవసరం కాగా శనివారం డిఎస్ఆర్ ట్రస్ట్ అధ్యక్షులు దగ్గుపాటి బాబురావుక తెలుపగా తక్షణమే స్పందిచి డోనర్ మునగాల మండలంకు చెందిన జానీతో మాట్లాడి హస్పిటల్ వద్దకు వెళ్ళి ఓ నెగిటివ్ రక్తదానం చేయడం జరిగింది. డిఎస్ఆర్ ట్రస్ట్ తరుపున మహిళకి రక్తదానం చేయడం పట్ల ట్రస్ట్ సభ్యులు జానీని అభినందించారు. ఈ సందర్భంగా రక్తం అవసరం ఉన్న వారికి డిఎస్ఆర్ బ్లడ్ డోనేషన్ టీం అన్ని వేళల అందుబాటులో ఉంటుందని తెలిపారు. ప్రతిఒక్కరూ రక్తందానం చేయాలని కోరారు.

## మానవులంతా కక్షలు కార్పణ్యాలు మాని క్షమాగుణం అలవర్చుకోవాలి

● సమాజ సుఖ, శాంతులకు రాజీ మార్గమే ఉత్తమం

● కలహిస్తున్న కక్షిదారుల ముఖాలపై చిరునవ్వు చూడటమే లోక్‌అదాలత్ ధ్యేయం

● జిల్లా ప్రధాన న్యాయమూర్తి డాక్టర్ టి. శ్రీనివాసరావు



ఖమ్మం, ఫిబ్రవరి 11 (మనం బ్యూరో): మానవులంతా కక్షలు కార్పణ్యాలు మాని క్షమా గుణం అలవర్చుకోవాలని, క్షమించడం అనేది అత్యుత్తమ లక్షణమని జిల్లా ప్రధాన న్యాయమూర్తి డా టి. శ్రీనివాసరావు అన్నారు. శనివారం న్యాయసేవా సదన్లో జాతీయ లోక్ అదాలత్ ప్రక్రియను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్షణికావేశంలో చేసిన తప్పులను పెద్ద మనసుతో క్షమించి రాజీ మార్గంలో ప్రయాణించాలని సూచించారు. సమాజ సుఖ, శాంతులకు రాజీ మర్గమే ఉత్తమమన్నారు. కలహిస్తున్న కక్షిదారుల ముఖాలపై చిరునవ్వు చూడటమే లోక్ అదాలత్ ధ్యేయమని అన్నారు. కలహాలు లేని సమాజమే అభివృద్ధి చెందుతుందన్నారు. సత్వర న్యాయం అందుబాటులో వున్న సమాజం వున్న దేశం ప్రగతి సాధిస్తుందని జిల్లా ప్రధాన న్యాయమూర్తి తెలిపారు. ఈ సందర్భంగా శనివారం జిల్లా కోర్టు సముదాయంలో నిర్వహించిన జాతీయ లోక్ అదాలత్ లో జిల్లా ప్రధాన న్యాయమూర్తి చొరవతో 2019 మేనెలలో జరిగిన రోడ్డు ప్రమాదం కేసులో టాటా ప్రాజెక్టు లిమిటెడ్ కంపెనీలో డిప్యూటీ మేనేజర్ గా విధులు నిర్వహిస్తున్న గంగుల త్రినాధ్ రోడ్డు ప్రమాదంలో మరణించాడు. ఆయన తల్లిదండ్రులు, భార్య ఖమ్మం కోర్టులో భీమా కంపెనీపై కోటి రూపాయలకు కేసు దాఖలు చేశారు. ఇట్టి కేసును జాతీయ లోక్ అదాలత్ లో రాజీకి జిల్లా ప్రధాన న్యాయమూర్తి ప్రతిపాదించారు. ఇరు పక్షాల వారిని పిలిపించి భీమా కంపెనీ వారితో రాజీకి మార్గం కల్పించి కక్షిదారులకు కోటిరూపాయల పరిహారం రాజీ మార్గం ద్వారా అవార్డు జారీ చేశారు. రోడ్డు ప్రమాదం కేసులో ఇంత పెద్ద మొత్తంలో పరిహారం లోక్ అదాలతో లబించడం తెలంగాణాలోనే ఇది ప్రథమం అని భీమా కంపెని న్యాయవాది తెలిపారు.న్యాయసేవాధికార సంస్థ కార్యదర్శి, సీనియర్ సివిల్ జడ్జి మహ్మద్ అబ్దుల్ జావేద్ పాషా మాట్లాడతూ గత సంవత్సరం జాతీయ లోక్ అదాలత్లో మొత్తం 62,587 కేసులు పరిష్కారం అవగా ఇందులో 574 సివిల్ కేసులున్నాయన్నారు.బార్ అసోసియోషన్ అధ్యక్షుడు గొల్లపూడి రామారావు మాట్లాడుతూ బ్యాంకు మరియు ఇతర ఆర్థిక సంస్థలు కక్షిదారులు పట్ల ఉదారంగా వ్యవహరించాలన్నారు. కార్యక్రమంలో న్యాయమూర్తులు ఆర్. డేనీరూథ్, ఎన్.అమరావతి, కె.ఆశారాణి, పి.మౌనిక, ఎన్.శాంతిసోని, ఆర్. శాంతిలత, న్యూ ఇండియా ఇన్సూరెన్స్ కంపెనీ అధికారిణి రేణుక రాజ్ కుమార్, యూనియన్ బ్యాంకు డివిజనల్ మేనేజర్, న్యాయవాదులు, కక్షిదారులు తదితరులు పాల్గొన్నారు. జిల్లా కోర్టు సముదాయంలో నిర్వహించిన జాతీయ లోక్ అదాలత్ లో జిల్లా ప్రధాన న్యాయమూర్తి చొరవతో 2019 మేనెలలో జరిగిన రోడ్డు ప్రమాదం కేసులో టాటా ప్రాజెక్టు లిమిటెడ్ కంపెనీలో డిప్యూటీ మేనేజర్ గా విధులు నిర్వహిస్తున్న గంగుల త్రినాధ్ రోడ్డు ప్రమాదంలో మరణించాడు. ఆయన తల్లిదండ్రులు, భార్య ఖమ్మం కోర్టులో భీమా కంపెనీపై కోటి రూపాయలకు కేసు దాఖలు చేశారు. ఇట్టి కేసును జాతీయ లోక్ అదాలత్ లో రాజీకి జిల్లా ప్రధాన న్యాయమూర్తి ప్రతిపాదించారు. ఇరు పక్షాల వారిని పిలిపించి భీమా కంపెనీ వారితో రాజీకి మార్గం కల్పించి కక్షిదారులకు కోటిరూపాయల పరిహారం రాజీ మార్గం ద్వారా అవార్డు జారీ చేశారు. రోడ్డు ప్రమాదం కేసులో ఇంత పెద్ద మొత్తంలో పరిహారం లోక్ అదాలతో లబించడం తెలంగాణాలోనే ఇది ప్రథమం అని భీమా కంపెని న్యాయవాది తెలిపారు.

## ముగిసిన ఫ్రెండ్స్ క్రికెట్ టోర్నమెంట్ పోటీలు

- విజేతలకు బహుమతులు ప్రదానం చేసిన కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి



కరీంనగర్, ఫిబ్రవరి 11, (మనం న్యూస్): గత ఐదు రోజులపాటు సయ్యద్ ఖాజా నాయాబ్, సయ్యద్ ముకయ్యర్ ఆధ్వర్యంలో నిర్వహించిన టోర్నమెంట్ బొమ్మ కల్ లారీ అసోసియేషన్ ఎదురుగా ఉన్న మైదానంలో హోరా హోరీగా తలపడగా శనివారం ఫైనల్ మ్యాచ్ ముగియ్యగా విన్నర్ ,రన్నర్స్ కు నగర కాంగ్రెస్ అధ్యక్షులు కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని బహుమతులు ప్రదానం చేశారు. ఈ సందర్భంగా నరేందర్ రెడ్డి మాట్లాడుతూ క్రీడల వల్ల ఆత్మస్తయిర్యంతో పాటు మానసిక ఉల్లాసం కలుగుతుందన్నారు. రాష్ట్ర స్థాయిలోఆడేందుకు కృషి చేయాలని ఆకాంక్షించారు. పూర్తి సహాయ సహకారాలు అందిస్తామని పేర్కొన్నారు. అనంతరం విన్నర్ టీం సాహిల్, రన్నర్ టీం ముకయ్యర్ కు కప్పులతో పాటు చెక్కులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో గుండాటీ శ్రీనివాస్ రెడ్డి, షేక్ షేహెన్షా,మాసుంఖాన్, నది, కమల్ తది తరులు పాల్గొన్నారు.

## పోస్ట్ ఆఫీస్‌ను సందర్శించిన వివేకానంద పాఠశాల విద్యార్థులు




సుల్తానాబాద్, ఫిబ్రవరి 11, మనం న్యూస్: సుల్తానాబాద్ పట్టణంలోని పోస్ట్ ఆఫీస్ కేంద్రాన్ని సందర్శించిన వివేకానంద పాఠశాల విద్యార్థులు ఈ సందర్బంగా వివేకానంద పాఠశాల డైరెక్టర్ భూసారపు రవీందర్ మాట్లాడుతూ విద్యార్థులకు ప్రతి దానిపైన అవగాహన ఉండాలనే ఉద్దేశంతోనే పోస్ట్ ఆఫీస్ ను సందర్శించి పోస్ట్ ఆఫీస్ వివిధ సేవలను విద్యార్థులకు వివరించడం జరిగిందని అన్నారు. అనంతరం పోస్ట్ ఆఫీస్ బ్రాంచ్ మేనేజర్ గణేష్ మాట్లాడుతూ భారతదేశ కార్యాలయాన్ని అక్టోబర్ 1854 బ్రిటిష్ ప్రభుత్వం స్థాపించిందని అన్నారు. జాతీయ పొదుప రికవరీ డిపాజిట్ ఖాతా ఈ పథకాలు చిన్న పెద్ద పెట్టుబడిదారులకు అవసరం తీర్చడానికి కార్పోస్ను రూపొందించడానికి సహాయపడుతుంది. నేషనల్ సేవింగ్స్ డిపాజిట్ ఖాతా యాక్టివ్ 1961 లోని సెక్షన్ 80 సి కింద ట్యాక్సీ బెనిఫిట్స్ పొందవచ్చు కిసాన్ వికాస్ 9 సంవత్సరాల 10 నెలల వివదిలో ఒక్కసారి పెట్టుబడి రెట్టింపు చేస్తుందని అన్నారు. సుకన్య యోజన సమృద్ధి ఖాతా బాలికల ఆర్థిక పురోభివృద్ధి తల్లిదండ్రుల ఆడపిల్లల భవిష్యత్తు విద్య,వివాహ ఖర్చులకు మూలధనాన్ని నిర్మించడానికి వీలు కల్పిస్తుందని విద్యార్థులకు వివిధ సేవలపైన అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ మధుసూదన్‌రెడ్డి,ఉపాధ్యాయులు రజిని,పోస్ట్ ఆఫీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## కేంద్ర ప్రభుత్వం ఇస్తున్న నిధులతోనే అభివద్ధి కార్యక్రమాలు

- బీజేపీతోనే అవినీతి రహిత పాలన




సైదాపూర్, ఫిబ్రవరి 11 (మనం న్యూస్): గ్రామపంచాయతీలు స్థానిక సంస్థలు కేవలం కేంద్ర ప్రభుత్వం ఇస్తున్న నిధులతోనే అభివద్ధి కార్యక్రమాలు కొనసాగుతున్నాయని బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కోమటి రెడ్డి రాంగోపాల్ రెడ్డి అన్నారు.బిజెపిరాష్ట్ర శాఖ శక్తి కేంద్రం ఇంచార్జ్ తోకల సత్యనారాయణ ఆధ్వర్యంలో నిర్వహించిన ప్రజా గోస బిజెపిభరోసా కార్నర్ సమావేశానికి ముఖ్యఅతిథిగా కోమటిరెడ్డి రాంగోపాల్ రెడ్డి బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, రాష్ట్ర నాయకులు బొమ్మ శ్రీరామ్ చక్రవర్తి లు పాల్గొన్నారు. ఈ సందర్భంగావారు మాట్లాడుతూ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ప్రజల కోసం 18 గంటల శ్రమిస్తున్నారని బిజెపి రెండో సారి అధికారంలోకి వచ్చిన తర్వాత భారతదేశానికి మచ్చలేని అవినీతి రహిత పాలన అందిస్తున్నారని అన్నారు. గ్రామపంచాయతీలు స్థానిక సంస్థలు కేవలం కేంద్ర ప్రభుత్వం ఇస్తున్న నిధులతోనే అభివృద్ధి కార్యక్రమాలు కొనసాగు తున్నాయన్నారు. గ్రామాల్లో ఎల్ఈడి లైట్లు, సీసీ రోడ్లు, రైతు నివేదికలు, వైకుంతధామాలు కేంద్రం నిధుల పుణ్యమేనన్నారు. తొమ్మిదేళ్లుగా తెలంగాణ రాష్ట్రంలో బిఆర్ఎస్ ప్రభుత్వం అవినీతి కుటుంబ పాలన సాగు తుందన్నారు. రాష్ట్ర అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం కోట్లాది రూపాయల నిధులుస్తున్నప్పటికీ ఏమి ఇవ్వడం లేదని ప్రజల్లో విషం నింపే ప్రయత్నం చేస్తుందన్నారు. సీఎం కేసీఆర్ నిరుద్యోగ భృతి వాగ్దానం చేసి యువతకు అన్యాయం చేస్తున్నారని,317 జీవో తెచ్చి ఉద్యోగ ఉపాధ్యాయ కుటుంబాలను చిన్నభిన్నం చేస్తున్నారని తెలిపారు.ఆయుష్మాన్ భారత్ పథకం పేద ప్రజలకు అందకుండా చేస్తున్నారని ధవజమెత్తారు.ఈ కార్య క్రమంలో బిజెపి బీజేపీ మండల అధ్యక్షులు కందుల శ్రీనివాస్ రెడ్డి, మం డల కో ఆర్డినేటర్ కూనమళ్ళ మొండయ్య, ఎంపీటీసీ లు జంపాల సంతోష్, జెల్ల మల్లేష్, ప్రధాన కార్యదర్శి గాజుల రమేష్, మండల ఉపాధ్యక్షులు మునిగంటి సంతోష్, నవీన్ రెడ్డి మోర్చాల అధ్యక్షులు, సందుపట్ల రవీందర్ రెడ్డి, నెల్లి శ్రీనివాస్, మాడెపు రాహుల్, వెనగంటి రాజు,బూత్ అధ్యక్షులు వంగ సాగర్,రాజు నిర్ల సతీష్,కార్యకర్తలు పాల్గొన్నారు.

## బండి సంజయ్ ఒక అజ్ఞాని

- తెలంగాణ చౌక్ దగ్గర క్షమాపణ చెప్పాలి
- బీఆర్ఎస్ జిల్లా అద్యక్షుడు జివి రామకష్ణారావు

కరీంనగర్, ఫిబ్రవరి 11, (మనం న్యూస్): బండి సంజయ్ ఒక అజ్ఞాని,ఆయన జ్ఞానం పెంచుకోవాలని బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు జివి రామకష్ణారావు మండిపడ్డారు. బిజెపి ఎంపీ బండి సంజయ్ హైదరాబాద్ లో నూతనంగా నిర్మిస్తున్న తెలంగాణ సెక్రటేరియట్ పైచిహ్నాలతో నిర్మిసున్నందుకు సెక్రటేరియట్ ని కూల్చేస్తా అనడాన్ని తీవ్రంగా ఖండించారు. ఈ సందర్భంగా శనివారంనగరంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన బండి సంజయ్ మాటల ధోరణితో కరీంనగర్ ప్రజలు సిగ్గుపడుతున్నారని తెలిపారు.కరీంనగర్ లోని తెలంగాణ చౌకు దగ్గరకు వచ్చి క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశం లో జిల్లా గ్రంధాలయ చైర్మన్ పొన్నం అనిల్ గౌడ్, మానకొండూర్ జెడ్పిటిసి తాళ్లపల్లి శేఖర్ గౌడ్, సుడా సభ్యులు చీటీ రాజేందర్ రావు, తోట మధు, బీఆర్ఎస్ నగర ప్రధాన కార్యదర్శి గడ్డం ప్రశాంత్ రెడ్డి, బీఆర్ఎస్ నాయకులు కంది విజేందర్ రెడ్డి, చంద్రశేఖర్ , ఇతర నాయకులు ఉన్నారు.

# ఇంజక్షన్ వికటించి యువకుడు మృతి

- మృతుడి బంధువుల ఆందోళన
- వైద్యుని ఇంటిని సీజ్ చేయించిన జిల్లా వైద్యాధికారి



కోనరావుపేట ఫిబ్రవరి 11(మనం న్యూస్): ఇంజక్షన్ వికటించి యువకుడు మృతి చెందిన ఘటన రాజన్న సిరిసిల్ల జిల్లా కోనరావుపేట మండలం కొండాపూర్ గ్రామ హనుమాన్ తండాలో శనివారం చోటుచేసుకుంది. మృతుని బంధువుల కథనం ప్రకారం.. హనుమాన్ తండాకు చెందిన లకావత్ తిరుపతి (28)కి ఉదయం కడుపు నొప్పి రావడంతో, నిమ్మపల్లి గ్రామానికి చెందిన ఆర్ఎంపి వైద్యుడు చేపూరి ప్రసాద్ వద్దకు వెళ్లారు. యువకున్ని పరిశీలించిన సదరు వైద్యు డు ఇంజక్షన్ ఇచ్చిన కొద్ది సేపటికే తిరుపతి కుప్పకూలి పోయాడు. ఇది గమనించిన ప్రసాద్ యువకున్ని సిరిసిల్లలోని ఆస్పత్రికి ప్రైవేటు వాహనంలో తరలిస్తుండగా మార్గమధ్యంలోనే మృతి చెందాడు. దీంతో తిరుపతి మృతికి కారణమైన వైద్యునిపై చర్యలు చేపట్టడంతో పాటు నష్టపరిహారం అందించాలని కోరుతూ మృతుని బంధువులు సిరిసిల్ల ప్రధాన రహ దారిపై రాస్తారోకో నిర్వహించారు. ఘటన స్థలా నికి చేరుకున్న పోలీసులు వారికి సర్ది చెప్పి ఆందోళనను విరమింపజేసి పోస్ట్ మార్టం నిమిత్తం మృతదేహాన్ని ఏరియా ఆసుపత్రికి తరలించారు.

వైద్యుని ఇల్లు సీజ్ :

ఇంజక్షన్ వికటించి యువకుడు మృతి చెందిన సంఘటన తెలుసుకున్న జిల్లా వైద్యాధికారి సుమన్ మోహన్ రావు కోనరావుపేట మండలం నిమ్మపల్లి గ్రామంలోని చేపూరి ప్రసాద్ ఇంటిని సిబ్బందితో కలిసి వెళ్లి వెళ్లి సీజ్ చేశారు. ఈ సందర్భంగా ఆయన వెంట మండల వైద్యాధికారి వేణుమాధవ్, హెల్త్ సూపర్‌వైజర్, ఏఎన్ఎంలు, ఆశ వర్కర్లు, గ్రామపంచాయతీ సిబ్బంది ఉన్నారు.

## అవినీతి ప్రభుత్వాన్ని తరిమికొడదాం

- జిల్లా బీజేపీ ప్రధాన కార్యదర్శి కళ్లెం వాసుదేవ రెడ్డి



తిమ్మాపూర్, ఫిబ్రవరి 11 (మనం న్యూస్)తెలంగాణ రాష్ట్రంలో అవినీతికి పాల్పడుతున్న బిఆర్ఎస్ ప్రభుత్వాన్ని తరిమికొట్టాలని బిజెపి కరీంనగర్ జిల్లా ప్రధాన కార్యదర్శి కళ్లెం వాసుదేవా రెడ్డి అన్నారు. శనివారం ప్రజా గోస బిజెపి భరోసా కార్యక్రమంలో భాగంగా కరీంనగర్ జిల్లా తిమ్మాపూర్ మండల కేంద్రంలో మండల శాఖ ఆధ్వర్యంలో కార్నర్ మీటింగ్ నిర్వహించారు. బిజెపి సిద్ధాంత కర్త దీన్ దయాల్ ఉపాధ్యాయ వర్ధంతి సందర్బంగా ఆయన చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళుల ర్పించారు. అనంతరం ముఖ్య అతిథిగా హాజరైన కళ్లెం వాసుదేవారెడ్డి మాట్లాడుతూ బిఆర్ఎస్ పార్టీ చేస్తున్న కార్యక్రమాలతో రాష్ట్రం అప్పుల పాలవుతున్నదని అన్నారు. ప్రజా వ్యతిరేక విధానాలు అవలం బిస్తూ, కల్వకుంట్ల కుటుంబ సంక్షేమే లక్ష్యంగా పెట్టుకున్న బిఆర్ఎస్ ను గద్దెదించేందుకు ప్రతీ కార్యకర్త పనిచేయాలని పేర్కొన్నారు. అనుక్షణం ప్రజాహితం కోసం ఆలోచన చేసే బిజెపి ని ప్రజలు ఆదరించాలని అన్నారు. తెలంగాణ ఆకాంక్షలు, ఆశయాల కోసం కొట్లాడి సాధించుకున్న తెలంగాణ రాష్ట్రం కెసిఆర్ కుటుంబ కబంధహస్తాల్లో బందీ అయిందన్నారు. కెసిఆర్ రాచరిక నియంతృత్వ పోకడలతో తెలంగాణ సమాజం దిక్కుతోచని స్థితిలో ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. బిజెపి రాష్ట్ర అధ్య క్షుడు బండి సంజయ్ కుమార్ నేతృత్వంలో బిఆర్ఎస్ ప్రభుత్వ విధానాలపై భారతీయ జనతా పార్టీ అలుపెరుగని పోరాటం చేస్తుందన్నారు. ప్రజా సంక్షేమం అభివృద్ధిని మరిచి, ఉద్యోగ వ్యతిరేక విధానాలను కేసీఆర్ ప్రభుత్వం అవలంబిస్తుందని, ఆయా వర్గాలు తమ బాధను చెప్పుకోలేని స్థితిని తెలంగాణలో కల్పించారని, ప్రశ్నించే వారిని పోలీసులతో అణచి వేసే కార్యక్రమాన్ని కేసిఆర్ చేపడుతున్నారని ఆరోపించారు. దేశ హితం కోసం అనుక్షణం ఆలోచన చేసి, విశ్వంలోనే దేశాన్ని ప్రథమ స్థానంలో నిల్పాలనే కృతనిచ్చేయంతో కేంద్రంలోని బిజెపి మోడీ ప్రభుత్వం అహర్నిశలు కృషి చేస్తుం దన్నారు. ఆ దిశగానే సాహసోపేత చారిత్రక నిర్ణయాలతో ముందుకు దూసుకుపోతూ విజయాలు సాధిస్తుందన్నారు. అందుకే ప్రపంచ దేశాలన్నీ భారతదేశం వైపు చూస్తున్నాయని అన్నారు. బిజెపి రాష్ట్ర నాయకులు వొరేం జయచందర్ మాట్లాడు తూ మానకొండూరు ఎమ్మెల్యే రసమయి బాలకిషన్ తిమ్మాపూర్ మండల అభివృద్ధి కోసం చేసింది ఏమీ లేదన్నారు. రెండు పర్యాయలు ఎమ్మెల్యేగా గెలుపొంది తిమ్మాపూర్ మండల కేంద్రంలో నివాస ముండే ఎమ్మెల్యేకు ఇక్కడి ప్రాంత సమస్యలు కనబడకపోవడం సిగ్గుచేటు అన్నారు. అలాగే నేదునూరు పవర్ ప్లాంట్ కోసం సేకరించిన వందల ఎకరాల భూమి నిరుపయోగంగా మారిందని, ప్రాజెక్ట్ మొదలుపెట్టే ఆలోచన ప్రభుత్వానికి లేనందున భూ నిర్వాసితులకు తిరిగి భూమి అప్పగించాలని ఆయన డిమాండ్ చేశారు. ఎమ్మెల్యే రసమయి బాలకిషన్ కు చిత్తశుద్ధి ఉంటే తిమ్మాపూర్ మండల కేంద్ర అభివృద్ధి పై దృష్టి సారించాలని అన్నారు. రాబోయే రోజుల్లో తెలంగాణలో డబల్ ఇంజన్ సర్కార్ రానుందని ఆశాభావం వ్యక్తం చేశారు. బిజెపి బూత్ కమిటీ, శక్తి కేంద్ర ఇన్చార్జులు క్షేత్రస్థాయిలో పార్టీని బలో పేతంచేయడానికి తగిన కార్యాచరణతో ముందుకు కొనసాగాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు సుగుర్తి జగదీశ్వరాచారి, జిల్లా అధికార ప్రతినిధి బొంతల కళ్యాణ్ చంద్ర, నియోజకవర్గ కన్వీనర్ ముత్యాల జగన్ రెడ్డి, జిల్లా కార్యవర్గ సభ్యులు మల్లయ్య, బూట్ల శ్రీనివాస్, మావురపు సంపత్, మండల ప్రధాన కార్యదర్శి కిన్నెర అనిల్, బూత్ కమిటీ అధ్యక్షులు వేల్పుల రవీందర్ యాదవ్, పబ్బ తిరుపతి, మామిడి రాజు, మాదన మహేష్ చంద్ర, తదితరులు పాల్గొన్నారు.

## ప్రమాదవశాత్తు తాటిచెట్టుపై నుంచి పడిన గీత కార్మికుడు...

- ప్రభుత్వం ఆర్థికంగా ఆదుకోవాలని బాధిత కుటుంబ సభ్యుల విన్నపం



చిగురుమామిడి, ఫిబ్రవరి 11, (మనం న్యూస్) : చిగురుమామిడి మండలం సుందరగిరి గ్రామానికి చెందిన కక్కెర్ల రాజారాం(35) అనే గీతా కార్మికుడు శనివారం వృత్తిలో భాగంగా తాటి చెట్టు ఎక్కి కల్లు దింపేందుకు వెళ్లగా ప్రమాదవశాత్తు తాటి చెట్టు పై నుంచి కిందపడి పోయాడు. గమనించిన తోటి గీత కార్మికులు హుటాహుటిన 108 అంబులెన్స్‌లో హస్పిటల్‌కు తరలించారు. కాగా బాధితుడిని ప్రభుత్వం ఆర్థికంగా ఆదుకోవాలని గౌడ సంఘం నాయకులు కోరారు.

## గెలుపోటములను క్రీడకారులు సమానంగా స్వీకరించాలి




చిగురుమామిడి, ఫిబ్రవరి 11,(మనం న్యూస్) : గెలుపోటములను క్రీడకారులు సమానంగా స్వీకరించాలని హమ్ స్వచ్చంద సంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు ధనపురి సాగర్ అన్నారు. శనివారం మండలంలోని కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాలలో ధనపురి బాలరాజు వర్ధంతిని పురస్కరించుకొని క్రీడ పోటీలను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రీడల ద్వారా మానసిక, శారీరక ఉల్లాసం కలుగుతుందని తెలిపారు. క్రీడల్లో గెలుపు, ఓటములు ముఖ్యం కాదని, ప్రతి రోజు విద్యార్థులు క్రీడలు ఆడాలన్నారు. క్రీడల్లో ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు బహుమతులను ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో సంస్థ సభ్యులు ధనపురి సత్యమ్మ, స్వర్ణలత, శ్రీముఖి, పెసరి కుమార్, మాధవి, ఎస్‌వో రజిత, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## బీఆర్ఎస్ కేంద్రంలో అధికారంలోకి రావాలని మెనారిటీ నాయకుల ప్రత్యేక ప్రార్థనలు



కరీంనగర్ టౌన్, ఫిబ్రవరి 11, (మనం న్యూస్): బిఆర్ఎస్ పార్టీ దేశంలో అధికారంలోకి వచ్చి కెసిఆర్ ప్రధాని కావాలని, కరీంనగర్ ఎంపిగా బి.వినోద్‌కుమార్, ఎమ్మెల్యేగా గంగుల కమలాకర్ నాల్గవ సారి ఘన విజయం సాధించాలని కోరుతూ ఆ పార్టీ మైనారిటీ నాయకులు షేక్ యూసుఫ్ ఆధ్వర్యంలో శనివారం అజ్మీర్ షరీఫ్ దర్గాలో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. ఈ సందర్భంగా చాదర్ సమర్పించి బిఆర్ఎస్ పార్టీ పేరిట ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## నేడు విద్యుత్ అంతరాయం

- పెద్దపల్లి ఏడీ సత్యనారాయణ

పెద్దపల్లి, ఫిబ్రవరి 11, (మనం ప్రతినిధి): రంగంపల్లి సబ్‌స్టేషన్ పరిధిలోని 33/11కేవీ సబ్ స్టేషన్ మరమ్మత్తుల కారణంగా రంగంపల్లి, భూంనగర్, కూనారంరోడ్డు, చీకురాయిరోడ్, మెయిన్‌రోడ్, కమాన్‌రోడ్,సుభాష్‌నగర్, పోలీస్ స్టేషన్ రోడ్, గవర్నమెంట్ ఆసుపత్రి ఏరియా, ఉదయ్‌నగర్, నిట్టూరు, నిమ్మణపల్లి, పెద్దకల్వల, పెద్దబొంకూర్‌లలో ఆదివారం ఉదయం 9గంటల నుండి మధ్యాహ్నం 11గంటల వరకు విద్యుత్ సరఫరాలో అంతరాయం కలుగునని సహాయక డివిజనల్ ఇంజనీర్ ఎం సత్యనారాయణ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈవిద్యుత్ అంతరాయానికి వినియోగదారులు సహకరించాలని ఆయన కోరారు.

## రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన అనిల్ పాడె మోసిన అడ్లూరి



ధర్మపురి, ఫిబ్రవరి 11, మనం న్యూస్: గత నాలుగు రోజుల క్రితం రోడ్డు ప్రమాదానికి గురై ఆసుపత్రిలో చికిత్స మృతి చెందిన అనిల్ మృతదేహాన్ని శనివారం రోజున అంత్యక్రియులు నిర్వహించారు.జగిత్యాల జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అడ్లూరి లక్ష్మణ్‌కుమార్ శనివారం రోజున అనిల్ పార్థివదేహానికి పూలమాలవేసి నివాళులర్పించారు.

**రోడ్డు కాంట్రాక్టర్ నిర్లక్ష్యం కారణంగానే మృతి**

ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి అనిల్ కుటుంబ సభ్యులను శనివారం రోజున పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. అనంతరం వారు మాట్లాడుతూ రోడ్డు కాంట్రాక్టర్ నిర్లక్ష్యం కారణంగానే ప్రమాదం జరిగిందని కాంట్రాక్టర్ పైన చట్టబరమైన చర్యలు తీసుకోవాలని వారి డిమాండ్ చేశారు. అనిల్ కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని వారు సూచించారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు దినేష్,మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు మొగిలి,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## మార్చి 4న జిల్లాకేంద్రంలోమాన్యవార్ కాన్షీరాం విగ్రహావిష్కరణ

పెద్దపల్లి, ఫిబ్రవరి 11, (మనం ప్రతినిధి): పెద్దపల్లి జిల్లా కేంద్రంలోని జెండా కూడలిలో 8వ వార్డు కౌన్సిలర్ బొంకూరి భాగ్య లక్ష్మీ-సురేందర్ (సన్ని) ఆధ్వర్యంలో నిర్మించిన మాన్యవర్ కాన్షిరాం నిలువెత్తు విగ్రహాన్ని మార్చి 4వ తేదీన తెలంగాణ ప్రజా సంఘాల జేఏసీ, తెలంగాణ అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో కాన్షిరాం గారి సోదరి కాన్షీరాం ఫౌండేషన్ చైర్మన్ (జన్మస్థల్) స్వరన్ కౌర్ చేతుల మీదుగా ఆవిష్కరించనున్నారని సురేందర్ తెలిపారు. ఈకార్యక్రమానికి సంబంధించిన వాల్ పోస్టర్లను పంజాబ్‌లోని కాన్సిరాం జన్మ స్థలం నందు సోదరి స్వరన్ కౌర్ చేతుల మీదుగా శనివారం ఆవిష్కరించారు. పెద్దపల్లి జిల్లా కేంద్రంలో మార్చి 4న కాన్షిరాం విగ్రహ ఆవిష్కరణ మహోత్సవానికి వస్తున్న తరుణంలో కాన్షిరాం అభిమానులందరూ పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని రవీందర్ సింగ్ అన్నారు. అనంతరం కౌన్సిలర్ భాగ్యలక్ష్మి పంపించిన నూతన వస్త్రాలను తెలంగాణ ప్రజాసంఘాల జేఏసీ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ బొంకూరి సురెందర్ (సన్ని) వారి కుటుంబ సభ్యులకు అందించి వారి ఆశీర్వాదములు పొందారు. ఈ కార్యక్రమంలో బొంకూరి సురేందర్ (సన్ని), సాతూరి అనిల్‌లు ఉన్నారు.

# కరీంనగర్ పెద్దపల్లి

## బీజేపీ స్ట్రీట్ కార్నర్ కరపత్రాల పంపిణీ



కరీంనగర్, ఫిబ్రవరి 11 (మనం న్యూస్): ఈ నెల 14వ తేదీన నగరంలోని 18వ డివిజన్ ప్రాంతంలోని కంటి ఆసుపత్రి వద్ద నిర్వహించనున్న స్ట్రీట్ కార్నర్ సమావేశానికి ప్రజలు పెద్ద ఎత్తున హాజరు కావాలని కోరుతూ బిజెపి 40వ బూత్ అధ్యక్షులు ఆంజనేయులు ఆధ్వర్యంలో శనివారం కరపత్రాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా హాజరైన స్ట్రీట్ కార్నర్ నియోజకవర్గ కో-ఆర్డినేటర్ జాడి బాలరెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలోని బిఆర్ఎస్ ప్రభుత్వం అనుసరిస్తోన్న ప్రజా వ్యతిరేక విధానాలతో పాటు ఇచ్చిన హామీలను అమలుచేయలేని పరిస్థితులను సమావేశం సందర్భంగా చర్చించనున్నట్లు తెలిపారు. అదే విధంగా కేంద్రంలోని నరేంద్ర మోడీ ప్రభుత్వం అమలు చేస్తోన్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమ వివరాలను సమావేశంలో పాల్గొననున్న ముఖ్య అతిథులు వివరిస్తారన్నారు. ఈ కార్యక్రమంలో భీమదేవరపల్లి మండలం ఎర్రబెల్లి ఎంపిటిసి సభ్యులు రాజశేఖర్, బిజెపి జిల్లా అధికార ప్రతినిధి ఎడమ సత్యనారాయణ రెడ్డి, కిసాన్ మోర్చా జిల్లా ఉపాధ్యక్షులు కాల్వ పూర్ణచందర్ రెడ్డి, బూత్ అధ్యక్షులు రవికుమార్, 39వ బూత్ కార్యదర్శి చందు, నాయకులు కొత్తకొండ సంజీవ్ తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ మహాసభలను విజయవంతం చేయాలి

- ఆలిండియా ఫార్వర్డ్ బ్లాక్ రాష్ట్ర ఉపాధ్యక్షులు జోజిరెడ్డి




కరీంనగర్, ఫిబ్రవరి 11, (మనం న్యూస్): ఈ నెల 23 నుండి 26 వరకు హైదరాబాద్‌లో జరగనున్న ఆలిండియా ఫార్వర్డ్ బ్లాక్ పార్టీ జాతీయ మహాసభలను విజయ వంతం చేయాలని ఆ పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులు అంబటి జోజిరెడ్డి పిలుపునిచ్చారు. శనివారం కరీంనగర్‌లోని పార్టీ ఉత్తర తెలంగాణ కార్యాలయంలో జాతీయ మహాసభల పోస్టర్‌ను ఆవిష్కరించారు. అనంతరం పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యులు గవ్వ వంశీధర్ రెడ్డితో కలిసి ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో జోజిరెడ్డి మాట్లాడుతూ జాతీయ మహాసభలకు దేశ వ్యాప్తంగా 500 మందికి పైగా ప్రతినిధులతో పాటు 25 దేశాల నుంచి ప్రతినిధులు హాజరుకానున్నట్లు తెలిపారు. రానున్న రోజుల్లో ఆలిండియా ఫార్వర్డ్ బ్లాక్ పార్టీ ప్రత్యమ్నాయ శక్తిగా ఎదగనుందని ఆశాభావం వ్యక్తం చేశారు. రాబోయే ఎన్నికల్లో తెలంగాణలోని 119 స్థానాల్లో పార్టీ అభ్యర్థులు పోటీ చేయనున్నట్లు తెలిపారు. తెలంగాణ ప్రభుత్వం ప్రవేశ పెట్టిన బడ్జెట్ కొత్త సీసాలో పాత సారా పోసినట్లు ఉందని పేర్కొన్నారు. కెసిఆర్ తొమ్మిదేళ్ళ పాలన లో ప్రజలకు చేసిందేమీ లేదన్నారు. కొత్త బడ్జెట్ కెసిఆర్ కుటుంబం కోసం తయారుచేసినట్లుగా ఉందని ఆయన ఆరోపించారు. పోడు భూముల వ్యవహారంలో గిరిజనులను అవమానించే విధంగా కెసిఆర్ మాట్లాడడం సిగ్గుచేటని, వెంటనే గిరిజన సమాజానికి ఆయన క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. తెలంగాణాలో జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు ఇస్తామని మళ్ళీ ప్రకటించిన కెసిఆర్ మాటలు నమ్మవద్దన్నారు. తెలంగాణ లో వైశ్య కార్పొరేషన్, రెడ్డి కార్పొరేషన్‌లు ఏర్పాటు చేయాలని జోజిరెడ్డి డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఆలిండియా ఫార్వర్డ్ బ్లాక్ పార్టీ చొప్పదండి కన్వీనర్ పెద్దెల్లి శేఖర్, జిల్లా ఆర్గనైజింగ్ సెక్రటరీ పులిమాటి సంతోష్ కుమార్, టియుసిసి జిల్లా అధ్యక్షులు సత్యరావు, జిల్లా కార్యదర్శి శంకర్ కురువెల్లి, పార్టీ సభ్యులు లింగమూర్తి, కిషన్ బాబు, వినయ్, రమేష్, హరీష్, వాసు, రాజు, విజయ్, బుచ్చిరావు, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## కొత్తపల్లి శివాలయంలో నేటి నుంచి బ్రహ్మోత్సవాలు



కొత్తపల్లి, ఫిబ్రవరి 11, (మనం న్యూస్): కొత్తపల్లి పట్టణంలోని శివాలయం, శ్రీ సీతారామాంజనేయ సహిత సాయినాథ దేవస్థానంలో మహాశివరాత్రి సందర్భంగా ఆదివారం నుంచి బ్రహ్మోత్సవాలు నిర్వహించనున్నారు. ఈ సందర్భంగా ఉత్సవాలను ఘనంగా నిర్వహించేందుకు శనివారం సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో బ్రహ్మోత్సవాల ఆహ్వాన పత్రికను మున్సిపల్ చైర్మన్ రుద్ర రాజు ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ వాసాల రమేష్ , వేముల చంద్ర శేఖర్, స్వర్గం నరసయ్య, బండ గోపాల్ రెడ్డి, గున్నాల రమేష్, కూర జనార్ధన్, సిరిపురం కష్ణంరాజు, నడిమెట్ల దత్తు, సిరిపురం రమేష్, కొప్పుల హరిప్రసాద్, సిరిపురం శ్రీకాంత్, దామోదర్, కట్ల మారుతి, అనసూరి నరేష్, అంకాలపు మొండయ్య తదితరులు పాల్గొన్నారు.

ప్రత్యేక పూజా కార్యక్రమాలుః

బ్రహ్మోత్సవాల సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించేందుకు అన్ని రకాల ఏర్పాట్లు పూర్తి చేశారు. పార్థివ శివలింగం, బాలలింగాలకు 11 రోజుల పాటు రుద్రాభిషేకం నిర్వహించనున్నారు. మహాశివరాత్రి రోజున ఏకాదశ రుద్రాభిషేకం, లింగార్చన, లక్షబిల్వార్చన, అన్న పూజ, అష్టోత్తర శత కలశాభిషేకం, పార్వతి పరమేశ్వరుల కళ్యాణం, అన్నదానం మొదలగు కార్యక్రమాలను ఆలయ ప్రధాన అర్చకులు వాసులమర్రి నాగరాజ్ శర్మ ఆధ్వర్యంలో నిర్వహించనున్నారు.

## హాత్ సే హాత్ జోడో అభియాన్ యాత్రకు విశేష స్పందన




గోదావరిఖని, ఫిబ్రవరి 11, (మనం న్యూస్): రామగుండం నియోజకవర్గంలో హాథ్ సే హాథ్ జోడో అభియాన్ యాత్రకు ప్రజల నుండి విశేష స్పందన లభిస్తుందని కాంగ్రెస్‌పార్టీ బీసీ సెల్ అధ్యక్షులు గట్ల రమేష్ తెలిపారు. శనివారం గోదావరిఖని ప్రెస్ భవన్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమవేశంలో ఆయన మాట్లాడుతూ రాహుల్‌గాంధీ చేపట్టిన భారత్ జోడో యాత్ర స్పూర్తితో రామగుండం నియోజకవర్గంలో పెద్దపల్లి జిల్లా కాంగ్రెస్‌పార్టీ అధ్యక్షులు మక్కాన్‌సింగ్ రాజ్ ఠాకూర్ ఆధ్వర్యంలో హాథ్ సే హథ్ జోడో అభియాన్ యాత్ర సాగుతుందని అన్నారు. యాత్రలో భాగంగా ప్రతి గడప గడప తిరుగుతూ టీఆర్ఎస్, బీజేపీ ప్రభుత్వాల వైఫల్యాలను ఎండగడుతూ, కాంగ్రెస్ హాయంలో జరిగిన అభివృద్ధిని ప్రజల్లోకి తీసుకెళుతున్నామని పేర్కోన్నారు. రామగుండం కార్పొరేషన్ పరిధిలో ఎలాంటి అభివృద్ధి జరగడం లేదని, రోడ్లు డ్రైనేజీలు అధ్వాన్నంగా తయారయ్యాయన్నారు. గోదావరిఖని పట్టణంలో వాతవరణ కాలుష్యం, నీటి కాలుష్యంతో ప్రజలు అనారోగ్యానికి గురవుతున్నారని స్థానికంగా ఉన్న ప్రజాప్రతినిథులు పట్టించుకోవడం లేదని ఆరోపించారు. ఈ కార్యక్రమంలో మహమ్మద్ ముస్తఫా,రవి,యాదవ్, పంజా శ్రీనివాస్, యుగందర్, సతీష్,వినోద్, పూసాల శ్రీనివాస్, సత్యప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

## మహబూబ్‌నగర్
### నారాయణపేట-వనపర్తి

## ఆర్థిక సహాయం అందజేసిన తెలంగాణ బీసీ సంఘం సభ్యులు



నాగర్‌కర్నూల్, ఫిబ్రవరి 11, మనం న్యూస్: నాగర్‌కర్నూలు జిల్లా మండల కేంద్రంలోని కుమ్మెర గ్రామంలో ముదిరాజులైన తెలుగు బాలస్వామి ఆయన భార్య మంగమ్మపై అదే గ్రామానికి చెందిన అగ్రకుల రెడ్డి సామాజిక వర్గానికి చెందిన వ్యక్తి దౌర్జన్యంతో దాడి చేశారు. భార్యాభర్తలని దారుణంగా కొట్టిండు బాలసామికి తగులు తల పగులుగా భార్య మంగామకు చేయి విరిగిపోయింది. వారిది నిరుపేద కుటుంబం వారికి నలుగురు పిల్లలు అగ్రవర్ణాల అహంకారంతో దాడి చేయడం జరిగింది. ఈ విషయం తెలుసుకున్న తెలంగాణ బీసీ సంఘం రాష్ట్ర అధ్యక్షులు గోనెల శ్రీనివాస ముదిరాజు తెలంగాణ రాష్ట్ర ముదిరాజ్ సంఘం నాయకులు బండి శ్రీనివాస్ ముదిరాజ్ మరియు ఇతరులు వారి కుటుంబాన్ని పరామర్శించి వారి కుటుంబానికి ఆర్థిక సాయం అందిస్తూ మేమున్నామన్న ధైర్యాన్ని వారికి నింపారు ఇకమీదట ఏదైనా సహాయ సహకారాలు అందించడ నీకి వారికి మనోధైర్యాన్ని ఇచ్చారు ఎల్లవేళలా ముదిరాజులపై దాడి జరిగిన రాష్ట్రవ్యాప్తంగా జిల్లా వ్యాప్తంగా మేము స్పందిస్తామంటూ వాళ్లకు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు గోరంట్ల శ్రీనివాస్, ముదిరాజ్ తెలంగాణ ముదిరాజ్ సంఘం రాష్ట్ర నాయకులు బండి శ్రీనివాస్, ముదిరాజ్ మరియు పాల్గొన్నారు.

### 5వ జాతీయ అథ్లెటిక్స్ పోటీల్లో బంగారు పథకాలు
### అభినందించిన డీఈవో గోవిందరాజులు

నాగర్‌కర్నూల్, ఫిబ్రవరి 11, మనం న్యూస్: 5వ జాతీయ అథెల్ స్టిక్ పోటీల్లో 3 బంగారు 3 వెండి పతకాలను సాధించిన బొమ్మనపల్లి ప్రాథమిక పాఠశాల ఎల్ పి ఉపాధ్యాయుడు లక్ష్మణ్‌ను డీఈఓ గోవిందరాజులు అభినందించారు. ఈ నెల 2వ తేదీ నుంచి 5వ తేదీ వరకు హైదరాబాద్ గచ్చిబౌలిలో జరిగిన 5వ జాతీయ ఉద్యోగస్తుల అథ్లెటిక్స్ పోటీల్లో పాల్గొన్న లక్ష్మణ్ లాంగ్ జంపు, ట్రిబుల్ జంప్, 100 మీటర్ల హడిల్, 400 మీటర్ల హడిల్, జావలిన్ త్రో పోటీల్లో మూడు బంగారు మరియు వెండి పతకాలు సాధించిన ఉపాధ్యాయుడు లక్ష్మన్ను శుక్రవారం నాగర్ కర్నూల్ డిఈఓ కార్యాలయంలో డిఈఓ గోవిందరాజులు అభినందించారు. హర్యానాలో జరిగే అతలిటిస్ పోటీలకు ఎంపికైన సందర్భంగా డిఈఓ ప్రత్యేకంగా అభినందించారు. జాతీయస్థాయి పోటీల్లో సత్తా చాటి జిల్లాకు మంచి పేరు తీసుకురావాలని కోరారు. గ్రామీణ ప్రాంత విద్యార్థులకు ఆటల పట్ల అభిరుచిని కల్పించి, క్రీడల్లో పాల్గొనేలా ప్రోత్సహించాలని ఈ సందర్భంగా ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో అచ్చంపేట మండల విద్యాధికారి రామారావు, ఉపాధ్యాయులు బిచ్చ నాయక్ శంకర్, గోపాల్ సింగ్, తిరుపతయ్య తదితరులు పాల్గొన్నారు.

### జర్నలిస్టుల సమస్యలపై ఢిల్లీలో ఐక్య ఉద్యమం చేద్దాం
### - ఐఎఫ్‌డబ్ల్యూజే జాతీయ కార్యదర్శి పి.ఆనందం సూచన

మహబూబ్‌నగర్, ఫిబ్రవరి 11, మనం న్యూస్: జర్నలిస్టులు ఎదుర్కొంటున్న సమస్యలన పరిష్కారం కోసం జాతీయ స్థాయిలో అన్ని సంఘాలను ఢిల్లీలోని జంతర్ మంతర్లో ధర్నా చేద్దామని ఐ ఎఫ్ డబ్ల్యూ జె పులి పలుకుల ఆనందం సూచించారు. రాయపూర్‌లో జరుగుతున్న సమావేశంల ఆయన మాట్లాడుతూ కేంద్రంలో జర్నలిస్టులకు రైల్వేలో రాయితీ పాసులు ఇవ్వడం లేదని, అలాగే టోల్ గేట్ల వద్ద జర్నలిస్టుల వాహనాలకు ఉచితంగా ప్రయాణించే అవకాశం ఇవ్వాలని, అలాగే ఇండ్ల స్థలాలు పలు సమస్యలపై తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ ఉద్యమం చేయడానికి సిద్ధంగా ఉన్నామని అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో కూడా రాష్ట్ర ముఖ్యమంత్రి డబుల్బెడ్ రూమ్ ఇండ్లు ఇస్తామని మాట ఇచ్చిన అది పూర్తిగా అమలు కావడం లేదని అన్నారు. అందుకే జాతీయ స్థాయిలో ఐక్య ఉద్యమం చేయాల్సిన అవసరం ఉందని ఆయన సూచించారు. అలాగే జాతీయ కౌన్సిల్ సమావేశాలు తెలంగాణలోని శ్రీశైలంలో నిర్వహించడానికి సిద్ధంగా ఉన్నామని చెప్పారు.

### వాల్మీకి బోయల ఎస్టీ డిమాండ్ అసెంబ్లీలో
### తీర్మానం చేసినందుకు హర్షం వ్యక్తం చేసిన పెబ్బేరు వాల్మీకులు

పెబ్బేరు, ఫిబ్రవరి 11, మనం న్యూస్: తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం గతంలో వాల్మీకి బోయలను ఎస్టీ జాబితాలో చేర్చుటకు తెలంగాణ అసెంబ్లీలో తీర్మానం చేసి కేంద్రానికి పంపగా, అది కేంద్రానికి అందలేదు అనడంతో మళ్లీ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం వాల్మీకి బోయల న్యాయమైన కోరికను నెరవేర్చే దిశగా మరోమారు నిన్న సీఎం కేసీఆర్ వాల్మీకి బోయలతో పాటు, దాని ఉప కులాలను ఎస్టీ జాబితాలో చేర్చుటకు తీర్మానాన్ని ప్రవేశపెట్టగా, శాసనసభ ఏకగ్రీవంగా ఆమోదం తెలిపారు. దీనికి ఉద్యమపంథా ఎత్తుకున్న వాల్మీకి బోయలు సంతోషం వ్యక్తం చేస్తూ ఈ రోజు పెబ్బేరు సుభాష్ చౌరస్తాలో ముఖ్యమంత్రి సీఎం కేసీఆర్‌కి, వ్యవసాయ శాఖ మంత్రి సింగిరెడ్డి రెడ్డికి పెబ్బేరు మండల వాల్మీకి ఐక్య కార్యాచరణ కమిటీ ఆధ్వర్యంలో పాలాభిషేకం చేయడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో ఐక్య కార్యాచరణ కమిటీ సభ్యులు హరిశంకర్ నాయుడు, మునీశ్వర్ నాయుడు, బలరాం,వీరస్వామి, వెంకటయ్య, కుమారస్వామి నాయుడు, గోవర్ధన్, కృష్ణ, ఎంకే మూర్తి, తిరుపతి, శివ, శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

### అంబేద్కర్‌ను అవమానించిన అమర ప్రసాద్ దేశద్రోహి
### - ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ ఫోరం రాష్ట్ర అధ్యక్షుడు జెట్టి ధర్మరాజు

నాగర్‌కర్నూల్, ఫిబ్రవరి 11, మనం న్యూస్: నాగర్‌కర్నూల్ జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహం ముందు ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ ఫోరం మరియు కెవిపిఎస్ తెలంగాణ దండోరా, మాల మానాడు. మహిళా సంఘాలు దళిత సంఘాలు ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ ఫోరం రాష్ట్ర అధ్యక్షులు జెట్టి ధర్మరాజు పాల్గొని అంబేద్కర్ కు పూలమాలవేసి మాట్లాడాడు. మానవ హక్కుల మహానేత రాజ్యాంగం పితామహుడు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్‌ను ఆరో నేను బతికే ఉండుంటే అంబేద్కర్ను చంపేవాని ఒక అజ్ఞాని అయినా అమర ప్రసాద్ సోషల్ మీడియాలో చెప్పడం కోట్లాది దళిత బహుజనుల హిందు వుల దేశ ప్రజలను అవమానించడమే కాక అఘోరపరిచి కించపరచడం గా మాట్లాడడం ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ పురం రాష్ట్ర అధ్యక్షులు జెట్టి ధర్మరాజు గారు తీవ్రంగా ఖండించారు అమర్ ప్రసాద్ ను అరెస్టు చేసి ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసుతో పాటు పీడీ యాక్ట్ కింద దేశద్రోహులుగా ప్రకటించాలని డిమాండ్ చేశారు ఈ సంఘటన కులాలకు పార్టీలకు మతాలకు సంఘాలకు అతీతంగా వ్యతిరేకించాలని పిలుపునిచ్చారు ఇలాంటి సంఘటనలు వృతం రుణావృతం కాకుండా చర్యలు తీసుకోవాలని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలను డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కెవిపిఎస్ జిల్లా అధ్యక్షులు అంతటి కాశన్న తెలంగాణ దండోరా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మహిళా సంఘం నాయకురాలు రేణుక లక్ష్మి . బాలమణి. ప్రభాకర్ బీసీ సంఘం నాయకుడు వెంకటయ్య, ఎంఆర్పిఎస్ నాగరాజు మాల మహానాడు నాయకుడు ప్రభాకర్, హమలి సంఘం లీడర్ రవి, అన్ని ప్రజా సంఘాలు దళిత సంఘాలు పాల్గొన్నాయి పాల్గొన్నారు.

# రాబోయే అసెంబ్లీ ఎన్నికల్లో రావుల పోటీ

### టీడీపీ పట్టణ అధ్యక్షుడు నందిమల్ల అశోక్



వనపర్తి, ఫిబ్రవరి 11, మనం ప్రతినిధి: వనపర్తి అసెంబ్లీ నియోజక వర్గం లో మరోసారి తెలుగుదేశం పార్టీ తరుపున రావుల చంద్రశేఖర్ రెడ్డి పోటీలో ఉంటారని టిడిపి పట్టణ అధ్యక్షుడు నందిమల్ల అశోక్ చెప్పారు. వనపర్తి జిల్లా కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో నందిమల్ల అశోక్, ఏర్పుల రవి యాదవ్, వహీద్, ఖాదర్,డి.బాలరాజు,ఎంబాలు నాయుడు, దస్తగిరి మాట్లాడుతూ అన్ని వర్గాలప్రజలు చేస్తున్న ఒత్తిడిమేరకు రావుల చంద్రశేఖర్ రెడ్డి పోటీ చేయడానికి సుముఖంగా ఉన్నారని చెప్పారు.రావులను ఒప్పించి,పోటీ చేయించేందుకు తెలుగుదేశం పార్టీ రాష్ట్ర నాయకత్వం కృషి చేస్తోందన్నారు. రాజకీయ సమీకరణాలు పూర్తయిన తర్వాత నిర్ణయం ప్రకటిస్తారని తెలిపారు. వనపర్తిలో గెలిచే సత్తా రావులకు ఉందని,ప్రజల ఆశీర్వాదం ఉందన్నారు. ప్రభుత్వం ఎన్నికలలో లబ్దిపొందేందుకు పోడు భూముల రైతులకు ఆశలు కల్పిస్తున్నారని విమర్శించారు. కె.సి.ఆర్ స్వయంగా పర్యటించి పోడు భూముల రైతులకు పట్టాలు ఇస్తామని చెప్పి మాట తప్పి వేల ఎకరాలు గుంజుకొని రైతులను రోడ్డుపై వేశారని తెలిపారు. వనపర్తిలో పోడు భూములపై హక్కుల కోసం పోరాటం చేస్తున్న రైతులపై కేసులు పెట్టారని,కొంతమంది గిరిజనుల భూములు ముందే తమ అనుచరులకు కట్టబెట్టే విధంగా ఒప్పందం చేసుకుని పోడు భూములకు పట్టాలు ఇప్పించే ప్రయత్నం చేస్తున్నారని తెలిపారు. 66లక్షల పోడు భూములు ఉన్నాయని, సాగు చేస్తున్నరైతులకు హక్కు పత్రాలు ఇవ్వాలని తెలుగుదేశం పార్టీ నేతలు డిమాండ్ చేశారు. వాల్మీకి సోదరుల డిమాండ్ ఎస్. టి జాబితాలో చేర్చాలని 2017లో తీర్మానం చేశారని, నేటివరకు కార్యరూపం దాల్చలేదని విమర్శించారు.మరోసారి ఎన్నికల సందర్భంగా తీర్మానం చేసి వాల్మీకుల మద్దతు పొందాలని చేసే కె.సి.ఆర్ ప్రయత్నంలో చిత్తశుద్ధి ఉంటే ఇతర ఎస్. టి కులాలకు రిజర్వేషన్లకు భంగం కలగకుండా వాల్మీకి సోదరులకు చట్టబద్ధత కలిపించాలని డిమాండ్ చేశారు.

# ఉపాధ్యాయ ఎమ్మెల్సీగా పి.మాణిక్ రెడ్డిని గెలిపించండి

### టియస్ యుటిఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు కె.జంగయ్య

నాగర్‌కర్నూల్, ఫిబ్రవరి 11, మనం న్యూస్: మార్చి 13న జరుగబోవు మహబుబ్‌నగర్-రంగారెడ్డి-హైదరాబాద్‌ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల్లో టియస్ యుటిఎఫ్ బలపరుస్తున్న అభ్యర్థి పాపన్నగారి మాణిక్ రెడ్డిని గెలిపించాలని టియస్ యుటిఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు కె.జంగయ్య ఉపాధ్యాయులకు పిలుపునిచ్చారు. శనివారం రోజున జిల్లా కేంద్రంలో ఓ ప్రైవేట్ హాలులో టియస్ యుటిఎఫ్ జిల్లా అధ్యక్షులు ఆర్.కృష్ణ అధ్యక్షతన జిల్లా కమిటీ సమావేశములో ముఖ్య నిర్దేశకులుగా పాల్గొన్న టియస్ యుటిఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు కె.జంగయ్య మాట్లాడుతూ ప్రభుత్వ విద్యారంగ అభివృద్ధి ఉపాధ్యాయుల సంక్షేమం కోసం నిరంతరం పాటుపడుతున్న టియస్ యుటిఎఫ్ పక్షాన పూర్వ రాష్ట్ర ఉపాధ్యక్షులు, వాయిస్ ఆఫ్ తెలంగాణ టీచర్ పత్రిక ప్రధాన సంపాదకులు పి.మాణిక్ రెడ్డి ఎన్నికలో పోటీ చేస్తున్నారని మాణిక్ రెడ్డి 35 సంవత్సరాలుగా ప్రభుత్వ విద్యారంగం ఉపాధ్యాయుల సంక్షేమం కోసం పాటుపడుతున్నారని విద్యావ్యవస్థ పై సంపూర్ణ అవగాహన కలిగిన మాణిక్ రెడ్డి ఎమ్మెల్సీగా ఎన్నికైతే విద్యారంగ సమస్యల పరిష్కారానికై మరింత కృషి చేస్తారని మాజీ ఎమ్మెల్సీ డా.చుక్కా రామయ్య వారసత్వాన్ని కొనసాగిస్తారని పేర్కొన్నారు. టియస్ యుటిఎఫ్ చేసిన ఎన్నో పోరాటాల వలన ఏడేళ్ల తరువాత ప్రభుత్వం ఉపాధ్యాయుల పదోన్నతులకు సిద్ధమవడం అభినందనీయమని ప్రక్రియ సజావుగా పూర్తయేలా అధికారులు కృషి చేయాలని కోరారు. కెజిబివి యుఆర్ఎస్ లలో పనిచేస్తున్న ఎస్వోలు సిఆర్టీలు పిడి సీఆర్టీలకు గౌరవ సుప్రీంకోర్టు తీర్పుకనుగుణంగా సమాన పనికి సమాన వేతనం అమలు చేయాలని వారికి కనీస మూల వేతనం అమలు చేస్తూ ఇటీవల రాష్ట్ర ఆర్థిక మంత్రి ప్రకటించినట్లు కాంట్రాక్టు ఉద్యోగులను ఏప్రిల్‌లో రెగ్యులరైజ్ చేస్తామని ప్రకటించారని కనుక బేషరతుగా కెజిబివి యుఆర్ఎస్ సిబ్బందిని రెగ్యులర్ చేయాలని డిమాండ్ చేశారు. మోడల్ స్కూల్, వివిధ యాజమాన్యాల రెసిడెన్షియల్ పాఠశాలల ఉపాధ్యాయులకు పదోన్నతులు బదిలీలు చేపట్టాలని చేశారు. సమావేశంలో జిల్లా ప్రధాన కార్యదర్శి డా.యం.శ్రీధర్ శర్మ రాష్ట్ర కమిటీ సభ్యులు ఎ.చిన్నయ్య, కె.శంకర్, జిల్లా ఉపాధ్యక్షులు యం.రమాదేవి, కోశాధికారి జె.బాల్ రాజు, జిల్లా కార్యదర్శులు ఎన్.చంద్ర శేఖర్, పి.రామేశ్వరయ్య, ఆర్.రాంచంద్రు, ఆర్.లలితాబాయి, ఆర్.లక్ష్మణ్, యం.శ్రీనివాస్ జిల్లా సోషల్ మీడియా కన్వీనర్ ఎన్.నెహ్రూ ప్రసాద్ మరియు జిల్లాలోని ఇరవై మండలాల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు జిల్లా కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## రెడ్‌క్రాస్ యూత్ వాలంటీర్స్ సేవల పట్ల భక్తుల హర్షం



మహబూబ్‌నగర్, ఫిబ్రవరి 11, మనం న్యూస్: ఇండియన్ రెడ్ క్రాస్ సేవలపట్ల భక్తులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. మహబూబ్‌నగర్ ఆధ్వర్యంలో చైర్మన్ డాక్టర్ అంబటి నటరాజ్ సూచనల మేరకు ఎన్టీఆర్ కళాశాల మరియు ఎంవీఎస్ కళాశాలలకు చెందిన యూత్ రెడ్ క్రాస్ వాలంటీర్స్, మన్యంకొండ జాతరలో పలు సేవా కార్యక్రమాలను నిర్వహించారు. శనివారం మహబూబ్‌నగర్ జిల్లా మన్యంకొండ జాతరలో ప్రజలకు భక్తులకు ఇబ్బంది కలగకుండా ఎం.వి.ఎస్ కళాశాల నుండీ అదేవిధంగా,ఎన్ .టి. ఆర్ కళాశాల నుండీ దాదాపు 60 మంది యూత్ రెడ్ క్రాస్ వాలంటీర్స్ జాతరలో భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా ఉత్తమమైన సేవలను అందించారు. ఇందులో భాగంగా అన్నదాన సత్రంలో మరియు భక్తుల, క్యూలైన్ లో రద్దీక్రమబద్దీకరణ లోనూ,మరియు లడ్డు ప్రసాద కౌంటర్ దగ్గర క్యూలైన్ క్రమబద్ధీకరణ లో వాలంటీర్స్ పాల్గొని భక్తులకు ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా స్వచ్ఛందంగా పనిచేశారు. కార్యక్రమంలో లక్ష్మయ్య, రాజేశ్వరి, రవి, ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.



## టెక్నికల్ సర్టిఫికేట్ కోర్స్, 9వ తరగతి నవోదయ ప్రవేశ పరీక్షలు ప్రశాంతం
### - డీఈవో గోవిందరాజులు



నాగర్‌కర్నూల్, ఫిబ్రవరి 11, మనం న్యూస్: నాగర్‌కర్నూల్ జిల్లా కేంద్రంలో శనివారం డ్రాయింగ్ టైలరింగ్ టెక్నికల్ సర్టిఫికెట్ కోర్స్ పరీక్షల ప్రారంభంతోపాటు నవోదయ పాఠశాలకు సంబంధించిన 9వ తరగతిలో ప్రవేశ పరీక్షలు ప్రశాంతంగా జరిగాయని డిఈఓ గోవిందరాజులు తెలిపారు. జిల్లా కేంద్రంలో నాలుగు పరీక్ష కేంద్రాల్లో నిర్వహించిన డ్రాయింగ్ టైలరింగ్ టెక్నికల్ కోర్స్ హయ్యర్ మరియు లోయర్ మొదటిరోజు పరీక్షలకు 671 మంది అభ్యర్థులకు గాను 355 మంది అభ్యర్థులు హయ్యర్ మరియు లోయర్ టెక్నికల్ కోర్స్ పరీక్షలకు హాజరయ్యారని,316 మంది అభ్యర్థులు మొదటిరోజు జరిగిన టెక్నికల్ కోర్స్ పరీక్షకు గైరాజైనట్లు ఆయన తెలిపారు. అదేవిధంగా నవోదయ 9వ తరగతి ప్రవేశ పరీక్షకు జిల్లా కేంద్రంలో 7 పరీక్షా కేంద్రాల్లో పరీక్షల నిర్వహించినట్లు తెలిపారు. 1812 మంది విద్యార్థులకు గాను 1083 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరు కాగా 729 మంది విద్యార్థులు నవోదయ పాఠశాల 9వ తరగతి ప్రవేశ పరీక్షకు గైరాజరైనట్లు తెలిపారు. జిల్లా కేంద్రంలో నిర్వహించిన పరీక్ష కేంద్రాలను డిఇఓ గోవిందరాజులు, పరీక్షల నిర్వహణ అధికారి రాజశేఖర్ రావు, ఇతర అధికారులు తదితరులు తనిఖీ చేశారు. జిల్లా కేంద్రంలో నిర్వహించిన టెక్నికల్ కోర్స్, నవోదయ పరీక్షలు ప్రశాంతంగా జరిగాయని డిఈవో తెలిపారు.

## నాగర్‌కర్నూల్
### గద్వాల-కల్వకుర్తి

## దోమల నివారణకు చర్యలు
### - వైస్ చైర్మన్ వాకిటి శ్రీధర్



వనపర్తి, ఫిబ్రవరి 11, మనం న్యూస్: వ్యవసాయ శాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి సూచన మేరకు వనపర్తి జిల్లా కలెక్టర్ తేజస్ చందులాల్ ఆదేశం మేరకు వనపర్తి మున్సిపల్ పరిధిలో దోమల నివారణకు చర్యలు చేపట్టడం జరిగింది. వనపర్తి పట్టణములో విపరీతంగా దోమల బెడద ప్రజలు ఇబ్బందుల కు గురి ఆవు తున్నారని మంత్రి నిరంజన్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లగా బయోటిక్స్ స్ప్రే చేయవలసిందిగా ఆదేశించారు. దోమలు పెట్టిన గుడ్లు లార్వా నివారణకు చర్యలకు వనపర్తి అధికారులు శ్రీకారం చుట్టారు బయోటెక్స్ ద్వారా డ్రైనేజీలలో నిలువ ఉన్నటువంటి నీళ్లలో స్ప్రే చేయడం ద్వారా గుడ్ల నివారణతో పాటు దోమల నివారణకు అవకాశం ఉంది ఒకటో వార్డు బ్రహ్మంగారి వీధి రాయగడలో కౌన్సిలర్ కాగితాల లక్ష్మీనారాయణతో కలిసి వనపర్తి మున్సిపల్ వైస్ చైర్మన్ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా మున్సిపల్ వైస్ చైర్మన్ శ్రీధర్ మాట్లాడుతూ పట్టణ ప్రజలందరూ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని ఇండ్ల చుట్టూ నిల్వ ఉండకుండా జాగ్రత్తలు తీసుకోవాలని టెంకాయ బొండాలు నిల్వ పక్కల బయట వేయకుండా మున్సిపల్ చెత్త డాక్టర్లకు వేయాలని ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలని రోగాల బారిన పడకుండా ప్రతి ఒక్క రు మున్సిపల్ అధికారులకు సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఒకటవ వార్డ్ కౌన్సిలర్ కాగితాల లక్ష్మీనారాయణ 21వ వార్డ్ కౌన్సిలర్ వెంకటేష్ మున్సిపల్ సిబ్బంది మన్నెం పాల్గొన్నారు.

## భూత్పూర్ సర్కిల్‌లో గల పోలిస్టేషన్స్‌ను ఆకస్మిక తనిఖీ చేసిన ఎస్పీ నరసింహ



మహబూబ్‌నగర్, ఫిబ్రవరి 11, మనం న్యూస్: భూత్పూర్ సర్కిల్ నందు గల పోలీస్ స్టేషన్స్, భూత్పూర్, మూసాపేట్ అడ్డాకల్, సీసీకుంట మరియు దేవరకద్ర పోలీస్ స్టేషన్లను జిల్లా ఎస్పీ నరసింహ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఎస్.పి ప్రతి పోలీస్ స్టేషన్‌లోని సిబ్బంది పరిచయం చేసుకొని, పోలీస్ స్టేషన్‌కు వచ్చిన బాధితులతో మర్యాదపూర్వకంగా మాట్లాడి వారి సమస్యకు న్యాయం చేయాలని అన్నారు. పోలీస్ స్టేషన్‌లోని అన్ని రికారడ్స్ ఎప్పటికప్పుడు చేయాలన్నారు. సిబ్బందికి ఏమైనా సమస్యలు ఉంటే నేరుగా ఎస్పీ ఆఫీసుకు వచ్చి కలవమని చెప్పారు, పోలీస్ స్టేషన్ పరిధిలోని నీట్‌గా ఉంచుకోమని చెప్పారు.



# నేడే సామూహిక వివాహాలు

- 220 జంటలకు పెళ్లిళ్లు
- ఘనంగా జడ్పీ హై స్కూల్‌లో కళ్యాణవేదిక
- అట్టహాసంగా కొనసాగుతున్న పెళ్లి సంబరాలు
- పెళ్లిళ్లకు హాజరు కానున్న ఎమ్మెల్సీ కవిత, జిల్లాలోని ఎమ్మెల్యేలు, మంత్రులు





నాగర్‌కర్నూల్, ఫిబ్రవరి 11, మనం న్యూస్: నాగర్‌కర్నూల్ జిల్లా చరిత్రలో సామూహిక వివాహాలు ఎంజేఆర్ ట్రస్ట్ డైరెక్టర్, నాగర్‌కర్నూల్ శాసనసభ్యులు మర్రి జనార్ధన్ రెడ్డి చేస్తున్న వివాహాలు నేడు జరగనున్నారు. నాగర్‌కర్నూల్ నియోజకవర్గంలోని 220 జంటలకు జిల్లా పరిషత్ మైదానంలో ఏర్పాటు చేసిన కళ్యాణవేదికలలో వివాహాలు జరగనున్నాయి. ఆదివారం ఉదయం 10.5 నిమిషాలకు ఈ జంటలకు వివాహాలు జరుగుతాయి. 220 జంటలకు గత మూడు రోజులుగా పెళ్లి సంబరాలు కొనసాగుతున్నాయి. ముందుగా కళ్యాణమండపం ఏర్పాటు, తర్వాత పెళ్లి పందిరి, మెహందీ కార్యక్రమం, పసుపు దంచే కార్యక్రమం, ప్రధాన కార్యక్రమం, పెళ్లి పందిరి కార్యక్రమం నిర్వహిస్తున్నారు. నేడు వివాహాలు జరగనున్నాయి. నాగర్‌కర్నూల్ జిల్లా చరిత్రలోనే మర్రి జనార్ధన్ రెడ్డి చేస్తున్న వివాహాలు ఒక మైలు రాయిగా నిలుస్తున్నాయి. ఎంజేఆర్ ట్రస్ట్ ఆధ్వర్యంలో 8 సంవత్సరాలుగా 4 పర్యాయాలు వివాహాలను నిర్వహిస్తు వస్తున్నారు. 5వ సారి 220 జంటలకు వివాహాలు జరిపిస్తున్నారు. అందుకు అయ్యే సామాగ్రిని పెళ్లి బట్టలను, పుస్తు మెట్టెలు, ఇతర సామాగ్రిని ఎంజేఆర్ ట్రస్ట్ ద్వారానే పెళ్లికి కావాల్సిన అన్ని సౌకర్యాలను వధూ వరులకు వారి తల్లిదండ్రులకు ఎమ్మెల్యే మర్రి జనార్ధన్ రెడ్డి ఇప్పటికే పంపిణీ చేశారు. ఈ కార్యక్రమాలలో ఎంజేఆర్ ట్రస్ట్ డైరెక్టర్లు మర్రి జమున, జక్కా రఘునందన్‌రెడ్డి వారి కుటుంబ సభ్యులు,నియోజకవర్గ ప్రజా ప్రతినిధులు పాల్గొని అన్ని కార్యక్రమాలను నిర్వహిస్తున్నారు.

# ఖమ్మం నియోజకవర్గంలో పొంగులేటి పర్యటన

ఖమ్మం, ఫిబ్రవరి 11 (మనం బ్యూరో): ఖమ్మం మాజీ పార్లమెంటు సభ్యులు పొంగులేటి శ్రీనివాస రెడ్డి ఖమ్మం నియోజకవర్గంలో శనివారం పర్యటించారు. పర్యటనలో భాగంగా రఘునాథపాలెం మండలంలోని చెర్వుకొమ్ముతండా, వేపకుంట్ల, చింతగుర్తి గ్రామాలను సందర్శిచారు. చెర్వుకొమ్ముతండాలో గుగులోత్ భీముడి కుటుంబాన్ని పరామర్శించారు. వేపకుంట్లలో నేలాల ప్రసాద్ కుమారుని వివాహం ఇటీవల కాగా నూతన వధూవరులను ఆశీర్వదించారు. కుక్కల సంగయ్య దంపతులు ఇటీవల వివాహం చేసుకోగా ఆశీర్వదించారు. పట్టువస్త్రాలను కానుకగా సమర్పించారు. కంటిపుడి వరదానం, పగిళ్ళ సుభద్ర కుటుంబాలను పరామర్శించి ఓదార్చారు. చింతగుర్తిలో లుర్థుమాతా నూతన దేవాలయ ప్రతిష్ఠమహోత్సంలో పాల్గొన్నారు. అదేవిధంగా పలు కుటుంబాలను పరామర్శించి ఆర్థిక సాయాలను అందజేశారు. ఖమ్మం నగరంలోని గొల్లగూడెం తదితర ప్రాంతాల్లో జరిగిన పలు వివాహాది శుభకార్యక్రమాల్లో పాల్గొని కొత్తజంటలను ఆశీర్వదించారు. పలు ప్రయివేటు కార్యక్రమాల్లోనూ పొంగులేటి పాల్గొన్నారు. ఈ పర్యటనలో పొంగులేటి వెంట డీసీసీబీ డైరెక్టర్ తుళ్లూరి బ్రహ్మయ్య, కొణిజర్ల ఎంపీపీ గోసు మధు, కార్పొరేటర్ మలీదు జగన్, వడ్డెబోయిన శ్రీనివాసరావు, మైనారిటీ నాయకులు ఇమామ్ భాయ్, బోడా శ్రావణ్ కుమార్, ధరావత్ రామ్మూర్తి నాయక్, గుర్రం సత్యనారాయణ, తాళ్ళూరి రాము, అరివికట్ల సుధీర్, ఎస్.కె. ఆరీఫ్, మూడు చిన్నా నాయక్, తమ్మిన్ని నాగేశ్వరరావు, తోట ప్రసాద్, కొంగర జ్యోతిర్మయి, బాలాజీ, సత్యనారాయణ, నాగేశ్వరరావు, ధరావత్ సుధాకర్, కొత్త కొమరయ్య, కేలోతు దేవ్సింగ్, జగ్గయ్య, పరికపల్లి శ్రీను, భూక్యా నర్సింహారావు, గుగులోత్ తులిష్యానాయక్, గుగులోత్ లక్ష్మణ్, ఆంబోతు వీరూ తదితరులు ఉన్నారు.



## ఖమ్మం కొత్తగూడెం

## సంక్షేమ పథకాల్లో దివ్యాంగ జర్నలిస్టులకు ఐదు శాతం కచ్చితంగా అమలు చేయాలి

- టీవీపీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు, దివ్యాంగవాహిని మాసపత్రిక సంపాదకులు సతీష్ గుండపునేని



భద్రాద్రి కొత్తగూడెం, ఫిబ్రవరి 11 (మనం ప్రతినిధి): ప్రెస్ అకాడమీ ఆధ్వర్యంలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కేంద్రంలో సింగరేణి మహిళా కళాశాల ఆడిటోరియంలో విలేకరులకు రెండు రోజుల శిక్షణ తరగతుల కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన తెలంగాణ ప్రెస్ అకాడమీ చైర్మన్ అల్లం నారాయణకు టీవీపీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు, దివ్యాంగవాహిని మాసపత్రిక సంపాదకులు సతీష్ గుండపునేని ఘనంగా స్వాగతం పలికి శాలువతో సన్మానించారు. ఈ సందర్భంగా దివ్యాంగ విలేకరులు, అదేవిధంగా చిన్న పత్రికలు ఎదుర్కొంటున్న సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని ఆయనకు అందించారు. ఈ సందర్భంగా సతీష్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం విలేకరులకు కల్పిస్తున్న అన్ని సంక్షేమ పథకాలలో దివ్యాంగులకు ఐదు శాతం కచ్చితంగా అందేలా చూడాలని, అదేవిధంగా చిన్న పత్రికలు నడుపుతూ అనేకమంది విలేకరులు అనేక సమస్యలు ఎదుర్కొంటున్నారని వారికి కూడా అక్రేడేషన్తో పాటు హెల్త్ కార్డులు, ఇళ్ల స్థలాలు, అందించి వారిని ఆదుకోవాలని విన్నవించారు అనంతరం అల్లం నారాయణ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు ఈ కార్యక్రమంలో టియుడబ్ల్యూజే జిల్లా అధ్యక్షుడు కాళోజీ శ్రీనివాసరావు, డిపిఆర్ఓ శ్రీనివాస్, సున్నం కరుణాకర్, రవీందర్, తారక్ తదితరులు పాల్గొన్నారు.

## మధిర ప్రజలకు కృతజ్ఞతలు తెలిపిన 'ప్రేమకు వేళాయెరా' చిత్ర బృందం



మధిర, ఫిబ్రవరి 11 (మనం న్యూస్): మన మధిరలో ఖాజీపురం గ్రామానికి చెందిన యువదర్శకుడు ఎ.ఆర్.సమీర్ రామయ్య మాస్టారు చిత్రం ద్వారా నటుడిగా పరిచయమైన ప్రవీణ్ చిన్నా హీరోగా నటిస్తూ తానే నిర్మాతగా నిర్మల క్రియేషన్స్ బ్యానర్ పై నిర్మిస్తున్న నూతన ప్రేమ కథా చిత్రం ప్రేమకు వేళాయెరా చిత్రం షూటింగ్ విజయవంతంగా పూర్తి చేసుకుంది. ఈ చిత్రానికి తిరువూరు పులిపాటి నరసింహారావు స్వామి దర్శకత్వం వహించగా, వరప్రసాద్ రెడ్డి సినిమాటోగ్రఫీ అందించగా, హీరోయిన్ సాహిత్య గాయత్రి, మనం దినపత్రిక పాత్రికేయులు అరుణ్, ఆర్కే ఫౌండేషన్ ఛైర్మన్ దోర్నాల రామకృష్ణ మరియు ఆయన సతీమణి జ్యోతి, పెనుగొలను సాయిబాబు, నెమలి శ్యామ్, ఖమ్మం విజయమ్మ, ఎ.ఆర్.సమీర్, మధిర స్టార్ ఫోటోస్టూడియో మేనేజర్ నాగుల్ మీరా, శ్రీలక్ష్మి శ్రీనివాస థియేటర్ మేనేజర్ బత్తుల శ్రీను, గోసవీడు అంజి, నెమలి దొరబాబు తదితరులు ముఖ్యపాత్రలు పోషించారు. ఈ చిత్రానికి డైరక్టర్ ఎ.ఆర్.సమీర్ తన వంతు సపోర్ట్ ను అందించారు. ఈ సందర్భంగా తమ సినిమా షూటింగ్ కు సహకరించిన ప్రతి ఒక్కరికి మధిర ప్రజలందరికి చిత్రయూనిట్ ధన్యవాదాలు తెలియజేసారు.

## మధిరలో జాతీయ మెగా లోకాదాలతో భాగంగా 1115 కేసులు పరిష్కారం

మధిర టౌన్, ఫిబ్రవరి 11 (మనం న్యూస్): మధిర కోర్టు పరిధిలోని ప్రధాన జూనియర్ సివిల్ జడ్జ్ మరియు అదనపు జూనియర్ సివిల్ జడ్జి కోర్టులలో జరిగిన మెగా లోక దళతులో భాగంగా 1115 కేసులు పరిష్కా రమయ్యాయి. మధిర ప్రధాన జూనియర్ సివిల్ జడ్జి డి ధీరజ్ కుమార్ అధ్యక్షతన జరిగిన మెగా లోకాదాలత్లో భాగంగా శనివారం ప్రధాన జూనియర్ సివిల్ కోర్టులో క్రిమినల్ కేసులు, ఎక్సైజ్ కేసులు, బౌన్స్ కేసులు అన్నీ కలిపి 577 క్రిమినల్ కేసులు పరిష్కారం కాగా అందుకు జరిమానాగా 10, 19,950 రూపాయలు విధించడం అయినది. అదేవిధంగా అదనపు జూనియర్ సివిల్ జడ్జి కోర్టులో 538



క్రిమినల్ కేసులు పరిష్కారం 2,35,450 జరిమానా విధించడం అయినది. అంతే కాకుండా బ్యాంక్ అదాలకు ద్వారా 37 కేసులు పరిష్కారం అయ్యాయి . 9 సివిల్ కేసులు కూడా పరిష్కారం అయ్యాయి. ఈ సందర్భంగా లోకాదాల యొక్క జయాన్ని దృష్టిలో పెట్టుకొని డి ధీరజ్ కుమార్ మాట్లాడుతూ లోకదాలత్లో పెద్ద ఎత్తున కేసులు పరిష్కారం చేసినందుకు న్యాయవాదులకు పోలీస్ వారికి సహకరించిన అందరికీ కూడా న్యాయమూర్తి అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో భార సోసియేషన్ అధ్యక్షులు బి పుల్లారావు తో పాటు సీనియర్ న్యాయవాదులు వాసిరెడ్డి వెంకటేశ్వర రావు, వాసంశెట్టి కోటేశ్వరరావు, జగన్మోహ న్రావు చింతల గోపాల్, సిహెచ్ రామరాజు, డి సుబ్రహ్మణ్యం,. శ్రీనివాస్ తో పాటు మధిర పట్టణ సిఐ ఓ మురళి మరియు అన్ని పోలీస్ స్టేషన్ కు సంబంధించిన ఎస్హెచ్ఓలు ఏపీపీలు నాగలక్ష్మి భద్రయ్యలు పాల్గొన్నారు. అదేవిధంగా ధీరజ్ కుమార్ ఆధ్వర్యంలో చిత్రాన్నము పంపిణీ చేయనైనది.

## పార్లమెంట్లో మెజార్టీ ఉన్నా మహిళల రిజర్వేషన్లను బీజేపీ, మోడీ ఎందుకు కల్పించడం లేదు

- ఐద్వా మహిళ సంఘం రాష్ట్ర కార్యదర్శి మల్లు లక్ష్మి
- డీవైఎఫ్ఐ రాష్ట్ర యంగ్ ఉమెన్ కన్వెన్షన్ కార్యక్రమం విజయవంతం



మధిర, ఫిబ్రవరి 11 (మనం న్యూస్): డి.వై.యఫ్.ఐ తెలంగాణ రాష్ట్ర కన్వెన్షన్ స్థానిక మధిర పట్టణంలోని వర్తక సంఘం భవన్ లో ఘనంగా ఉత్సాహపూరితంగా నిర్వహించారు.ఈ సందర్భంగా యువతులతో పట్టణంలో భగత్ సింగ్ సెంటర్ నుండి వర్తక సంఘం సెంటర్ వరకు భారీ ప్రదర్శన నిర్వహించడం జరిగింది.రాష్ట్ర వ్యాప్తంగా కన్వెన్షన్ కి ప్రతినిధులు హాజరయ్యారు.ఈ కన్వెన్షన్ కి ముఖ్య అతిథిగా వచ్చిన మల్లు లక్ష్మి మాట్లాడుతూ దేశంలో మోడీ, బీజేపీ ఫాసిస్టు పాలనలో యువతుల,మహిళల హక్కులను హరించారని, బీజేపీ పాలిత రాష్ట్రలలో అమ్మాయిలపై,మహిళలపై అత్యాచారాలు విపరీతంగా పెరిగిపోయాయని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు.యువతుల,మహిళల రక్షణకు బీజేపీ,మోడీ చట్టాలను పకడ్బందీగా అమలు చేయడంలో విఫలం చెందారని ఆమె అన్నారు.ఫాస్ట్ ట్రెక్ కోర్టులను విస్తృతంగా ఏర్పాటు చేయాలని ఆమె డిమాండ్.పార్లమెంట్ లో బీజేపీ, మోడీ ప్రభుత్వానికి మెజార్టీ సభ్యులున్న 33 శాతం రిజర్వేషన్లను ఎందుకు అమలు చేయడం లేదని ఆమె ప్రశ్నించారు. చట్టసభల్లో 33 శాతం రిజర్వేషన్ల సాధనకై, మహిళ సాధికారతకై సమరశీల పోరాటాలకు సిద్ధం కావాలని ఆమెపిలుపునిచ్చారు.అనంతరం మరో ముఖ్య అతిథిగా ఇంటర్మీడియట్ బోర్డ్ మాజీ సభ్యులు ప్రముఖులు కర్నాటి.రాంమోహన్ రావు హాజరై మాట్లాడుతూ యువతులు,మహిళలు అన్ని రంగాలలో రాణించాలని,వారే సమాజ అభివృద్ధిలో కీలక పాత్ర పోసిస్తున్నారని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో డి.వై.యఫ్.ఐ రాష్ట్ర అధ్యక్ష, కార్యదర్శులు కోట.రమేష్, అనిగంటి.వెంకటేష్, జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు మద్దాల ప్రభాకర్, షేక్. బసిరుద్దీన్, డి.వై.యఫ్.ఐ యంగ్ ఉమెన్ రాష్ట్ర నాయకులు పఠాన్.రొస్ని ఖాన్, శృతి, ఉష,మానస, మౌనిక, శ్రీలక్ష్మి, స్వప్న, యస్.యఫ్.ఐ జిల్లా కార్యదర్శి వడ్రణపు.మధు, డి.వై.యఫ్.ఐ రాష్ట్ర కమిటీ సభ్యులు చింతల.రమేష్,జిల్లా నాయకులు వీరబాబు, నరేష్, శ్రీను, విజయ్,సైదులు,సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులతో పనులు చేయించిన ఘటనపై

- జిల్లా విద్యాశాఖ అధికారులు దృష్టి సారించాలి
- ఎస్ఎఫ్ఐ..



కరకగూడెం, ఫిబ్రవరి 11 (మనం న్యూస్): మండల పరిధిలోని బట్టుపల్లి గ్రామంలో గల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జరుగుతున్న అభి వృద్ధి పనులలో విద్యార్థిని లతో వాటర్ పట్టించడం వివిధ పత్రికల్లో పచ్చరి తమైన కథనాలపై జిల్లా విద్యాశాఖ అధికారులు తక్షణమే స్పందించాలని ఎస్ఎఫ్ఐ నాయకులు మాదాస్.అఖిల్ అధికారులను డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఆయన ఆయన మాట్లాడుతూ ఈ ఘటనపై అధికారులు తక్షణమే స్పందించి వారిపై చర్యలు తీసుకోవాలని మన ఊరు మన బడిలో భాగంగా జరుగుతున్న నిర్మాణాలపై దృష్టి సారించాలని నాశిరకమైన నిర్మా ణాలు జరుగుతున్నట్లుగా కనబడు తున్నా యని ఆయన అన్నారు. ఉపాధ్యా యుల పిల్లల చదువుకునే పాఠశాలలో పనులు చేపిస్తే ఉపాధ్యాయులు ఊరుకుంటారా అని ప్రశ్నించారు. విద్యాబుద్ధులు నేర్పవలసిన ఉపా. ద్యాయులే ఈ విధమైన పనులు చేపిస్తే ఎలా అని అన్నారు .ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ నాయకులు చెన్నం రవి,పవన్ పాల్గొన్నారు.

## హజ్ యాత్రకు దరఖాస్తు చేసుకోండి

- మైనార్టీ జిల్లా అధ్యక్షుడు ఎండీ యాకూబ్ పాషా



భద్రాద్రి కొత్తగూడెం, ఫిబ్రవరి 11 (మనం ప్రతినిధి): 2023లో పవిత్ర హజ్ యాత్ర కు వెళ్లే ముస్లింలు తమ వివరాలను ఆన్లైన్ లో దరఖాస్తు చేసుకోవాలని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మైనారిటీ అధ్యక్షులు ఎండీ యాకూబ్ పాషా శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. దరఖాస్తుదారులు తమ యొక్క పాస్పోర్ట్ ఫోటో , ఇండియన్ ఇంటర్నేషనల్ పాస్పోర్ట్, ఆధార్ కార్డ్, బ్యాంకు పాసుబుక్, కోవిడ్ –19 టెస్ట్ సర్టిఫికేట్ తీసుకుని డబ్ల్యు డబ్ల్యు డబ్ల్యు. హజ్ కమిటి. జీఓవీ. ఇన్. వెబ్ సైట్ నందు మార్చి 10 వ తేదీ లోపు ఆన్ లైన్లో నమోదు చేసుకోవాలని సూచించారు.ఈ అవకాశాన్ని ముస్లింలు సద్వినియోగం చేసుసుకోవాలని కోరారు.

## రేవంత్‌రెడ్డిని కలిసిన టీపీసీసీ జనరల్ సెక్రటరీ ఎడవల్లి కృష్ణ



- కొత్తగూడెంలో యాత్ర చేస్తానని ఎడవల్లి కృష్ణకి హామీనిచ్చిన రేవంత్ రెడ్డి

భద్రాద్రి కొత్తగూడెం, ఫిబ్రవరి 11 (మనం ప్రతినిధి): పిసిసి అధ్యక్షులు రేవంత్ రెడ్డి చేస్తున్న హత్ సే హత్ జోడో యాత్ర లో భాగంగా ఇల్లందులో రేవంత్ రెడ్డినిటిపిసిసి జనరల్ సెక్రెటరీ ఎడవల్లి కృష్ణ మర్యాద పూర్వకంగా కలిసి పుష్ప గుచ్ఛం అందించి సన్మానించారు. అనంతరం ఎడవల్లి మాట్లాడుతూ, హత్ సే హత్ జోడో యాత్ర కొత్తగూడెం నియోజకవర్గంలో చేయాలని కొత్తగూడెం నియోజకవర్గం కాంగ్రెస్ కంచుకోట ప్రజలు మి రాక కోసం ఎదురు చూస్తున్నారని, యాత్ర విజయవంతం చేసే బాధ్యత తనదనీ రేవంత్ రెడ్డి కి వివరించారు. దానికి రేవంత్ రెడ్డి సానుకూలంగా స్పందించి తప్పకుండా యాత్ర కొత్తగూడెం లో కూడా చేస్తానని ఏడవల్లి కృష్ణకి హామీనిచ్చినట్లు తెలిపారు.ఈ కార్యక్రమములో సీనియర్ కాంగ్రెస్ నాయకులు రాయల శాంతయ్య, కొత్తగూడెం పట్టణ అధ్యక్షులు బొమ్మిడి మల్లికార్జున్, పాల్వంచ పట్టణ అధ్యక్షులు నూకల రంగారావు, చుంచుపల్లి మండల అధ్యక్షులు అంతోటి పాల్, కొత్తగూడెం బీసీ సెల్ పట్టణ అధ్యక్షులు పల్లపు వెంకటేశ్వర్లు, పాల్వంచ పట్టణ బీసీ సెల్ అధ్యక్షులు చారి, సీనియర్ కాంగ్రెస్ నాయకులు బద్ది కిషోర్, పైడిపల్లి మనోహర్, బత్తుల వెంకటేశ్వరరావు, సారంగాఫణి, వేమారెడ్డి, ఫైజుద్దిన్,చంద్రగిరి సత్యనారాయణ, వెలెటి వెంకటేశ్వర్లు, కొండ వెంకన్న గౌడ్, జక్కుల శ్రీనివాస్,భూక్యా శ్రీనివాస్,శనగ లక్ష్మణ్, గడ్డిగుట్ట నరేష్,పక్రొద్దిన్, సలిగంటి శ్రీనివాస్, పవన్, తదితరులు పాల్గొన్నారు.

## కారు ప్రమాదంలో ఉపాధ్యాయుడు మృతి



దమ్మపేట, ఫిబ్రవరి 11 (మనం న్యూస్): భద్రాద్రి కొత్తగూడెం జిల్లా దమ్మపేట మండలం అచ్యుతాపురం గ్రామం వద్ద కారు ప్రమాదంలో మృతి చెందిన సంఘటన శనివారం చోటు చేసుకుంది. వివరాలకు వెళితే చిన్న తిరుపతి వివాహ వేడుకై వెళ్లి తిరిగి వస్తున్న సమయంలో అచ్యుతాపురం స్టేజి వద్ద ఉన్న చెట్టును ఢీకొని చలమప్ప గూడెం పాఠశాలలో ఉపాధ్యాయుడిగా పనిచేస్తున్న అత్తులూరి వెంకట శ్రీనివాసరావు అక్కడక్కడే మృతి చెందాడు. ఆ కారులో భార్య, కూతుర్లు, అల్లుడు ఉన్నట్లు వారికి స్వల్ప గాయాలయ్యాయి. విషయం తెలుసుకున్న పోలీసులు సంఘటనా స్థలానికి వెళ్లి పోస్టుమార్టం నిమిత్తం సత్తుపల్లి పంపించడం జరిగింది. విషయం తెలుసుకున్న వివిధ ఉపాధ్యాయ సంఘాలు ఆయన మృతి పట్ల ప్రగాఢ సంతాపం వ్యక్తపరిచారు..

## చత్తీస్‌గడ్, ఒరిస్సా వలస కూలీలకు అవుట్ రిచ్ హెల్త్ క్యాంప్

- మెడికల్ ఆఫీసర్ ప్రియాంక





అన్నపురెడ్డిపల్లి, ఫిబ్రవరి 11 (మనం న్యూస్): మండల పరిధిలోని ఎర్రగుంట ప్రాథమిక ఆరోగ్య కేంద్రం మెడికల్ ఆఫీసర్ ప్రియాంక ఆధ్వర్యంలో శనివారం చత్తీస్గడ్, ఒరిస్సా వలస కూలీలకు అవుట్ రిచ్ హెల్త్ క్యాంపు నిర్వహించి, వారి యొక్క రక్త నమూనాలు, గర్భిణీలకు ఆరోగ్య సలహాలు మందులు, చిన్నపిల్లలకు టీకాలు, వ్యక్తిగత శుభ్రత, పరిసరాల పరిశుభ్రత గురించి వివరించడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ... వేరే ప్రాంతాల నుంచి వచ్చిన వ్యక్తులను వారి యొక్క ఆరోగ్య పరిస్థితి రక్త నమూనాలు తీసుకోవడం జరిగిందన్నారు. ఎక్కువగా వలస కూలీల వద్ద మలేరియా, డెంగ్యూ వ్యాధిలో వచ్చే లక్షణాలు ఎక్కువగా ఉంటాయని, వారిని గుర్తించి మందులు ఇస్తామన్నారు. ఈ కార్యక్రమంలో వైద్య సిబ్బంది పోలమ్మ, హెల్త్ సూపర్వైజర్ నాగేశ్వరరావు, ప్రేమలత, ఏఎన్ఎంలు, ఆశా వర్కర్లు,తదితరులు పాల్గొన్నారు.

## పోడు భూముల సమస్యకు శాశ్వత పరిష్కారం చూపిన కేసీఆర్‌కు ధన్యవాదాలు

- మాజీ జడ్పీటీసీ బానోత్ కొండ





బోనకల్, ఫిబ్రవరి 11 (మనం న్యూస్): బోనకల్ పోడు భూముల వ్యవహారానికి సంబంధించి శాశ్వత పరిష్కారం దిశగా, గిరిజనులకు మేలు కలిగే విధంగా.. ముఖ్యమంత్రి కె.చంద్రశేఖర్ రావు అసెంబ్లీలో ప్రకటన చేయడం పట్ల బోనకల్ మండల మాజీ జడ్పిటిసి బానోతు కొండ శనివారం తెలంగాణ ముఖ్యమంత్రి కేసీఆర్ కు కృతజ్ఞతలు తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.ఏజెన్సీ ప్రాంతాల్లో గిరి పుత్రులు ఎన్నో సంవత్సరాలుగా పోడు భూముల సమస్యను ఎదుర్కొంటున్నారని, గతంలో ఎన్ని ప్రభుత్వాలు మారినా ఏజెన్సీ ప్రాంత గిరిజనుల సమస్యను ఏ ప్రభుత్వం పరిష్కారం చూపలేదని, కానీ తెలంగాణ ఏర్పాటు తర్వాత ముఖ్యమంత్రి కేసీఆర్ గిరిజనలు సాగు చేసుకుంటున్న పోడు భూములపై ప్రత్యేకమైన శ్రద్ధ తీసుకొని సర్వే నిర్వహించి అర్హత కలిగిన వారందరికీ పట్టాలిస్తానని చెప్పడం నిజంగా హర్షించదగ్గ విషయమని ఆయన అన్నారు. ఇకపై గిరి పుత్రులు అడవుల్లోకి వెళ్లి చెట్లు కొట్టే పని లేకుండా వారికి కేటాయించిన భూమిలో వివిధ రకాల పంటలు పండించుకొని వారి జీవన విధానాన్ని సంతోషంగా కొనసాగించు కోవచ్చని బానోతు కొండ పేర్కొన్నారు. ముందు నుండి గిరిజనుల పట్ల కెసిఆర్ ప్రభుత్వం అండగా ఉండి ఎన్నో సమస్యలు పరిష్క రించుకుంటూ వస్తున్నారని ఆయన తెలిపారు. గతంలో గిరిజన తండాలను గ్రామ పంచాయతీలుగా మార్చి, గిరిజన తండాలను గిరిజనులే పాలించుకునే విధంగా జీవో తీసుకొచ్చిన ఘనత కేసిఆర్ కే దక్కిందని, గిరిజనుల అభివృద్ధి కోసం అనునిత్యం పాటుపడుతున్న ముఖ్యమంత్రి కేసీఆర్ కు బానోతు కొండ ప్రత్యేకమైన ధన్యవాదాలు తెలిపారు.

## రేపు ఎస్‌బీఐ ఎదుట సీపీఐ ధర్నా

- సీపీఐ జిల్లా కార్యదర్శి పోటు ప్రసాద్

ఖమ్మం టౌన్, ఫిబ్రవరి 11 (మనం న్యూస్): రైతాంగ వ్యతిరేక కార్పొరేట్ అనుకూల బడ్జెట్ను నిరసిస్తూ అదానీ వ్యవహారానికి సంబంధించి జెపిసి వేసి విచారణ జరపాలని డిమాండ్ చేస్తూ ఈనెల 13న (సోమవారం) ఎస్బిఐ బ్యాంకు ఎదుట సిపిఐ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించనున్నట్లు సిపిఐ జిల్లా కార్యదర్శి పోటు ప్రసాద్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. అదానీ స్టాక్స్ కుంభకోణంలో జాయింట్ పార్లమెంటరీ కమిటీ వేసి విచారణ జరపాలని డిమాండ్ చేస్తూ సిపిఐ జాతీయ సమితి పిలుపులో భాగంగా ఆందోళన నిర్వహించనున్నట్లు ఆయన తెలిపారు. దేశ ఆర్థిక వ్యవస్థను కుదేలు చేసి అపర సంపన్నుడిగా ఎదిగిన అదానీ వెనుక మోడీ హస్తం ఉందని ప్రసాద్ ఆరోపించారు. వైరా రోడ్డులోని ఎస్బిఐ ఎదుట ఆందోళన కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందన్నారు.

## పీహెచ్‌సీకి కుర్చీల వితరణ

ఖమ్మం అర్బన్, ఫిబ్రవరి 11 (మనం న్యూస్) : సామాజిక సేవకు పరిశ సీతారత్నం చారిటబుల్ ట్రస్ట్ అం కితమై పని చేస్తుందని ట్రస్ట్ వ్యవస్థాపక అధ్యక్షులు పరిశ పుల్లయ్య తెలిపారు సామాజికంగా సేవలు చేయడమే కాకుండా సేవలు అందించే వారికి ట్రస్ట్ దన్నుగా నిలుస్తుంద న్నారు. శనివారం స్థానిక బైపాస్ రోడ్డులోని పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం (మామిళ్లగూడెం)కు పరిశ సీతారత్నం చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వ ర్యంలో కుర్చీలను అందజేశారు. ఈ సందర్భంగా పరిశ పుల్లయ్య మాటా డుతూ విద్య సామాజిక అభివృద్ధికి ట్రస్ట్ కృషి చేస్తుందన్నారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో పలు విధాలుగా ఆరోగ్య పరమైన సేవలను అందిసు న్నారని సేవలు అందించిన సిబ్బంది అభినందనీయులన్నారు. వైద్యో నారాయణో హరి అన్నట్లుగా అనేక మంది ప్రాణాలను కాపాడుతున్న వైద్య సంస్థలకు సహకారం అందించే అవకాశం రావడం ఎంతో సంతోషదాయక మన్నారు. మున్ముందు కూడా మరిన్ని సేవలను ట్రస్ట్ ఆధ్వర్యంలో నిర్వహిస్తామని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో టియుడబ్ల్యూజె (ఐజెయు) రాష్ట్ర ఉపాధ్యక్షులు కె. రాంనారాయణ, అరసం జిల్లా బాధ్యులు జమ్ముల జితేందర్రెడ్డి, మాజీ ఎంపిపి యర్రా బాబు, సిబ్బంది డాక్టర్ నాగమణి, డాక్టర్ హరినాథబాబు, సంధ్యారాణి, లక్ష్మీ, శ్రావణి, పద్మ, రాజేశ్వరి, హేమలత, చంద్రమణి, సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## సాంఘిక సంక్షేమ గురుకుల జూనియర్ కళాశాలలో ఇద్దరు విద్యార్థినులు అదృశ్యం





కల్లూరు టౌన్, ఫిబ్రవరి 11 (మనం న్యూస్): కల్లూరు.పట్టణంలోని ఎన్ఎస్పి లో గల సాంఘిక సంక్షేమ గురుకుల జూనియర్ కళాశాలలో ఇంటర్మీడియట్ ఎం ఈ సి చదువుతున్న ఇద్దరు విద్యార్థినీలు అదృశ్యం అయినట్లు పట్టణ ఎస్ఐ రఘు తెలిపారు. ఈ కళాశాలలో ఇంటర్ ఎంఈసి చదువుతున్న జి.ఆశ్రిత,(17), సిహెచ్ నిషిధ,(17) శనివారం ఉదయం నుంచి కళాశాలలో కనిపించ లేదని, వారిరువురూ ఆకుపచ్చ టీషర్టు, మెరూన్ కలర్ ప్యాంట్లు ధరించారని తెలిపారు. వీరి ఆచూకీ తెలిసిన వారు ఎవరైనా కల్లూరు పోలీస్ వారికి ఈ సెల్ నెంబర్ 8712659171 ద్వారా సమాచారం అందించాలని పట్టణ ఎస్ఐ రఘు కోరారు.

### పండిట్ దీన్ దయాళ్ ఉపాధ్యాయ వర్ధంతి సందర్భంగా

## ఘనంగా నివాళులర్పించిన బీజేపీ నాయకులు



మధిర, ఫిబ్రవరి 11 (మనం న్యూస్): స్థానిక బీజేపీ కార్యాలయం నందు బీజేపీ సిద్ధాంత కర్త,ఏకత్మ మానవతా వాదాన్ని ప్రవచించి అతోధ్యాయ విధానాన్ని రూపొందించి, ప్రపంచంలో అతిపెద్ద పార్టీ గా అవతరించిన బీజేపీ కి ప్రతిష్ట పునాదులు వేసిన పండిట్ దిన్ దయాళ్ ఉపాధ్యాయ బలిదాన్ దీవాస్ సందర్భంగా ప్రత్యేక కృతజ్ఞతలను బిజెపి నాయకులు తెలిపారు.ఈ కార్యక్రమం లో బీజేపీ అసెంబ్లీ కన్వీనర్ ఏలూరి నాగేశ్వరావు, దళిత మోర్చా రాష్ట్ర కార్యదర్శి పెరుమాళ్ళపల్లి విజయరాజు,జిల్లా కార్యదర్శి, చిలువేరు సాంబశివరావు,జిల్లా అధికారప్రతినిధి, రామిశెట్టి నాగేశ్వరావు, పట్టణ అధ్యక్షులు, పాపట్ల రమేష్,₹ సీనియర్ నాయకులు, డివిఎన్ సోమేశ్వరావు,దళిత మోర్చా జిల్లా ప్రతినిధి కనపర్తి ప్రకాష్,మండల్ ఉపాద్యేక్షలు పెరుమాళ్ళపల్లి మోహనరావు,ప్రధాన కార్యదర్శిబియ్యవరపు రామకృష్ణ, యువమోర్చ అధ్యక్షులు కుక్కల రాము, మైనారిటీ మోర్చా నాయకులు ఎస్.కె జానీ, తదితరులు పాల్గొన్నారు.

# పాత్రికేయుల శిక్షణ, సంక్షేమం కోసం మీడియా అకాడమి కృషి

- తెలంగాణ మీడియా అకాడమీ చైర్మన్ అల్లం నారాయణ
- రాష్ట్రంలో 490 పైగా పాత్రికేయుల కుటుంబాలకు మీడియా అకాడమీ ద్వారా లక్ష రూపాయలు ఆర్థిక సాయం
- 33 కోట్ల రూపాయల విలువైన వైద్య సేవలు






భద్రాద్రి కొత్తగూడెం, ఫిబ్రవరి 11 (మనం ప్రతినిధి) : పాత్రికేయుల శిక్షణ, సంక్షేమం కోసం మీడియా అకాడమీ కృషి చేస్తున్నట్లు తెలంగాణ మీడియా అకాడమి చైర్మన్ అల్లం నారాయణ తెలిపారు. శనివారం సింగరేణి మహిళా కళాశాలలో మీడియా అకాడమీ ద్వారా రెండు రోజుల పాటు నిర్వహించనున్న పాత్రికేయుల శిక్షణా తరగతులకు ఆయన ముఖ్య అతిథిగా విచ్చేసి జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, జర్నలిజం ప్రత్యేకమైన వృత్తి అని, నిలబడి ముందుకు సాగాలని చెప్పారు. పాత్రికేయులకు ఇలాంటి శిక్షణా తరగతులు ఎంతగానో ఉపయోగపడతాయని చెప్పారు. మారుతున్న పరిస్థితులకు అనుగుణంగా వస్తున్న అనేక మార్పుల కారణంగా పాత్రికేయులు ఆలోచన చేయాల్సి ఉన్నదని చెప్పారు. ఈ శిక్షణా కార్యక్రమాలు ద్వారా పాత్రికేయులు విధి నిర్వహణలో మరింత నైపుణ్యాన్ని సాధించాలని ఆయన చెప్పారు. రాష్ట్ర ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్రావు పాత్రికేయుల సంక్షేమానికి కృషి చేస్తామని భరోసా ఇచ్చారని చెప్పారు. పాత్రికేయుల సంక్షేమం కోసం రాష్ట్ర ప్రభుత్వం 100 కోట్ల రూపాయలు కేటాయించిందని చెప్పారు. కేటాయించిన విధంగా ఇప్పటి వరకు 42 కోట్లు మంజూరు చేసారని వాటిలో ఇప్పటి వరకు 17 కోట్ల రూపాయలు పాత్రికేయుల సంక్షేమానికి వినియోగించినట్లు చెప్పారు. ఇంకనూ 58 కోట్లు మంజూరు కావాల్సి ఉందని, విడతలు వారిగా మంజూరు కానున్నట్లు చెప్పారు. మంజూరు చేసిన నిధుల మూలధనం నుండి పాత్రికేయుల సంక్షేమానికి వినియోగించినట్లు చెప్పారు. రాష్ట్రంలో ఇప్పటివరకు 490 పైగా పాత్రికేయుల కుటుంబాలకు మీడియా అకాడమీ ద్వారా లక్ష రూపాయలు ఆర్థిక సాయం మంజూరుతో పాటు, ప్రతి నెలా 3 వేల రూపాయలు పింఛను, చదువుకునే పిల్లలకు వేయి రూపాయలు ఉపకార వేతనాలు మంజూరు చేసినట్లు చెప్పారు. కరోనా కష్టకాలంలో 5 వేల మంది పాత్రికేయులకు 7 కోట్ల రూపాయలు సాయం అందించినట్లు చెప్పారు. కరోనా వంటి బయానక పరిస్థితుల్లో రాష్ట్ర ప్రభుత్వం పాత్రికేయులను ఆదుకున్నదని ఇదంతా ప్రభుత్వం గుర్తించడం వల్ల సాధ్యమైనట్లు చెప్పారు. ఆరోగ్యశ్రీ కార్డులు ద్వారా ఈ ఆరేండ్ల కాలంలో 33 కోట్ల రూపాయల విలువైన వైద్య సేవలు పాత్రికేయులు వినియోగించుకున్నారని చెప్పారు. ముఖ్యమంత్రి ఖమ్మం వచ్చిన సందర్భంలో పాత్రికేయులకు ఇండ్లస్థలాలు మంజూరు చేస్తామని ఇచ్చిన హామీ మేరకు ఖమ్మంలో ఇంటి స్థలాలు పంపిణీ ప్రక్రియ ప్రారంభమైందని, రానున్న అతికొద్ది రోజుల్లో అన్ని జిల్లాలలో పాత్రికేయులకు ఇంటిస్థలాలు మంజూరు అవుతాయని ఆయన చెప్పారు. కొత్తగూడెంలో కూడా 15 ఎకరాల్లో ఇంటి స్థలాలు ఇవ్వడానికి గుర్తించారని చెప్పారు. ఆధునిక జర్మలిజంపై పాత్రికేయులకు సమగ్రమైన అవగాహన అవసరమని చెప్పారు. పాత 10 జిల్లాలలో 8 వేల మందికి శిక్షణ ఇచ్చినట్లు చెప్పారు. నూతన జిల్లాలు ఏర్పాటు తదుపరి అన్ని జిల్లాలలో ఈ శిక్షణా కార్యక్రమాలు నిర్వహణకు మీడియా అకాడమీ ద్వారా చర్యలు చేపట్టినట్లు చెప్పారు. పాత్రికేయంలో వేగం పెరిగిందని, మారుతున్న పరిస్థితులకు అనుగుణంగా పాత్రికేయులకు శిక్షణ తప్పనిసరి అని చెప్పారు. నాణ్యమైన వార్తలు ప్రజలకు చేరవేయడంలో శిక్షణా కార్యక్రమాలు బాగా ఉపయోగపడతాయని చెప్పారు. మారుతున్న పరిస్థితులకు అనుగుణంగా సమాజానికి మనం వార్తలను అందించాలని చెప్పారు. అనుభవంతో పాటు వృత్తిలో నైపుణ్యం పెంచుకోవాల్సిన అవసరం ఉందని చెప్పారు. మారుతున్న పాత్రికేయంలో పోటీతత్వంతో వాస్తవాలను ప్రజలకు తెలియచేయడంలో ముందుండాలని చెప్పారు.తెలంగాణ పోరాటంలో ఉద్యతంగా పాల్గొన్నారని, అస్తిత్వంతో పోరాడారని, అనేక శక్తులతో కలిసి నడిచామని, ఉద్యమ సమయంలో ఇది కాదనలే సత్యమని చెప్పారు. చైతన్యాన్ని ప్రదర్శించింది పాత్రికేయులేనని చెప్పారు. అనంతరం సోషల్ మీడియా ధోరణులు అనే అంశంపై టైమ్స్ ఆఫ్ ఇండియా ఎడిటర్ సుధాకర్ రెడ్డి మాట్లాడుతూ, నేటి ప్రపంచంలో సోషల్ మీడియా వేగంగా విస్తరించిందని, ఆన్ లైన్ ప్రపంచంలో ఏదీ దాగడంలేదని, కానీ ఇందులో మంచినే గ్రహించాలని, చెడును చెడుగానే చూడాలని విలేకరులకు తెలిపారు. గ్రామీణ వార్తలు అనే అంశంపై సీనియర్ పాత్రికేయులు రమణారావు పాత్రికేయులకు అవగాహన కల్పిస్తూ పాత్రికేయులు క్షేత్రంలో ఉంటేనే విషయం సంగ్రహణ సంపూర్ణంగా ఉంటుందని, వినేదానికన్నా, చూసేదానికే ప్రాధాన్యత ఇవ్వాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో మీడియా అకాడమీ కార్యదర్శి వెంకటేశ్వర్లు, కొత్తగూడెం మున్సిపల్ చైర్మన్ కాపు సీతాలక్ష్మి, టియుడబ్ల్యుజె రాష్ట్ర కార్యదర్శి మారుతిసాగర్, సీనియర్ పాత్రికేయులు యోగానంద్, విష్ణువర్ధన్, టియుడబ్ల్యుజె జిల్లా అధ్యక్షులు కల్లోజి శ్రీనివాసరావు, ఖమ్మం అధ్యక్షులు ఆదినారాయణ, వట్టికొండ రవి, సీహెచ్ నరసింహారావు, చంద్ర నరసింహరావు, షఫి, బాలయోగి, అకాడమీ మేనేజర్ వెంకటేశ్, ఓఎస్డీ రహమాన్, వనజ, సీనియర్ పాత్రికేయులు సబ్బతి శివమూర్తి, కొద్దిపాటి చంద్రశేఖర్, జిల్లాలోని వివిధ మండలాల నుండి వచ్చిన పాత్రికేయులు తదితరులు పాల్గొన్నారు. శిక్షణా కార్యక్రమాల్లో పాల్గొనడానికి విచ్చేసిన మీడియా అకాడమీ చైర్మన్ కు డిపిఆర్ శ్రీనివాస్ మొక్కను బహుకరించి శాలువాతో ఘనంగా సత్కరించారు. కార్యదర్శి, తెలంగాణ మీడియా అకాడమీ, హైదరాబాదు ద్వారా జారీ చేయబడినది.

## కేసుల పరిష్కారంలో రాజీమార్గమే రాజమార్గం

- జిల్లా ప్రధాన న్యాయమూర్తి హాజీబ్ అహ్మద్ ఖాన్



వనపర్తి, ఫిబ్రవరి 11, మనం ప్రతినిధి: న్యాయస్థానాలలో కక్షిదారులు తమ కేసులను రాజీమార్గంలో పరిష్కరించుకుంటేనే రాజ మార్గం అవుతుందని జిల్లా ప్రధాన న్యాయమూర్తి, న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్ ముజీబ్ అహ్మద్ ఖాన్ అన్నారు. శనివారం వనపర్తి న్యాయస్థానాల వద్ద జాతీయ లోక్ అదాలత్ కార్యక్రమాన్ని పురస్కరించుకొని ఆయన మాట్లాడారు. కేసుల వల్ల సమయం, డబ్బు వృధా కాకుండా కేసులను పరిష్కరించుకోవడంలో లోక్ అదాలత్ సంస్థ మధ్యవర్తిత్వం వహిస్తుందని చెప్పారు. ఈ సందర్భంగా వనపర్తి న్యాయస్థానాలలో క్రిమినల్ కు సంబంధించి 639, సివిల్ కేసులు 2, మోటారు వాహనాలు 6, బ్యాంకు లిటిగేషన్లు 15 మొత్తం కలిపి 662 కేసులు పరిష్కారం చేసినట్లు ఆయన తెలిపారు. కార్యక్రమంలో సీనియర్ సివిల్ న్యాయమూర్తి రజిని జూనియర్ సివిల్ కోర్టు న్యాయ మూర్తి రవికుమార్, బార్ అధ్యక్షులు భరత్ కుమార్, న్యాయవా దులు పుష్పలత, జయలక్ష్మి, వెంకటేశ్వర రెడ్డి, మోహన్ కుమార్, అనంత్ రాజ్, విష్ణువర్ధన్ రెడ్డి, శివన్న, కృష్ణయ్య తదితరులు పాల్గొన్నారు.

## నైపుణ్య ఆధారిత డ్రైవింగ్ చాలా ముఖ్యం : ఎస్పీ నరసింహ




మహబూబ్‌నగర్, ఫిబ్రవరి 11, మనం న్యూస్: నైపుణ్య ఆధారిత డ్రైవింగ్ చాలా ముఖ్యం అని జిల్లా ఎస్పీ నరసింహ జిల్లా పోలీస్ ప్రధాన కార్యయలం నందు ఎంటీ వర్టికల్‌లో భాగంగా డ్రైవర్స్‌తో సమీక్ష సమావేశంలో అన్నారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ డ్రైవర్స్ శారీరకంగా మానసికంగా దృఢంగా ఉంటేనే సమయానికి సురక్షితంగా వాహనాన్ని గమ్యం చేరుస్తారు. గమ్యం చేర్చే క్రమంలో మీరే నాయకులు, ప్రస్తుత సమాజంలో కల్తీ లేని వస్తువు లేదుఅందుకే మీరు వీలైనంతవరకు ఇంటి ఆహారనే సేవించండి. ఆహారపు అలవాట్లు కూడా మన మానసిక పరిస్థితిని ఇన్ బ్యాలెన్స్ చేస్తాయి మద్యం, మాంసాన్ని వదిలేసి శాకాహారం సంబంధించిన కూరగాయలు ఆకుకూరలు తినండి. ప్రతిరోజు క్రమం తప్పకుండా శారీరక, మానసిక వ్యాయామము ( యోగాతో మనస్సు మరియు నడక, శారీరక శ్రమతో శరీరాన్ని) చేస్తూ మనస్సుని శరీరాన్ని దృఢంగా ఏర్పరచుకున్నట్లయితే మీకే మంచిది. మనం ప్రజలకు సేవ చేసే ఉద్దేశంతో డిపార్ట్మెంట్ లోకి వచ్చాము కావున ప్రజలకు ఏ హాని కలగ చేయకూడదు అని అన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ శ్రీరాములు, డీఎస్పీ శ్రీనివాసులు, సురక్ష డాక్టర్ శ్రీకాంత్, ఎంటీవో శ్రీనివాస్ కుమార్, హోంగార్డ్స్ ఆర్ఐ అప్పలనాయుడు, ఎంటీ డ్రైవర్ సిబ్బంది పాల్గొన్నారు.

## కోర్టుల ప్రాంగణంలో జాతీయ లోక్ అదాలత్




భువనగిరి, ఫిబ్రవరి 11(మనం న్యూస్): యాదాద్రి భువనగిరి జిల్లా వ్యాప్తంగా ఉన్న అన్నీ కోర్టుల ప్రాంగణంలో జాతీయ లోక్ అదాలత్‌ను నిర్వహించినట్లు యాదాద్రి భువనగిరి జిల్లా ప్రధాన న్యాయమూర్తి మరియు జిల్లా న్యాయ సేవా సంస్థ అధ్యక్షులు వి బాల భాస్కర్‌రావు మరియు సంస్థ కార్యదర్శి కె దశరథ రామయ్య తెలిపారు. జిల్లా వ్యాప్తంగా 13సివిల్ కేసులు, 8868క్రిమినల్ కేసులను, యూనియన్ బ్యాంక్ మరియు ఎస్‌బిఐ బ్యాంకులకు చెందిన రుణ గ్రహీతలకు సంబంధించిన 9 ప్రీ-లిటిగేషన్ కేసులను మొత్తం 8890కేసులను పరిష్కరించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మొదటి అదనపు జిల్లా న్యాయమూర్తి కె మారుతీదేవి, ప్రధాన సీనియర్ సివిల్ జడ్జీ, డి నాగేశ్వరరావు, అదనపు జూనియర్ సివిల్ జడ్జీ కవిత, స్పెషల్ మెజిస్ట్రేట్ జావిద్, భువనగిరి ఏసిపి వెంకట్‌రెడ్డి, న్యాయవాదుల సంఘం అధ్యక్షుడు బి కేశవరెడ్డి, కార్యదర్శి రాంరెడ్డి, ఎస్‌బిఐ యూనియన్ బ్యాంకు మేనేజర్లు, లోక్‌అదాలత్ సభ్యులు, న్యాయవా దులు, కోర్టుసిబ్బంది, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## పోలీస్ కానిస్టేబుల్/ యస్.ఐ ప్రిలిమినరీ రాత పరీక్షలో ఉత్తీర్ణత సాధించిన

### జిల్లా ఎస్పీ అపూర్వరావు



నల్లగొండ, ఫిబ్రవరి 11 (మనం ప్రతినిధి) : తెలంగాణ రాష్ట్ర నియామక మండలి బోర్డ్ ఆదేశాల మేరకు పోలీస్ కానిస్టేబుల్/యస్.ఐ ప్రిలిమినరీ రాత పరీక్షలో అర్హత సాధించిన 4790 అభ్యర్థులకు ఈ నెల 15 వ తేది నుండి దేహదారుఢ్య పరీక్ష నిర్వహించుటకు జిల్లా కేంద్రంలోని మేకల అభినవ్ స్టేడియం ను జిల్లా ఎస్పీ కె.అపూర్వరావు సందర్శించి అభ్యర్థులకు కావలసిన వసతుల పైన పరిశీలించడం జరిగింది.ఈ సందర్భంగా యస్.పి గారు మాట్లాడుతూ దేహదారుఢ్య పరీక్షలను పూర్తి సాంకేతిక పరిజ్ఞానంతో పారదర్శకంగా నిర్వహిస్తున్నమనీ, ప్రిలిమినరీ పరీక్షలో అర్హత సాధించిన అభ్యర్థులకు నిర్వహించే దేహదారుఢ్య పరీక్షను రేడియో వేవ్, సెన్సార్ పద్ధతుల్లో నిర్వహిస్తామని వెల్లడించారు. ఎలాంటి అవకతవకలు జరగకుండా గ్రౌండ్ మొత్తం సి. సి కెమెరాల పర్యవేక్షణలో దేహదారుఢ్య పరీక్షల నిర్వహణకు చర్యలు తీసుకుంటామని వెల్లడించారు. అభ్యర్థులు ఆత్మస్థైర్యంతో విజయం కోసం కృషి చేయాలని సూచించారు. ఉద్యోగాలు ఇప్పస్తామంటూ మాయ మాటలు చెప్పే వారి మాటలు నమ్మి మోసపోవద్దు అని అన్నారు. దేహదారుఢ్య పరీక్షలు నిర్వహించే మైదానంలో సాంకేతిక, ఇతర సౌకర్యాలకు గురించి సిబ్బందికి తగిన ఆదేశాలు జారీ చేశారు. ఈ కార్యక్రమంలో డీఎస్పీలు నరసింహ రెడ్డి,ట్రాఫిక్ సిఐ శ్రీను, ఆర్. ఐ లు హరిబాబు, శ్రీను,సంతోష్ ,యస్. ఐ రాజశేఖర్ రెడ్డి,టెక్నికల్ టీం సభ్యులు, పాల్గొన్నారు.

# రాజీ మార్గంతోనే కేసుల పరిష్కారం

- జిల్లా ప్రధాన న్యాయమూర్తి డి. రాజేష్ బాబు
- జాతీయ లోక్ అదాలత్‌కు విశేష స్పందన




నాగర్‌కర్నూల్, ఫిబ్రవరి 11, మనం న్యూస్: చాలాకాలంగా పరిష్కారం కాని కేసులు జాతీయ లోక్ అదాలత్ ద్వారా ఇరువర్గాల సమ్మతితో కక్షిదారులు రాజీ అయ్యారని జిల్లా ప్రధాన న్యాయమూర్తి, జిల్లా న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్ డి. రాజేష్ బాబు అన్నారు. జాతీయ లోక్ అదాలత్‌లో భాగంగా జిల్లాలోని నాగర్ కర్నూల్, కల్వకుర్తి, కొల్లాపూర్, అచ్చంపేట కోర్టుల్లో 6 బేంచీలు ఏర్పాటు చేసి మొత్తం 1869 కేసులు పరిష్కరించి,61 లక్షల 567 రూపాయలను కక్షిదారులకు అందించి, కేసులను రాజీమార్గంలో పరిష్కారమైనట్లు నాగర్ కర్నూల్ జిల్లా న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్ డి రాజేష్ బాబు వెల్లడించారు. జాతీయ లోక్‌అదాలత్లో భాగంగా నాగర్ కర్నూల్, కల్వకుర్తి కొల్లాపూర్ మరియు అచ్చంపేట కోర్టుల్లో 6 బెంచీలు ఏర్పాటు చేసి 1817 క్రిమినల్ కేసుల పరిష్కారంతోపాటు 33 లక్షల 73 వేల 970 రూపాయలను కక్షిదారులకు అందజేయడం జరిగింది. 41 బ్యాంకు పి ఎల్ సి కేసులు పరిష్కరించి 27 లక్షల 26 వేల 597 రూపాయలను కక్షిదారులకు ఇప్పించడం జరిగింద న్నారు. 11 సివిల్ కేసులను పరిష్కరించినట్లు జిల్లా ప్రధాన జడ్జి రాజేష్ బాబు వివరించారు. అంతకుముందు జిల్లా కోర్టులో జరిగిన జాతీయ లోక్ అదాలత్ ప్రారంభ సమావేశంలో జిల్లా జడ్జి రాజేష్ బాబు మాట్లాడుతూ నాగర్ కర్నూలు జిల్లాలో చాలా కాలంగా పరిష్కారం కాకుండా 7390 కేసులు పెండింగ్లో ఉన్నాయన్నారు. వాటి వల్ల ఇరువర్గాలకు ఆర్థికంగా మానసికంగా ఎంతో నష్టం కలుగుతుందన్నారు. న్యాయ సహాయం.. అవసరమైన పేదవారికి సత్వర న్యాయ పరిష్కారం అందించాలనే ఉద్దేశ్యంతో 1987లో లోక్ అదాలత్ న్యాయ వ్యవస్థను నెలకొల్పిందన్నారు. కోర్టుల్లో కేసులు ఎంతో కాలంగా పెండింగ్‌లో ఉండిపోవడం, న్యాయం పొందడంలో జాప్యం జరుగుతున్న కారణంగా సత్వర న్యాయ పరిష్కారానికి ఈ లోక్ అదాలత్ వ్యవస్థను పెట్టడం జరిగిందన్నారు. జాతీయ న్యాయ సేవాధికార సంస్థకు సుప్రీంకోర్టు న్యాయమూర్తి, రాష్ట్ర న్యాయసేవాధికార సంస్థకు హైకోర్టు న్యాయ మూర్తి, జిల్లా న్యాయ సేవాధికార సంస్థకు జిల్లా ప్రధాన న్యాయమూర్తి చైర్మన్లుగా వ్యవహరిస్తార న్నారు. న్యాయ సహాయం అవసరమైన పేదవారికి ఆయా న్యాయ సేవాధికార సంస్థల ద్వారా సత్వర న్యాయం అందించడం లోక్‌అదాలత్ల ప్రధాన ధ్యేయమని జిల్లా జడ్జి తెలిపారు. మధ్యవర్తిత్వం ద్వారా ఇరుపక్షాలకు రాజీ మార్గం ద్వారా సమాన న్యాయం అందిస్తుందని, తద్వారా సమయంతో పాటు డబ్బు ఆదా అవుతుందని ఆయన పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా ప్రిన్సిపల్ సీనియర్ జడ్జి సబిత, జిల్లా ప్రిన్సిపల్ జూనియర్ జడ్జి స్వరూప, జిల్లా అదనపు ఎస్పీ రామేశ్వర్, జిల్లా బార్ అసోసియేషన్ అధ్యక్షులు శ్రీనివాస్ గుప్తా, బార్ జర్నల్ సెక్రెటరీ పర్వత్ రెడ్డి, కోర్టు సిబ్బంది కేశవరెడ్డి, న్యాయవాదులు, కక్షి దారులు, పోలీసులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ విప్‌గా పాడి కౌశిక్‌రెడ్డి...

-బీఆర్ఎస్ నాయకుల సంబరాలు



హుజూరాబాద్‌టౌన్, ఫిబ్రవరి 02,(మనం న్యూస్) : ఎమ్మెల్సీ పాడి కౌశిక్‌రెడ్డిని ప్రభుత్వ విప్‌గా నియమిస్తూ శనివారం రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ప్రభుత్వ విప్‌గా నియామకమైన పాడి కౌశిక్‌రెడ్డి సీఎం కేసీఆర్‌ను మర్యాద పూర్వకంగా కలుసుకున్నారు.ఈ సందర్భంగా పుష్పగుచ్ఛం అందించి అశీర్వచనాలు అందుకున్నారు.అనంతరం ఆయన మాట్లాడుతూ తనపై నమ్మకంతో ప్రభుత్వ విప్ పదవిని అందించినందుకు గాను మంత్రులు హరీష్‌రావు,గంగుల కమలాకర్, కొప్పుల ఈశ్వర్, రాష్ట్ర ప్రణాళి సంఘం ఉపాధ్యక్షులు బోయినపల్లి వినోద్‌కుమార్‌లకు కృతజ్ఞతలు తెలిపారు. పాడి కౌశిక్‌రెడ్డికి ప్రభుత్వ విప్‌గా నియామకమైనందుకు గాను పట్టణంలోని అంబేద్కర్ చౌక్ వద్ద బీఆర్ఎస్ నాయకులు స్వీట్లు పంచుతూ... టపాసులు కాల్చుతూ సంబరాలు జరుపుకున్నారు.

## సమాచార హక్కు వికాస సమితి నూతన క్యాలెండర్ ఆవిష్కరణ



నల్లగొండ, ఫిబ్రవరి 11 (మనం న్యూస్) : సమాచారం హక్కు వికాస సమితి ఆధ్వర్యంలో ముద్రించిన నూతన క్యాలెండర్ను శనివారం జెడ్పి కార్యాలయంలో జెడ్పి చైర్మన్ బండ నరేందర్ రెడ్డి, రాజ్యసభ సభ్యుడు బడుగు లింగయ్య యాదవ్, జిల్లా కలెక్టర్ వినయ్ కృష్ణారెడ్డి, జెడ్పి సీఈవో ప్రేమ్ కరణ్ రెడ్డి, గ్రంథాలయ చైర్మన్ రేగట్టే మల్లికార్జునరెడ్డి, సంస్థ వ్యవస్థాపకులు ఎర్రమాద కృష్ణారెడ్డి, కమిటీ సభ్యులతో కలిసి క్యాలెండర్ ఆవిష్కరణ చేశారు. అనంతరం కృష్ణారెడ్డి మాట్లాడుతూ ప్రజలందరికీ ప్రభుత్వ సమాచారం అందజేయడమే లక్ష్యంగా ఈ సంస్థను స్థాపించడం జరిగిందని అన్నారు. రాష్ట్ర గౌరవ సలహాదారుడు కోటగిరి దైవ దినం మాట్లాడుతూ ప్రభుత్వ నిధులు పథకాలు ప్రజలకు తెలియజేయడమే కాకుండా సమాజ సేవ కార్యక్రమాలు చేపడుతున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు బైరి సైదులు గౌడ్, రాష్ట్ర నాయకులు గండ మల్ల జయంత్, బోగరి రామకృష్ణ ,సాంబయ్యాచారి, చంద్రారెడ్డి, చిత్రం శ్రీనివాస్, పోలగోని సైదులు, కిరణ్ కుమార్, రామలింగయ్య, ప్రకాష్ ,విజయ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ ప్రసన్నాంజనేయ స్వామి సహితి గణపతి ధ్వజస్తంభ ప్రతిష్ఠాపన

### మహోత్సవానికి హాజరైన మంత్రి, ఎమ్మెల్యేలు





మోత్కూరు, ఫిబ్రవరి 11 (మనం న్యూస్) : మోత్కూరు మున్సిపాలిటీ పరిధిలోని ధర్మాపురం శనివారం శ్రీ ప్రసన్నాంజనేయ స్వామి సహిత, గణపతి, ధ్వజస్తంభ ప్రతిష్ఠాపన మహోత్సవం కార్యక్రమానికి రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గుంటకండ్ల జగదీష్ రెడ్డి, తుంగతుర్తి ఎమ్మెల్యే డా.గాదరి కిశోర్ కుమార్, నల్లగొండ ఎమ్మెల్యే కంచర్ల భూపాల్ రెడ్డి , రాష్ట్ర ఆయిల్ ఫెడ్ చైర్మన్ బి ఆర్ ఎస్ జిల్లా అధ్యక్షులు కంచర్ల రామకృష్ణారెడ్డి, ముఖ్య అతిధులుగా హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు ఈ సందర్భంగా ఆలయ కమిటీ పూజారులు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు అనంతరం ఆలయ నిర్మాణ దాతలు తాడూరి పద్మజ లక్ష్మారెడ్డి, వారి కుటుంబ సభ్యులు ముఖ్యఅతిథులను సన్మానించారు ఈ కార్యక్రమంలో నల్గొండ జిల్లా గ్రంధాలయ చైర్మన్ మల్లిఖార్జున్ రెడ్డి , నల్గొండ మున్సిపల్ చైర్మన్ మందడి సైదిరెడ్డి,మోత్కూర్ మున్సిపల్ చైర్పర్సన్ తీపి రెడ్డి సావిత్రి మేఘారెడ్డి మార్కెట్ కమిటీ చైర్మన్ కొనతం యాకూబ్ రెడ్డి జెడ్పిటిసి శారద సంతోష్ రెడ్డి ఎంపీపీ రచ్చ కల్పన లక్ష్మీనరసింహారెడ్డి, బి ఆర్ ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు పొన్నబోయిన రమేష్, పదో వార్డ్ కౌన్సిలర్ బొడ్డుపల్లి కళ్యాణ్ చక్రవర్తి, టిఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# యాదగిరి వాసుడికి ఘనంగా నిత్యారాధనలు



యాదగిరిగుట్ట, ఫిబ్రవరి 11(మనం న్యూస్): యాదగిరిగుట్ట లక్ష్మీనరసింహస్వామి సన్నిధిలో శనివారం నిత్య పూజా కైంకర్యాలు సాంప్రదాయ రీతిలో కొనసాగాయి. వేకువజామున సుప్రభాతం తో ఆరంభమైన నిత్యారాధనలు రాత్రివేళ శయనోత్సవంతో ముగిశాయి. గర్భాలయంలోని మూలమూర్తులను ప్రతిష్ట అలంకార మూర్తులను అర్చక స్వాములు వేదమంత్ర పఠనాలు మంగళ వాయిద్యాల నడుమ పంచామృతాలతో అభిషేకించారు. స్వామి అమ్మవారి సహస్రనాయ పఠణాలతో తులసీ దళాలు సమర్పించారు. అష్టభుజి ప్రాకారమండపంలో విశ్వక్సేనుడికి తొలి పూజలతో సుదర్శన నారసింహహోమం, నిత్య తిరుకల్యాణ పర్వాలు ఆగమశాస్త్ర రీతిలో చేశారు. ఉదయం నుంచి రాత్రి వరకు ఉత్సవమూర్తుల చెంత సువర్ణ పుష్పార్చన, అష్టోత్తర పూజల్లో పాల్గొని మొక్కులు చెల్లించుకున్నారు. కొండపైన రామలింగేశ్వరుని ముఖమండపంలో స్పటిక రామలింగేశ్వరునికి శైవాగమ పద్ధతిలో పూజలు కొనసాగాయి. కొండ కింద సత్యనారాయణ స్వామి వ్రత పూజలు ఘనంగా నిర్వహించారు, సాయంత్రం స్వామివారి జోడు సేవోత్సవమును కన్నుల పండువగా నిర్వహించారు.



అనుబంధ పాత లక్ష్మీనరసింహస్వామి సన్నిధిలో నిత్య పూజా కైంకర్యాలు ఆగమశాస్త్ర పద్ధతిలో కొనసాగాయి. శని, ఆదివారాలు సెలవు దినాలు కావడంతో స్వామివారిని దర్శించుకునేందుకు రాష్ట్రం నలుమూలల నుండి అధిక సంఖ్యలో భక్తులు వస్తున్నారు.

**స్వామివారి నిత్యరాబడి...**

యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారికి వివిధ శాఖల నుండి రూ.29,68,706ఆదాయం వచ్చినట్లు ఆలయ అధికారులు తెలిపారు.

## శాసనమండలి చీఫ్ విప్‌గా భాను ప్రసాదరావు



కరీంనగర్ బ్యూరో, ఫిబ్రవరి 11 (మనం న్యూస్): తెలంగాణ శాసనమండలి చీఫ్ విప్‌గా కరీంనగర్ ఎమ్మెల్సీ తానిపర్తి భానుప్రసాద్‌రావును నియమిస్తూ రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి శనివారం ఉత్తర్వులు జారీ చేశారు. పెద్దపల్లి జిల్లాకు చెందిన భాను ప్రసాదరావు ఇప్పటి వరకు మూడుసార్లు ఎమ్మెల్సీగా గెలుపొంది, గతంలో శాసనమండలి విప్‌గా పనిచేశారు. ఆయన నియామకం పట్ల పెద్దపల్లి బిఆర్ఎస్ ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు హర్షం వ్యక్తం చేశారు.

# ఆట ఆరంభం...

**-దొమ్మాటలో ప్రారంభమైన మండల స్థాయి క్రికెట్ టోర్నమెంట్**

**-శ్రీగురుదత్త పీఠం చారిటబుల్ ట్రస్టు ఆధ్వర్యంలో నిర్వహణ**

**-గ్రామీణ యువకులు క్రీడల్లో రాణించాలి**

**-ట్రస్టు వ్యవస్థాపకులు కొడకండ్ల శ్రీరామ్‌చరణ్ శర్మ**

దౌల్తాబాద్, ఫిబ్రవరి 11, మనం న్యూస్ః మహాశివరాత్రి పురస్కరించుకొని గ్రామీణ ప్రాంత యువకుల్లోని నైపుణ్యాన్ని వెలికితీసేందుకు క్రికెట్ టోర్నమెంట్ నిర్వహించడం జరుగుతుందని శ్రీగురుదత్త పీఠం చారిటబుల్





ట్రస్టు వ్యవస్థాపకులు కొడకండ్ల శ్రీరామ్ చరణ్ శర్మ అన్నారు. శనివారం దౌల్తాబాద్ మండల పరిధిలోని దొమ్మాట గ్రామంలో శ్రీగురుదత్త పీఠం చారిటబుల్ ట్రస్టు వ్యవస్థాపకులు శ్రీరామ చరణ్ శర్మ క్రికెట్ టోర్నమెంట్‌ను సర్పంచ్ పూజిత వెంకట్‌రెడ్డితో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈనెల 11, 12, 13, 14 తేదీలలో జరగనున్న మండల స్థాయి క్రికెట్ టోర్నమెంట్‌లో 14 టీమ్‌లు పాల్గొననున్నాయన్నారు. క్రీడాకారులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా పెద్ద ఎత్తున ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. ప్రతి జట్టుకు క్రీడా దుస్తులు, భోజన సౌకర్యాలు కల్పించడం జరుగుతుందన్నారు. మొదటి రోజైన శనివారం దొమ్మాట



శేర్‌పల్లిబందారం టీమ్‌లు తలపడగా దొమ్మాట టీమ్ విజయం సాధించింది. రెండవ మ్యాచ్‌లో దొమ్మాట, హైమద్‌నగర్ టీమ్‌లు పోటీ పడగా హైమద్‌నగర్ టీమ్ విజయం సాధించింది, అదేవిధంగా మూడవ మ్యాచ్‌లో సూరంపల్లి, తిరుమలాపూర్ జట్లు తలపడగా సూరంపల్లి జట్టు విజయం సాధించింది. స్థానికంగా క్రికెట్ టోర్నమెంట్ జరుగుతుండడంతో పెద్ద ఎత్తున ప్రజలు, ప్రజాప్రతినిదులు, క్రీడాభిమానులు అక్కడికి చేరుకొని క్రీడా ప్రాంగణంలో కేరింతలు, అరుపులతో సందడి చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ క్రీడల్లో గెలుపు ఓటములు సహజమేనని, గెలిచిన వారు మరిన్ని విజయాలు సాధించేందుకు కృషి చేయాలని, ఓడిన వారు ఓటమిని గుణపాఠంగా తీసుకొని మరిన్ని మెలకువలతో తర్వాత మ్యాచ్‌లలో తమ ప్రతిభ చాటాలన్నారు. అనంతరం జెడ్పీటిసి రణం జ్యోతి శ్రీనివాస్ గౌడ్ ఉత్తమ ప్రతిభ కనబరిచిన వారికి మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్ బహుమతులు అందజేశారు. నేడు జరగబోయే మ్యాచ్‌లకు సంబంధించిన జట్ల వారు ఉదయం 8 గంటల వరకు క్రీడా మైదానంలో అందుబాటులో ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో గాజులపల్లి సర్పంచ్ అప్పవారు శ్రీనివాస్, దొమ్మాట ఉప సర్పంచ్ సింహాచలంతోపాటు పాలకవర్గం తదితరులు పాల్గొన్నారు.

# సిద్దిపేట

## కరెంటు కోతలతో ఆగమైతున్న రైతన్నలు

**-మండల కేంద్రంలోని సబ్‌స్టేషన్ ముందు రైతుల ధర్నా**



కొమురవెల్లి, ఫిబ్రవరి 11, మనం న్యూస్ః కొమురవెల్లి మండలంలో పలు గ్రామాల్లో గత నాలుగు రోజుల నుండి అనధికారికంగా కరెంటు కోతలు విధించడం పట్ల చిన్న సన్నకారు రైతులు ఆగమైతున్నారు. శనివారం రోజున స్థానిక మండల కేంద్రంలోని సబ్ స్టేషన్ ముందు రోడ్డుపై బైఠాయించి ధర్నా నిర్వహించారు. వరి పొలాలకు, పశువులకు నీళ్లు లేక చాలా ఇబ్బందులు పడుతున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా ప్రభుత్వం రైతుల నుండి వస్తున్న వ్యతిరేకతను గమనించి వెంటనే నిరంతర విద్యుత్‌ను అందించాలని, అనధికారిక కరెంటు కోతలు విధించరాదని డిమాండ్ చేశారు. రైతులకు అన్యాయం జరిగితే ఊరుకునేది లేదని, ప్రభుత్వం నిరంతరాయంగా త్రీఫేస్ కరెంటు అందించాలని వారు కోరారు. లేనిపక్షంలో మండల వ్యాప్తంగా రైతులతో కలిసి ధర్నాలు, రాస్తారోకోలు చేస్తామని హెచ్చరించారు.

## ఘనంగా జనగామ ఎమ్మెల్యే జన్మదిన వేడుకలు

**మల్లన్న ఆలయంలో కో ఆర్డినేటర్**

**డా. గుజ్జ సంపత్‌రెడ్డి ప్రత్యేక పూజలు**



కొమురవెల్లి, ఫిబ్రవరి 11, మనం న్యూస్ః కొమురవెల్లి మండల కేంద్రం లోని శ్రీ మల్లికార్జున స్వామి వారి ఆలయంలో జనగామ ఎమ్మెల్యే ముత్తిరెడ్డి యాదగిరిరెడ్డి జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఆయన జన్మదినం సందర్భంగా జనగామ కో ఆర్డినేటర్ గుజ్జ సంపత్‌రెడ్డి, ఆలయ ఛైర్మన్ గీస బిక్షపతి, జెడ్పిటిసి సిలువేరి సిద్దప్పలు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారికి ఆలయ అర్చకులు ఘన స్వాగతం పలికి ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థ ప్రసాదాలు అందజేశారు. అనంతరం సంపత్‌రెడ్డి మాట్లాడుతూ ప్రజలందరి దీవెనలతో మల్లన్న ఆశీస్సులతో జనగామ ఎమ్మెల్యే ముత్తిరెడ్డి యాదగిరిరెడ్డి ఆయురారోగ్యాలతో ఉండాలని కోరుకుంటున్నామన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు నర్రా రఘువీరారెడ్డి, సౌజన్యరెడ్డి, తెరాస నాయకులు ఏర్పుల మహేష్, కొమురవెల్లి 12వ వార్డు సభ్యురాలు ఉప్పల నాగరాణి, అశోక్‌రాజు తదితరులు పాల్గొన్నారు.

## అన్ని రంగాల అభివృద్ధే ప్రభుత్వ ధ్యేయం

**- పలు అభివృద్ధి పనులకు బీఆర్ఎస్ నాయకుల భూమిపూజ**

మిరుదొడ్డి, ఫిబ్రవరి 11, మనం న్యూస్ః అన్ని రంగాల అభివృద్ధే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తుందని ఎంపిపి గజ్జల సాయిలు, ఏఎంసి ఛైర్మన్ వల్లాల సత్యనారాయణ, తెరాస జిల్లా నాయకులు సూకూరి లింగంలు అన్నారు. శనివారం మిరుదొడ్డి మండల కేంద్రంలో ప్రజాప్రతినిధులతో కలిసి రూ. 5 లక్షలతో ఎస్సీ మాల అంబేద్కర్ యువజన సంఘ నిర్మాణానికి, రూ. 5 లక్షలతో మురికికాలువల నిర్మాణానికి భూమిపూజ చేశారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ ఎంపి నిధులతో నిర్మాణ పనులు చేపట్టడం జరుగుతుందన్నారు. దుబ్బాక నియోజకవర్గ అభివృద్ధే లక్ష్యంగా ఎంపి కొత్త ప్రభాకర్‌రెడ్డి కృషి చేస్తున్నారన్నారు. అన్ని వర్గాల ప్రజలకు రాష్ట్ర ప్రభుత్వం సముచిత స్థానం కల్పిస్తుందన్నారు. ప్రజల సంక్షేమమే ధ్యేయంగా రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టడం జరిగిందన్నారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలు సద్వినియోగం చేసుకొని ఆర్థికంగా ఎదగాలన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ రాములు, ఎంపిటిసి నర్సింలు, టీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు తోట అంజిరెడ్డి, ఏఎంసి వైస్ ఛైర్మన్ మల్లేశం, మాజీ ఏఎంసి ఛైర్మన్ నంట బాపురెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు దేవరాజు, అంబేద్కర్



యువజన సంఘం నాయకులు మద్దెల రాజేశం, దార మల్లయ్య, దార స్వామి, మహేష్, చంద్రం, నితిన్, అంజయ్య, రాములు, మల్లేశం, శేఖర్‌తోపాటు తదితరులు పాల్గొన్నారు.

## మైనార్టీ పాఠశాలలో అడ్మిషన్‌లకై నూతన పంథా

**-క్యాలెండర్ ఆవిష్కరించిన సెక్రటరీ షఫీఉల్లా**



దుబ్బాక, ఫిబ్రవరి 11, మనం న్యూస్ః దుబ్బాక పట్టణంలోని మైనార్టీ గురుకుల పాఠశాలలో 2023-2024 విద్యా సంవత్సరానికి ఒక్కసీటు కూడా ఖాళీగా ఉండకుండా అడ్మిషన్‌లు పొందేందుకు అధికారులు నూతన పంథాను అవలంభిస్తున్నారు. ఇందులో భాగంగా శుక్రవారం మైనార్టీ కేంద్ర కార్యాలయంలో దుబ్బాక మైనార్టీ గురుకుల పాఠశాల, కళాశాలకు సంబంధించిన క్యాలెండర్‌ను గురుకులాల సెక్రటరీ షఫీఉల్లా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇటీవల దుబ్బాక మైనార్టీ పాఠశాలను సందర్శించిన సమయంలో అక్కడ నిర్వహి స్తున్న కార్యక్రమాలు, విద్యార్థులకు అందిస్తున్న వసతులు చాలా బాగున్నాయని ప్రశంసించారు. ఈ విద్యా సంవత్సరం ఐదవ తరగతి, ఇంటర్మీడియట్‌లో అడ్మిషన్‌లలో ఖాళీ ఉండకుండా, పదవ తరగతి, ఇంటర్మీడియట్‌లో మంచి ర్యాంకులు సాధించాలని వారు సూచంచారు. ఈ కార్యక్రమంలో జాయింటె సెక్రటరీ లియాఖత్, మెదక్ డిఐఓ నయీముద్దీన్, దుబ్బాక మైనార్టీ కళాశాల ప్రిన్సిపల్ విమలారెడ్డి, డిప్యూటీ వార్డెన్ హమీద్ తదితరులు పాల్గొన్నారు.

## సీజనల్ వ్యాధులు రాకుండా దోమల యాంటీ లార్వా ద్రావణం పిచికారి చేసిన మున్సిపల్ సిబ్బంది





పెబ్బేరు, ఫిబ్రవరి 11, మనం న్యూస్: పెబ్బేరు పట్టణంలో వనపర్తి జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ ఆదేశానుసారం పెబ్బేరు మున్సిపల్ పరిధిలోని 4 వ,5 వ,6వ వార్డులలో దోమల వల్ల సీజనల్ వ్యాధులు ప్రబలే అవకాశం ఉండడంతో వాటి అభివృద్ధి జరగకుండా యాంటీలార్వా ద్రావణాన్ని మున్సిపల్ సిబ్బంది పిచికారి చేశారు.కాలనీ ప్రజలకు పరిసరాలను ఎప్పటికప్పుడు పరిశుభ్రంగా ఉంచాలని అధికారులు ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్-పర్సన్ ఎద్దుల కరుణశ్రీ సాయినాథ్, మున్సిపల్ 5వ వార్డ్ కౌన్సిలర్ గోపిబాబు,6 వ వార్డ్ కౌన్సిలర్ రామకృష్ణ, మేనేజర్ గణేష్ బాబు, శానిటరి ఇన్స్పెక్టర్ ఉమ మహేశ్వర్ రెడ్డి,కాలనీ పెద్దలు మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

## శ్రీ చైతన్య విద్యార్థుల సస్యభారత్ కార్యక్రమం



మహబూబాబాద్ టౌన్, ఫిబ్రవరి 11 (మనం న్యూస్) : మహబూబాబాద్ జిల్లాలో ప్రతిష్టాత్మకమైన మల్యాల లోని జీవిఆర్ రీసెర్చ్ సెంటర్లో శ్రీ చైతన్య విద్యార్థులు సస్యభారత కార్యక్రమం నిర్వహించడం జరిగింది. విద్యార్థులకు కేవలం తరగతి బోధన మాత్రమే కాకుండా అన్ని రంగాలపై అవగాహన కార్యక్రమం స్మార్ట్ లివింగ్ ప్రోగ్రాం ద్వారా సస్యభారత్ కార్యక్రమాన్ని తీసుకొని క్షేత్రీయ స్థాయిలో రైతుల జీవన విధానం మరియు వారు దేశానికి చేస్తున్న సేవలను అవగాహన చేసుకోవడానికి జేవీఆర్ రీసెర్చ్ సెంటర్ కి వెళ్లి స్వయంగా వీక్షించి ప్రత్యక్ష అనుభూతిని పొందారు. ఈ కార్యక్రమంలో భాగంగా విద్యార్థులు రైతులతో ,సైంటిస్టులతో నేరుగా మాట్లాడి వారు చేస్తున్న వ్యవసాయ రంగ సేవలను, వారు పండించే పంటలను వాటి సేంద్రియే విధానాలను పండిస్తున్న పలు రకాల పంటల కాలాలను రైతులు యొక్క ప్రాముఖ్యతను తెలుసుకొని చాలా ఆనందాన్ని వ్యక్తపరిచారు అంతేకాకుండా ప్రస్తుత కాలానికి అనుగుణంగా వస్తున్న ఆహారపు అలవాట్లకు ప్రస్తుత జనం అవలంబిస్తున్న పాశ్చాత్య ఆహారపు అలవాట్లు వాటి వల్ల వచ్చే నష్టాలను తెలుసుకొని సేంద్రియ పంట ద్వారా వచ్చే ఫలాల పట్ల లాభాలను తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల చైర్మన్ శ్రీ మల్లెంపాటి శ్రీధర్ ,డైరెక్టర్ శ్రీవిద్య, డీజీఎం చేతన్, ఆరే జయ ప్రకాష్, జేపీసీ నాగేంద్ర, వైస్ ప్రిన్సిపల్ భార్గవి, డి లక్ష్మీనారాయణ, ఏవో సుధాకర్, సిసిఐ ఇన్చార్జ్ ఉపేందర్ తో పాటు ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలకు మహర్ధశ

**-మరమ్మత్తులకు రూ.22 లక్షలు మంజూరు**

**-ఎంపిపి సంధ్య, జెడ్పీటిసి జ్యోతి**





దౌల్తాబాద్, ఫిబ్రవరి 11, మనం న్యూస్ః దౌల్తాబాద్ మండల పరిధిలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలకు మహర్ధశ రానుంది. ఎంతో కాలంగా అరకొర వసతులు, సరైన నిర్వహణలేకుండా ఉన్న ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల మరమ్మత్తులకు రూ. 22 లక్షల నిధులు మంజూరైనట్లు ఎంపిపి సంధ్య, జెడ్పీటిసి జ్యోతి ఒక ప్రకటనలో తెలిపారు. దౌల్తాబాద్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం మరమ్మత్తులకు రూ. 22 లక్షలు, ఇందుప్రియాల్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం మరమ్మత్తులకు రూ. 38 లక్షలు మంజూరైనట్లు వారు తెలిపారు. నిధుల మంజూరు వారు మంత్రి హరీష్‌రావు, ఎంపి ప్రభాకర్‌రెడ్డిలకు ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ స్వరాష్ట్రంలో మంత్రి హరీష్‌రావు సారధ్యంలో గ్రామీణ ప్రాంతాల ప్రజలకు ప్రభుత్వాసుపత్రుల్లో అన్ని రకాల వైద్య సేవలు అందించేందుకు ప్రభుత్వం అన్ని రకాల చర్యలు తీసుకుంటుందన్నారు. ప్రజల సౌకర్యార్థం ఆసుపత్రుల్లో మెరుగైన వసతుల కల్పనకు ఈ నిధులు దోహదపడుతాయని, ఆసుపత్రులను మరింత సుందరంగా తీర్చిదిద్దేందుకు దోహదం చేస్తుందన్నారు. ఈ సందర్భంగా నిధులు మంజూరు చేయడం పట్ల మండల ప్రజల పక్షాన మంత్రి హరీష్‌రావు, ఎంపి ప్రభాకర్‌రెడ్డిలకు కృతజ్ఞతలు తెలుపుతున్నామన్నారు.

## హమర ప్రసాద్‌కు జీవితఖైదు శిక్ష విధించాలి



మిరుదొడ్డి, ఫిబ్రవరి 11, మనం న్యూస్ః భారత రాజ్యాంగ నిర్మాత డా. బి.ఆర్. అంబేద్కర్‌పై అనుచిత వ్యాఖ్యలు చేసిన హమర ప్రసాద్‌కు జీవిత ఖైదుగా శిక్ష విధించాలని మాలమహానాడు జిల్లా నాయకులు నితిన్ డిమాండ్ చేశారు. శనివారం మాలమహానాడు సంఘ సభ్యులతో కలిసి మిరుదొడ్డి మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ అంబేద్కర్ రాసిన రాజ్యాంగం అమలులోకి వచ్చిన తర్వాతనే దేశంలో మనిషికి విలువలు పెరిగాయన్నారు. అంబేద్కర్‌ను అవమానించడం సరికాదన్నారు. డా. బి.ఆర్. అంబేద్కర్‌పై విమర్శలు చేస్తే సహించేది లేదన్నారు. ఈ సమావేశంలో సంఘ సభ్యులు దార మల్లయ్య, దార స్వామి, నక్క రాములు, చంద్రం తదితరులు ఉన్నారు.

## బిజేపీకి పటిష్ట పునాదులు వేసిన పండిట్ దీన్ దయాల్ ఉపాధ్యాయ

**ఓబీసీ మోర్చా రాష్ట్ర అధికార ప్రతినిధి బి. శ్రీశైలం**

వనపర్తి, ఫిబ్రవరి 11, మనం న్యూస్: భారతీయ జనతా పార్టీకి పటిష్ట పునాదులు వేసిన పండిట్ దీన్ దయాళ్ ఉపాధ్యాయ అని ఓబీసీ మోర్చా రాష్ట్ర అధికార ప్రతినిధి బి. శ్రీశైలం అన్నారు.వనపర్తి జిల్లా కేంద్రంలో ని బీజేపీ జిల్లా పార్టీ కార్యాలయంలో శనివారం పట్టణ అధ్యక్షులు బి.రామ్మోహన్ అధ్యక్షతన భారతీయ జనసంఘ్ వ్యవస్థాపకులు పండిట్ దీన్ దయాల్ ఉపాధ్యాయ బలిదాన్ దివస్ .సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఓబీసీ మోర్చా రాష్ట్ర అధికార ప్రతినిధి బి శ్రీశైలం మాట్లాడుతూ 1916 సెప్టెంబర్ 25న అతి సామాన్య కుటుంబంలో జన్మించిన దీన్ దయాల్ ఉపాధ్యాయ బాల్యం నుండే రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ లో ప్రచార జీవితం ప్రారంభించి 1951లో జనసంఘ్ ఆవిర్భావంలో డా. శ్యామ ప్రసాద్ ముఖర్జీ కోరిక మేరకు ఆర్ఎస్ఎస్ నుండి రాజకీయ క్షేత్రం జనసంఘ్ ప్రచారక్‌గా ప్రారంభించి కొంతకాలానికి అఖిల భారత అధ్యక్షులుగా రైలులో పాట్నాకు ప్రయాణిస్తున్న దీన్ దయాళ్ నాటి ప్రధాని నెహ్రూ మరియు కాంగ్రెస్



పన్నిన పన్నాగంలో అనుమానాస్పదంగా మరణించడం జరిగిందని పేర్కొన్నారు. భారత ప్రధానమంత్రి నరేంద్ర మోడీ సారధ్యంలోని కేంద్ర ప్రభుత్వం ఆత్మనిర్భార్,అంత్యోదయ భావాలతో అనేక పథకాల రూపకల్పనతో పేదలకు సంక్షేమ ఫలాలు అందాలని ఆర్థిక స్వావలంబన సాధించాలని కృషి చేస్తుందని, అంత్యోదయ విధానాన్ని అమలు చేయడంలో ఉజ్వల యోజన,జన్ ధన్ ఖాతాలు, ప్రధానమంత్రి ఆవాస్, గ్రామీణ సడక్, స్వచ్ఛభారత్ మిషన్, దీన్ దయాల్ గ్రామ జ్యోతి, కౌశల్, సుకన్య సమృద్ధి యోజన, బేటి పడవ బేటి బచావో బేటి బచావో బేటి పడావో లాంటి పథకాలతో సబ్ కా సాత్ సబ్ కా వికాస్ సబ్ కా విశ్వాస్ నినాదంతో అందరికీ లక్ష్యాల పలాలు అందించాలన్న దృఢ సంకల్పంతో ముందుకు సాగుతుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు ఏ.సీతారాములు, జిల్లా అధికార ప్రతినిధి,మీడియా ఇంచార్జ్ పెద్దిరాజు, ఎస్సీ మోర్చా జిల్లా అధ్యక్షులు ఆగపోగు కుమార్, సీనియర్ నాయకులు ద్వారపోగు నారాయణ, అసెంబ్లీ కో కన్వీనర్ దాసరాజు ప్రవీణ్, కంటెస్టెడ్ కౌన్సిలర్ నందిమూల రవి, ఐటి సెల్ జిల్లా కన్వీనర్ విజయ్ కుమార్ప,ట్టణ ప్రధాన కార్యదర్శి మామిళ్ళపల్లి రాయన్న, చుక్క సతీష్ తదితరులు పాల్గొన్నారు.

## క్రికెట్ ఫ్యాన్స్‌కు బ్యాడ్ న్యూస్



న్యూఢిల్లీ: క్రికెట్ ఫ్యాన్స్‌కు బ్యాడ్ న్యూస్: మినీ ఐపీఎల్‌గా పరిగణించబడే సౌతాఫ్రికా టీ20 లీగ్ ఇనాగురల్ ఎడిషన్ (2023) ఫైనల్ మ్యాచ్ వాయిదా పడింది. ఎడతెరిపి లేని వర్షం, ప్రతికూల వాతావరణం కారణంగా జొహన్స్‌బర్గ్ వేదికగా ఇవాళ (ఫిబ్రవరి 11) జరగాల్సిన మ్యాచ్‌ను రిజర్వ్ డే అయిన రేపటికి (ఫిబ్రవరి 12) వాయిదా వేస్తున్నట్లు లీగ్ కమీషనర్ గ్రేమ్ స్మిత్ అధికారికంగా ప్రకటించారు. ఫైనల్ మ్యాచ్ రేపు మధ్యాహ్నం 1:30 గంటలకు ప్రారంభమవుతుందని స్మిత్ వెల్ల డించారు. స్థానిక వాతావరణ శాఖ ముందస్తు సమాచారం మేరకు రేపు వర్షం కురిసే అవకాశాలు తక్కువగా ఉన్నాయని తెలుస్తోంది. కాగా, ఢిల్లీ క్యాపిటల్స్ (ఐపీఎల్) యాజమాన్యం కొనుగోలు చేసిన ప్రిటోరియా క్యాపిటల్స్.. సన్‌రైజర్స్ హైదరాబాద్ యాజమాన్యంలోని సన్‌రైజర్స్ ఈస్టర్న్ కేప్ ఫ్రాంఛైజీలు తొట్టతొలి ఎస్‌ఏ20 లీగ్ ఫైనల్‌కు చేరుకున్న విషయం తెలిసిందే. తొలి సెమీఫైనల్లో పార్ల్ రాయల్స్(రాజస్తాన్ రాయల్స్)ను మట్టికరిపించి క్యాపిటల్స్.. రెండో సెమీఫైనల్లో జోబర్గ్ సూపర్ కింగ్స్ (చెన్నై సూపర్ కింగ్స్)పై విజయం సాధించి సన్‌రైజర్స్ తుదిపోరుకు అర్హత సాధించాయి. పలు మార్పులు చేర్పుల తర్వాత సన్‌రైజర్స్, క్యాపిటల్స్ పూర్తి జట్లు ఇలా ఉన్నాయి. సన్‌రైజర్స్ ఈస్టర్న్ కేప్: ఆడమ్ రొస్సింగ్టన్ (వికెట్ కీపర్), టెంబా బవుమా, జోర్డాన్ హెర్మన్, ఎయిడెన్ మార్క్రమ్ (కెప్టెన్), ట్రిస్టన్ స్టబ్స్, జోర్డన్ కాక్స్, మార్కో జన్సెన్, బ్రైడన్ కార్స్, బార్ట్‌మన్, రోల్ఫ్ వాన్ డెర్ మెర్వ్, సిసండ మగాలా, జెజె స్మట్స్, జేమ్స్ ఫుల్లర్, అయబెలేల క్వమేన్, మెసన్ క్రేన్, సరల్ ఎర్వీ, మార్కస్ ఆకెర్మెన్, జునైద్ దావూద్ ప్రిటోరియా క్యాపిటల్స్: ఫిలిప్ సాల్ట్, కుశాల్ మెండిస్, థెయునిస్ డి బ్రూన్, రిలీ రొస్సో, కొలిన్ ఇంగ్రామ్, జేమ్స్ నీషమ్, ఈథన్ బోష్, సెనూరన్ ముత్తుస్వామి, మిగేల్ ప్రిటోరియస్, ఆదిల్ రషీద్, అన్రిచ్ నోర్జే, డేరిన్ డుపావిల్లోన్, జాషువ లిటిల్, విల్ జాక్స్, వేన్ పార్నెల్, క్లైడ్ ఫోర్టిన్, కెమరూన్ డెల్పోర్ట్, షాన్ ఓన్ బర్గ్, మార్కో మరియాస్, షేన్ డాడ్స్వెల్

### ప్రపంచ టెస్టు ఛాంపియన్‌షిప్‌లో

# ‘ఫైనల్’కు దగ్గరైన టీమ్‌ఇండియా

న్యూఢిల్లీ: ప్రతిష్ఠాత్మక బోర్డర్-గావస్కర్ ట్రోఫీని టీమ్‌ఇండియా ఘనంగా ఆరంభించింది. తొలి టెస్టులో ఆది నుంచే పట్టుబిగించిన రోహిత్ సేన.. ఆస్ట్రేలియాపై ఇన్నింగ్స్ 132 పరుగుల తేడాతో అద్భుత విజయం సాధించింది. ఈ విజయంతో ప్రపంచ టెస్టు ఛాంపియన్‌షిప్ ఫైనల్ పోరుకు భారత జట్టు మరింత దగ్గరైంది. ప్రపంచ టెస్టు ఛాంపియన్‌షిప్ పాయింట్ల పట్టికలో రెండో స్థానంలో ఉన్న టీమిండియా గెలుపు శాతం నాగ్‌పూర్ టెస్టుకు ముందు 58.93గా ఉండగా.. నేటి విజయంతో అది 61.67 శాతానికి పెరిగింది. ఇక ఈ పాయింట్ల పట్టికలో అగ్రస్థానంలో ఉన్న ఆసీస్ గెలుపు శాతం 75.56 నుంచి 70.83కు పడిపోయింది. గత డబ్ల్యూటీసీ ఫైనల్లో న్యూజిలాండ్ చేతిలో ఓడి రన్నరప్‌గా నిలిచిన టీమ్‌ఇండియా.. ఈసారి ఫైనల్ బెర్తును ఖరారు చేసుకోవాలంటే బోర్డర్ గావస్కర్ ట్రోఫీ సిరీస్‌లోని



మిగతా మూడు మ్యాచ్‌లలో కనీసం రెండింట విజయం సాధించాలి.మరోవైపు ఈ పాయింట్ల పట్టికలో శ్రీలంక (53.33 శాతం), దక్షిణాఫ్రికా (48.72) వరుసగా మూడు, నాలుగు స్థానాల్లో ఉన్నాయి. అయితే ఈ జట్ల ‘ఫైనల్’ అవకాశాలు కూడా బోర్డర్-గావస్కర్ ట్రోఫీ సిరీస్ ఫలితంపైనే ఆధారపడి ఉన్నాయి. ఒకవేళ, ఈ సిరీస్‌లో ఆసీస్ జట్టు పుంజుకుని 2-2తో విజయం సాధించి.. అటు న్యూజిలాండ్‌తో సిరీస్‌ను శ్రీలంక 2-0తో గెలిస్తే.. భారత్ ఫైనల్ పోరుకు దూరమయ్యే అవకాశాలున్నాయి. ఇక ఇంగ్లాండ్, వెస్టిండీస్, పాకిస్థాన్, న్యూజిలాండ్, బంగ్లాదేశ్ జట్లు ఇప్పటికే ఫైనల్ రేసు నుంచి వైదొలిగాయి.నాగ్‌పూర్ వేదికగా జరిగిన తొలి టెస్టులో టీమ్‌ఇండియా ఆల్రౌండ్ ప్రదర్శనతో అదరగొట్టింది. కెప్టెన్ రోహిత్ శర్మ శతకానికి తోడు అక్షర్ పటేల్, జడేజా మెరుపులు మెరిపించడంతో తొలి ఇన్నింగ్స్‌లో భారత జట్టు 400 పరుగులు చేసింది. అంతకుముందు భారత స్పిన్నర్ల ధాటికి ఆసీస్ తొలి ఇన్నింగ్స్‌లో 177 పరుగులు చేయగా.. రెండో ఇన్నింగ్స్‌లో 91 పరుగులకే కుప్పకూలింది. దీంతో ఇన్నింగ్స్ 132 పరుగుల తేడాతో రోహిత్ సేన విజయం సాధించి సిరీస్‌లో 1-0తో ఆధిక్యంతో నిలిచింది.

## టీమ్‌ఇండియాలో ‘ఆర్ఆర్ఆర్’..
## సచిన్ చెప్పిన ఆ ముగ్గురూ ఎవరంటే..



న్యూఢిల్లీ: బోర్డర్-గావస్కర్ ట్రోఫీలో భాగంగా నాగ్‌పూర్‌లో జరిగిన తొలి టెస్టులో ఆల్రౌండ్ ప్రదర్శనతో టీమ్‌ఇండియా అదరగొట్టింది. ఇన్నింగ్స్ 132 పరుగుల తేడాతో ఘన విజయం సాధించింది. బ్యాటర్లు విజృంభించడంతో తొలి ఇన్నింగ్స్‌లో 400 పరుగులు చేసిన రోహిత్ సేన.. అంతకుముందు స్పిన్నర్ల మాయాజాలంతో ఆసీస్‌ను177 పరుగులకే కుప్ప కూల్చింది. ఈ నేపథ్యంలో దిగ్గజ క్రికెటర్ సచిన్ టెండూల్కర్ టీమ్‌ఇండియాను మెచ్చుకుంటూ ట్వీట్ చేశాడు. భారత జట్టులో ‘ఆర్ఆర్ఆర్’ ఉన్నారంటూ కొనియాడాడు. ఇంతకీ సచిన్ పేర్కొన్న ఆ ముగ్గురు ఆటగాళ్లు ఎవరంటే..‘కెప్టెన్ రోహిత్ శర్మ, ఆల్రౌండర్లు రవీంద్ర జడేజా, రవిచంద్రన్ అశ్విన్ తొలి టెస్టులో భారత ఆధిక్యానికి బాటలు వేశారు. రోహిత్ సెంచరీతో ముందుండి నడిపించగా.. అశ్విన్, జడేజా కీలకమైన బ్రేక్‌త్రూ అందించారు’ అని సచిన్ పేర్కొన్నాడు. ఇక తొలి ఇన్నింగ్స్‌లో ఆసీస్‌ను తక్కువ పరుగులకే కట్టడి చేయడంలో స్పిన్నర్లు జడేజా, అశ్విన్ కీలక పాత్ర పోషించారు. జడేజా 5 వికెట్లు తీయడమే కాకుండా.. బ్యాట్‌తోనూ (70 పరుగులు) రాణించాడు. అశ్విన్ మూడు వికెట్లు తీశాడు. ఇక సారథి రోహిత్ శర్మ (120; 212 బంతుల్లో) కెప్టెన్‌గా తొలి టెస్టు శతకంతో చెలరేగాడు. ఆస్ట్రేలియా రెండో ఇన్నింగ్స్‌లో అశ్విన్ 5 వికెట్లు పడగొట్టగా.. జడేజా రెండు వికెట్లు తీశాడు.

## పాక్‌తో కీలకపోరు..
## భారత స్టార్ ఓపెనర్ దూరం



న్యూఢిల్లీ: సౌతాఫ్రికా వేదికగా మహిళల టీ20 వరల్డ్ కప్ జరుగుతున్న సంగతి తెలిసిందే. ఆదివారం గ్రూప్-బీలో బిగ్‌ఫైట్ జరగనుంది. చిరకాల ప్రత్యర్థులు భారత్, పాకిస్తాన్‌లు తలపడ నున్నాయి. మెగాటోర్నీలో మ్యాచ్ కావడంతో ఇరుజట్లు మ్యాచ్‌ను ప్రతిష్టాత్మకంగా తీసుకున్నాయి. అయితే మ్యాచ్‌కు ముందే భారత్‌కు బిగ్ షాక్ తగిలింది. వేలికి గాయంతో స్టార్ ఓపెనర్ స్మృతి మంధాన మ్యాచ్ ఆడడం లేదని సమాచారం. ‘‘ప్రాక్టీస్ మ్యాచ్ సందర్భంగా మంధాన గాయపడింది. అయితే.. ఆమె మొత్తానికే వరల్డ్ కప్ టోర్నీకి దూరం కానుందా? అనేది ఇప్పుడే చెప్పలేం. అయితే.. పాకిస్థాన్ మ్యాచ్‌కు మాత్రం తాను అందుబాటులో ఉండదు’’ అని బీసీసీఐ తెలిపింది. గ్రూప్-బీలో ఉన్న పాకిస్థాన్, భారత్ ఆదివారం (ఫిబ్రవరి 12న) వరల్డ్ కప్ తొలి పోరులో తలపడనున్నాయి. ఓపెనర్‌గా శుభారంభం అందించే మంధాన తొలి మ్యాచ్ ఆడకపోవడం భారత్‌ను కలవర పెడుతోంది. అయితే వెస్టిండీస్‌తో ఫిబ్రవరి 15న జరిగే మ్యాచ్‌కు మంధాన అందుబాటులో ఉండనుందని తెలుస్తోంది. ఆస్ట్రేలియాతో సోమవారం జరిగిన వామప్ మ్యాచ్‌లో ఫీల్డింగ్ చేస్తుండగా మంధాన గాయపడింది. ఆమె ఎడమచేతి మధ్య వేలికి గాయం అయింది. దాంతో, బంగ్లాదేశ్‌తో బుధవారం జరిగిన రెండో వామప్ మ్యాచ్‌కు మంధాన దూరమైంది. కెప్టెన్ హర్మన్‌ప్రీత్ కౌర్ కూడా ఫిట్‌నెస్ సమస్య ఎదుర్కొంటోంది. ఈమధ్యే దక్షిణాఫ్రికాలో జరిగిన ట్రై సిరీస్ ఫైనల్లో హర్మన్‌ప్రీత్ భుజానికి గాయం అయింది. అయితే.. ‘‘నా శరీరం ఇప్పుడు బాగానే ఉంది. విశ్రాంతి తీసుకోవడం వల్ల ఇబ్బందిగా అనిపించడం’’ లేదు అని హర్మన్ తెలిపింది.

## అశ్విన్ మాయాజాలం..
## టీమ్‌ఇండియాకు ఇన్నింగ్స్ విజయం



నాగ్‌పూర్: బోర్డర్- గావ స్కర్ ట్రోఫీలో టీమ్ ఇండియాకు అదిరే ఆరంభం లభించింది. నాగ్‌పూర్ వేదికగా జరిగిన తొలి టెస్టులో ఆసీస్‌పై భారత్ ఇన్నింగ్స్ 132 పరుగుల తేడాతో ఘన విజయం సాధించింది. 321/7 (తొలి ఇన్నింగ్స్) ఓవర్‌నైట్ స్కోరుతో మూడో రోజు ఆటను ప్రారంభించిన భారత్.. మరో 79 పరుగులు జోడించి 400 పరుగులకు ఆలౌటైంది. ఈ క్రమంలో 223 పరుగుల ఆధిక్యాన్ని సంపాదించింది. అనంతరం రెండో ఇన్నింగ్స్ ఆరంభించిన కంగారుల జట్టు భారత స్పిన్నర్ల ధాటికి 91 పరుగులకే తోకముడిచింది. తొలి ఇన్నింగ్స్‌లో (3/42)తో ఆకట్టుకున్న అశ్విన్.. రెండో ఇన్నింగ్స్‌లో (5/37).. తన స్పిన్ మాయాజాలంతో ఆసీస్ బ్యాటర్లను ఉక్కిరిబిక్కిరి చేశాడు. మొదటి ఇన్నింగ్స్‌లో (5/47)తో అదరగొట్టిన జడేజా.. రెండో ఇన్నింగ్స్‌లో రెండు వికెట్లు పడగొట్టాడు. ఈ మ్యాచ్‌లో భారత స్పిన్నర్లు 16 వికెట్లు పడగొట్టారు.

## రవీంద్ర జడేజాకు జరిమానా



నాగ్‌పూర్: టీమ్‌ఇండియా ఆల్రౌండర్ రవీంద్ర జడేజాకు ఐసీసీ జరిమానా విధించింది. బోర్డర్-గావస్కర్ ట్రోఫీలో భాగంగా ఆసీస్‌తో జరిగిన తొలి టెస్టులో జడేజా ఐసీసీ ప్రవర్తనా నియమావళిని ఉల్లఘించినందుకు అతడికి మ్యాచ్ ఫీజులో 25 శాతం కోత విధించడంతో పాటు ఒక పాయింట్‌ను డీమెరిట్ చేశారు. ఆసీస్ తొలి ఇన్నింగ్స్‌లో జడ్డూ అంపైర్ అనుమతి లేకుండా తన ఎడమ చూపుడు వేలుపై ఉన్న వాపు తగ్గేందుకు అయింట్‌మెంట్ రాసుకున్నాడు. అయితే, మొదట్లో ఇందుకు సంబంధించిన వీడియో సామాజిక మాధ్యమాల్లో వైరల్‌గా మారింది. బాల్ ట్యాంపరింగ్ కోసం జడేజా ఇలా చేసి ఉంటాడని కొంతమంది అనుమానం వ్యక్తం చేశారు. వేలికి ఉన్న వాపు కోసం అయింట్‌మెంట్‌ని రాసుకున్నాడని భారత జట్టు యాజమాన్యం స్పష్టతనిచ్చింది. దీనిపై విచారణ చేసిన మ్యాచ్ రిఫరీ.. అయింట్‌మెంట్‌ని చేతి వేలి ఉన్న వాపు తగ్గేందుకు ఉపయోగించాడని, బంతి ఆకారాన్ని (బాల్ ట్యాంపరింగ్) మార్చడానికి ప్రయత్నించలేదని నిర్ధారణకు వచ్చారు. తొలి టెస్టులో జడేజా ఆల్రౌండ్ ప్రదర్శనతో అదరగొట్టి ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్‌గా నిలిచాడు. అతడు మొదటి ఇన్నింగ్స్‌లో 5 వికెట్లు పడగొట్టడంతోపాటు 70 పరుగులు చేశాడు. రెండో ఇన్నింగ్స్‌లో రెండు వికెట్లు పడగొట్టాడు.

## ఆదిపురుష్‌కి కొత్త కష్టం..
## ఓవర్సీస్‌లో కష్టమే..





బాహుబలి సినిమాతో పాన్ ఇండియా హీరోగా ఎదిగిన ప్రభాస్ ఏ సమయంలో ఆది పురుష్ సినిమాని ఒప్పుకున్నాడో తెలియదు కానీ అప్పటినుంచి ఈ మూవీకి అన్ని కష్టాలే.వందల కోట్ల బడ్జెట్ పెట్టినా సరిగ్గా రాని విజువల్ ఎఫెక్ట్స్, ప్రభాస్ లుక్‌పైన నెగటివ్ కామెంట్స్, సైఫ్ అలీ ఖాన్ లుక్‌పైన ట్రోలింగ్ ఇలా ఒకటేంటి ఆది పురుష్ విషయంలో ఎన్నో జరిగాయి. ప్రభాస్ అభిమానులు కూడా డిజప్పాయింట్ అయ్యి సోషల్ మీడియాలో కామెంట్స్ చెయ్యడంతో మేకర్స్ ఆది పురుష్ రిలీజ్ డేట్‌ని వాయిదా వేసి రిపేర్లు చేసే పనిలో పడ్డారు. రిపేర్లు అయిపోతున్నాయి.. జూలై 16న మా సినిమాని విడుదల చేస్తున్నాం అని మేకర్స్ ఇటీవలే అఫీషియల్‌గా అనౌన్స్ చేశారు. ఈసారి అయినా ఆదిపురుష్ చెప్పిన డేట్, క్వాలిటీ కంటెంట్‌తో రిలీజ్ అవుతుందా అని ప్రభాస్ ఫాన్స్ ఈగర్‌గా వెయిట్ చేస్తున్నారు. ఇలాంటి సమయంలో ప్రభాస్ సినిమాకి కొత్త కష్టం వచ్చి పడింది. పాన్ వరల్డ్ అంత పెద్దగా ఉన్న ఆ కష్టం పేరు ‘ది ఫ్లాష్’. డీసీ కామిక్స్ నుంచి వస్తున్న ఈ మూవీపై హాలీవుడ్ సినీ అభిమానుల్లో మంచి ఎక్స్‌పెక్టేషన్స్ ఉన్నాయి. ది ఫ్లాష్ మూవీ డిస్నీకి మంచి కలెక్షన్స్ తెస్తుంది అనే హోప్‌లో సూపర్ హీరో ఫిల్మ్ లవర్స్ ఉన్నారు. త్వరలో ట్రైలర్ రిలీజ్ అవ్వనున్న ది ఫ్లాష్ మూవీని కూడా మేకర్స్ జూలై 16న విడుదల చేస్తున్నట్లు అనౌన్స్ చేశారు. ఆది పురుష్ రిలీజ్ అయ్యే రోజునే ది ఫ్లాష్ కూడా రిలీజ్ అవుతుంది అంటే బాక్సాఫీస్ దగ్గర మంచి క్లాష్ చూసే ఛాన్స్ ఉంది. ఓవర్సీస్ లో ది ఫ్లాష్ సినిమా కారణంగా ప్రభాస్ మూవీకి కష్టాలు తప్పేలా లేవు. ఇండియాలో కూడా ఆది పురుష్ సినిమాకి అ సెంటర్స్‌లో ది ఫ్లాష్ మూవీ నుంచి గట్టి పోటీ ఎదురయ్యే అవకాశం ఉంది. ప్రభాస్ సినిమా వస్తుంది అంటే ఇండియాలో ఇంకో పెద్ద సినిమా రిలీజ్ అయ్యే సాహసం చెయ్యరు కాబట్టి ఈసారి ప్రభాస్ వార్ హాలీవుడ్ సినిమాతో జరగనుంది. మరి ఈ బాక్సాఫీస్ వార్‌లో ఎవరు గెలుస్తారో చూడాలి.

## మనం సినిమా

manamcinema

## మంచుకొండల్లో అగ్నిపర్వతం..



విక్రమ్ సినిమాతో పాన్ ఇండియా బాక్సాఫీస్ దగ్గర సెన్సేషన్ క్రియేట్ చేశాడు లోకేష్ కనగరాజ్. కమల్, కార్తీ, సూర్య, ఫాహద్, సేతుపతిలని ఒక సినిమాలోకి తెచ్చి ఒక యూనివర్స్‌ని క్రియేట్ చేశాడు లోకేష్. ఇండియాలోనే హైయెస్ట్ డిమాండ్ ఉన్న ఈ లోకేష్ సినిమాటిక్ యూనివర్స్‌లోకి దళపతి విజయ్ చేరుతున్నాడు అనే వార్తాలు ఎక్కువగా వినిపిస్తున్నాయి. ఇందుకు కారణం లోకేష్, దళపతి విజయ్‌తో సినిమా మొదలుపెట్టడమే. మాస్టర్ కాంబినేషన్‌ని రిపీట్ చేస్తూ లోకేష్ కనగరాజ్ విజయ్‌తో సినిమా చేస్తున్నాడు. దళపతి 67 అనే వర్కింగ్ టైటిల్‌తో సెట్స్‌పైకి వెళ్లిన ఈ సినిమా రెగ్యులర్ షూటింగ్ ప్రస్తుతం కాశ్మీర్‌లో జరుగుతుంది. కాశ్మీర్ షెడ్యూల్ కూడా అయిపోకుండానే దళపతి 67 సినిమాకి సంబంధించిన అనౌన్స్‌మెంట్ వీడియోని మేకర్స్ రిలీజ్ చేసి నేషనల్ వైడ్ హాట్ టాపిక్ అయ్యారు. ఇందులో దళపతి 67 సినిమాకి లియో అనే టైటిల్‌ని ఫిక్స్ చేస్తున్నట్లు అఫీషియల్‌గా అనౌన్స్ చేశారు. ఇప్పుడు లియో షూటింగ్ స్పాట్ నుంచి క్యాంప్ ఫైర్‌ని పెట్టుకోని కాస్ట్ అండ్ క్రూ ఎంజాయ్ చేస్తున్న మరో ఫోటోని రిలీజ్ చేసి సోషల్ మీడియాలో ట్రెండ్ అవుతున్నారు. ఈ ఫోటోలో విజయ్, లోకేష్‌తో పాటు గౌతమ్ వాసుదేవ్ మీనన్ కూడా ఉన్నాడు. ప్రస్తుతం ట్విట్టర్ లో ఈ ఫోటో ట్రెండ్ అవుతుంది. 2020 ఫిబ్రవరి 10న మాస్టర్ సినిమా సెట్స్ నుంచి విజయ్ ఒక ఫోటో పోస్ట్ చేశాడు. సరిగ్గా మూడేళ్ల తర్వాత మళ్లీ విజయ్-లోకేష్‌తో కలిసి సినిమా చేస్తూ అదే ఫిబ్రవరి 10న ఫోటో బయటకి వదిలారు. ఇదిలా ఉంటే విజయ్‌తో లోకేష్ చేస్తున్న లియో మూవీ లోకేష్ కనగరాజ్ సినిమాటిక్ యూనివర్స్‌లో భాగంగా ఉంటుందా? లేక ఇది కూడా మాస్టర్ తరహాలో స్టాండ్ అలోన్ ప్రాజెక్ట్‌గా తెరకెక్కుతుందా అనేది చూడాలి.

## అందరికీ అభిమానులు ఉంటారు..
## పవన్‌కు భక్తులున్నారు: చిరంజీవి



సినీ నటులు అందరికీ అభిమానులు ఉంటారని, కానీ, తన సోదరుడు, జనసేన అధినేత పవన్‌కల్యాణ్‌కు భక్తులు ఉన్నారని అగ్ర కథానాయకుడు చిరంజీవి అన్నారు. ప్రముఖ గాయని స్మిత వ్యాఖ్యాతగా వ్యవహరిస్తోన్న ‘నిజం’ కార్యక్రమంలో పాల్గొన్న చిరు పలు విశేషాలను పంచుకున్నారు.నటుడిగా, రాజకీయనాయకుడిగా పవన్ మీకెలా ఇష్టం? అని ప్రశ్నించగా, ‘‘పవన్‌కల్యాణ్ సహజ శైలిని బట్టి చూస్తే రాజకీయ నాయకుడిగానే నాకు ఇష్టం. బాధలకు స్పందించే తీరు, సాయం చేయాలన్న గుణం చిన్నప్పటి నుంచే అతనిలో ఉంది. ఒకానొక సందర్భంలో నక్సల్స్‌లోకి వెళ్లిపోతాడేమోననిపించింది. తుపాకులతో ఆడుకునేవాడు. నేను సింగపూర్ షూటింగ్స్‌కు వెళ్లేటప్పుడు ‘అక్కడి నుంచి ఏం తీసుకురాను’ అని అడిగితే, ‘ఇక్కడ మంచి గన్స్ దొరకడం లేదు. అక్కడి నుంచి తీసుకురా అన్నయ్యా’ అని చెప్పేవాడు. డమ్మీ గన్స్ అయినా, అవి సెమీ ఆటోమేటిక్. ఆ తుపాకులు పట్టుకుని తిరుగుతుంటే రైల్వేస్టేషన్‌లో ఆపేశారు. డమ్మీ తుపాకులని తెలిసి వదిలేశారు. అతడికి ఉన్న కల్ట్ ఇమేజ్ పూర్తిగా భిన్నమైనది. అందరికీ అభిమానులు ఉంటారు. పవన్‌కు భక్తులున్నారు’ అని చెప్పుకొచ్చారు. ఇక తనతో కలిసి నటించిన హీరోయిన్స్‌లో ఫేవరెట్ ఎవరు? అని అడగ్గా, రాధ, రాధిక, విజయశాంతి, శ్రీదేవి పేర్లను చెప్పారు. ‘‘ప్రతి ఒక్కరికీ వారికి సొంతమైన క్వాలిటీ ఉంది. అందుకే ఒకరి పేరు చెప్పమంటే చెప్పలేకపోతున్నా. సహజంగా నటిస్తూ, చెప్పింది చెప్పినట్లు చేసుకుంటూ వెళ్లే తత్వం రాధికకు ఉంది. డ్యాన్స్‌లో రాధ బెస్ట్. నువ్వా-నేనా అన్నట్లు చేస్తారు. ఆ విషయంలో గట్టి పోటీ ఇచ్చేవారు. ఇక విజయశాంతి సినిమాలో పాత్ర కోసం తనని తాను మలుచుకుంటారు. తెరపై మరింత పవర్‌ఫుల్‌గా కనిపించేలా నటిస్తారు. అంతేకాదు, ఏ పాత్రనైనా సులభంగా చేయగలరు. వీళ్లందరినీ పక్కన పెడితే, శ్రీదేవి డ్యాన్స్ చూస్తే వావ్ అనాల్సిందే. ఇతర హీరోయిన్స్‌తో పోలిస్తే శ్రీదేవితో కలిసి నటించడాన్ని నేను ఎక్కువ ఆస్వాదించా’’ అని చిరంజీవి చెప్పుకొచ్చారు.

### ఆయన ప్రకాశ్ రాజ్ కాదు.. అంధకార్ రాజ్..
## దర్శకుడు వివేక్ అగ్నిహోత్రి



విలక్షణ నటుడు ప్రకాశ్‌రాజ్‌పై ‘ది కశ్మీర్ ఫైల్స్’ దర్శకుడు వివేక్ అగ్నిహోత్రి మండిపడ్డారు. ఆయన ప్రకాశ్రాజ్ కాదని, ‘అంధకార్ రాజ్’అంటూ తీవ్రంగా స్పందించారు. ఇంతకీ ఏం జరిగిందంటే.. వివేక్ తెరకెక్కించిన ‘ది కశ్మీర్ ఫైల్స్’ చెత్త సినిమా అంటూ ఇటీవల నటుడు ప్రకాశ్ రాజ్ తీవ్ర విమర్శలు చేసిన సంగతి తెలిసిందే. ఆ చిత్ర దర్శకుడికి భాస్కర్ అవార్డు కూడా రాదని విమర్శించారు. ప్రకాశ్ రాజ్ వ్యాఖ్యలపై మండిపడటమే కాదు, ఆయనను అర్బన్ నక్సల్ అంటూ విమర్శించారు. ‘‘ది కశ్మీర్ ఫైల్స్ అనే చిన్న సినిమా కొందరు ‘అర్బన్ నక్సల్స్’ను రాత్రిపూట కూడా నిద్రపోనీయడం లేదు. ఏడాది అయినా కూడా ఆ సినిమా వాళ్లు మర్చిపోలేకపోతున్నారు. అవన్నీ మొరిగే కుక్కలు. మిస్టర్ అంధకార్ రాజ్ భాస్కర్ అవార్డులన్నీ మీకే వస్తుంటే ఇక మాకు అవకాశం ఎక్కడ ఉంటుంది’’ అంటూ ఘాటుగా స్పందించారు. ఇటీవల కేరళలో నిర్వహించిన ‘మాతృభూమి ఇంటర్నేషనల్ ఫెస్టివల్ ఆఫ్ లెటర్స్ ఇన్ కేరళ’ కార్యక్రమంలో పాల్గొన్న ప్రకాశ్‌రాజ్ మాట్లాడుతూ ‘‘ది కశ్మీర్ ఫైల్స్’ ఒక చెత్త సినిమా. దాన్ని ఎవరు నిర్మించారో మాకు తెలుసు. సిగ్గులేనితనం. ఇంటర్నేషనల్ జ్యూరీ కూడా ఈ చిత్రాన్ని అస్సలు పట్టించుకోలేదు. ఇంత జరిగినా వాళ్లకు ఇంకా సిగ్గురాలేదు. ఆ చిత్ర దర్శకుడు ఇప్పటికీ.. ‘‘నాకు ఎందుకు ఆస్కార్ రాలేదు?’’ అని మాట్లాడుతున్నాడు. అతడికి ఆస్కార్ కాదు కదా.. భాస్కర్ కూడా రాదు. ఇలాంటి ప్రచార చిత్రాలు తీయడానికి కొంతమంది రూ.2000 కోట్లు పెట్టుబడి పెడుతున్నారని తెలిసిన వాళ్లు చెప్పారు’’ అంటూ తీవ్ర వ్యాఖ్యలు చేశారు.కశ్మీర్ పం డిట్‌లపై జరిగిన అకృత్యాల నేపథ్యంలో వివేక్ అగ్నిహోత్రి ‘ది కశ్మీర్ ఫైల్స్’ చిత్రాన్ని తెరకెక్కించారు. గతేడాది మార్చి నెలలో విడుదలైన ఈ సినిమా అంతటా మంచి టాక్ సొంతం చేసుకుంది. అనుపమ్ ఖేర్, దర్శన్ కుమార్, మిథున్ చక్రవర్తి, పల్లవి జోషీ తదితరులు కీలక పాత్ర పోషించారు.

## ఆ సీన్లు చూపించి ఉంటే.. ‘18 పేజెస్’ అత్యద్భుతంగా ఉండేది

### ప్రముఖ సినీ రచయిత పరుచూరి

నిఖిల్-అనుపమ పరమేశ్వరన్ నటించిన ‘18 పేజెస్’పై తన అభిప్రాయాన్ని వెల్లడించారు ప్రముఖ సినీ రచయిత పరుచూరి గోపాలకృష్ణ. ఈ సినిమా ఫస్టాఫ్ అద్భుతంగా ఉందని తెలిపారు. సెకండాఫ్‌లో కొన్ని మార్పులు చేసి ఉంటే ఇంకా బాగుండేదని అన్నారు.‘‘18 పేజెస్.. టైటిల్ విన్నప్పుడు కాస్త కొత్తగా అనిపించింది. దీని అర్థం ఒక అమ్మాయి రాసుకున్న డైరీలోని 18 పేజీలు అనే విషయం సినిమా చూసేదాకా ప్రేక్షకులకు తెలియదు. ‘ఏ ఫ్రెండ్ ఇన్ నీడ్ ఈజ్ ఏ ఫ్రెండ్ ఇన్ డీడ్’ అనే అంశాన్ని ఈ సినిమాతో మరోసారి తెలియజేశారు దర్శకుడు. ఒక వ్యక్తికి తన ఊహా సుందరి కళ్ల ముందు కనపడితే ఎలా ఉంటుంది అనేది ఈ సినిమా కథాబీజం’’‘‘దర్శకుడు సూర్యప్రతాప్ దీన్ని ఛాలెంజింగ్ తెరకెక్కించారు. ఒక అమ్మాయి వల్ల మోసపోయిన హీరో.. అదే సమయంలో నందిని(అనుపమ పరమేశ్వరన్) అనే అమ్మాయి రాసిన డైరీ చదవడం.. చూడకుండానే ఆమెతో ప్రేమలో పడటం అనే అంశాలతో ఫస్టాఫ్ చూడచక్కగా తెరకెక్కించారు. ఫస్టాఫ్ అని చెబుతున్నందుకు క్షమించాలి. ప్రథమార్థంలో ప్రేమను చూపించి.. ద్వితీయార్థానికి వచ్చేసరికి సాంఘిక కోణంలో సినిమాని చూపించారు. అయితే, ప్రీ క్లైమాక్స్, హీరో, హీరోయిన్స్ ఎప్పుడు? ఎక్కడ కలిశారు? అనే సీన్స్‌ను మరి ఇంకాస్త



వివరణాత్మకంగా చూపించి ఉంటే సినిమా అత్యద్భుతంగా ఉండేది. ఇదే విషయాన్ని దర్శకుడితోనూ చెప్పాను. సమయం లేకపోవడం వల్ల కొన్ని సీన్స్‌ను తొలగించినట్లు ఆయన తెలిపారు. ఒకవేళ అలా కాకుండా ఉండి ఉంటే బాగుండేది’’ అని పరుచూరి గోపాలకృష్ణ పేర్కొన్నారు.

Printed and Published by VUPPARI RAMESH KUMAR on behalf of Navatharam Publications Private Limited, Printed at Sree Seshasai Enterprises Plot No: 98/1, CIE Phase II, Gandhinagar, Quthabullapur Mandal, Medchal-Malkajgiri, Hyderabad-500 037.Telangana state and Published From H.No:6-3-864/4/B, SBN Arcade, 2nd Floor, Green lands, Opp: Green Park Hotel, Hyderabad - 500016 Telangana State, CHIEF EDITOR: VUPPARI RAMESH KUMAR. RNI Reg No.TELTEL/2016/72952. Phone No.040-27819999. E-mail Id: editor@manamnews.com.